నేటి దినపత్రిక
# సూర్య
ఉత్తరాంధ్ర
www.suryaa.com
విశాఖ - అనకాపల్లి - అల్లూరి - మన్యం
విజయనగరం
శ్రీకాకుళం
గురువారం
20-2-2025
పేజీలు 13



# చైతన్య చొరవతో కదిలిన రెవెన్యూ యంత్రాంగం

## కంబకాయ చెరువు ఆక్రమణను అడ్డుకున్న వయనం





**నరసన్నపేట, ఫిబ్రవరి 19, మేజర్‌న్యూస్**

నరసన్నపేట మండలం కంబకాయ గ్రామంలో స్థానిక టిడిపి నాయకులు చెరువుకు భూభాగాన్ని ఆక్రమించుకుంటున్నారని వెంటనే చర్యలు చేపట్టాలని పోలాకి జడ్పిటిసి సభ్యులు, నియోజకవర్గ యువ నాయకులు ధర్మాన కృష్ణ చైతన్య నరసన్నపేట తహసిల్దార్ కి ఫోన్ ద్వారా ఫిర్యాదు చేశారు. వెంటనే స్పందించిన తాహసిల్దార్ రెవెన్యూ సిబ్బందిని ఆక్రమిత స్థలము దగ్గరకు పంపించి పనులను అడ్డుకున్నారు. గతంలో నీరు చెట్టు పనుల్లో భాగంగా ఆక్రమితి చెరువు పొలాలను తొలగింపు చేపట్టిన నాయకులు ప్రస్తుతం ఆక్రమించేందుకు ప్రయత్నిస్తున్నారని, స్థానిక వైసీపీ నాయకులు ఆరోపించారు. ప్రస్తుతానికి ఆగిన ఆక్రమణ పనులు మళ్లీ ప్రారంభిస్తారని, రెవెన్యూ అధికారులు శాశ్వత పరిష్కారం చూపించాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

# కార్పొ 'రేట్' పాఠశాల కాసుల వేట..!

**మౌలిక వసతులు మాకెందుకు**

**భద్రత బాధ్యత మాది కాదు**

**మమ్మల్ని ఎవరూ ఏమీ చేయలేరు**

**అధికారుల అండ మాకే..!**

**బాలల హక్కులు బేఖాతర్**



**నరసన్నపేట, ఫిబ్రవరి 19, మేజర్‌న్యూస్**

నరసన్నపేట పట్టణంలో నిర్వహిస్తున్న కార్పొరేట్ పాఠశాల కనీస వసతులు లేకుండా, వేలాది మంది విద్యార్థులను పాఠశాలలో చేర్పించుకుని, కనీస మౌలిక వసతులు లేని ఇరుక గదులలో విద్యా బోధన పేరిట విద్యార్థులకు జైలు జీవితాన్ని పరిచయం చేస్తూ, ప్రభుత్వా నియమ నిబంధనలు మితిమీరి అధిక ఫీజులు వసూలు చేస్తూ, పాఠశాల ఆవరణలో పుస్తకాలు అమ్మకం నిర్వహిస్తూ ఒక్కొక్క విద్యార్థి నుండి 10000 నుండి 15,000 వరకు వసూలు చేస్తూ, ఆదనపు తరగతుల పేరిట విద్యార్థులకు వేధింపులకు పాల్పడుతూ, ప్రభుత్వం నిర్ణయించిన ఫీజుల కంటే అధికంగా 30 వేల నుండి 70 వేల వరకు వసూలు చేస్తూ, 10వ తరగతి విద్యార్థుల నుండి పబ్లిక్ పరీక్ష ఫీజును ఒక్కొక్క విద్యార్థి నుండి 1500 రూపాయలు వసూలు చేసి పాఠశాలను నిర్వహిస్తున్న విద్యాశాఖ అధికారులు స్పందించకపోవడం విడ్డూరం. గతంలో బాలల హక్కుల కమిషన్ ఈ పాఠశాలను సందర్శించి విద్యార్థుల మౌలిక వసతులపై, అదనపు తరగతుల నిర్వహణపై హెచ్చరికలు జారీచేయడం గమనించదగ్గ విషయం. అయినా పాఠశాల నిర్వహణలో ఎటువంటి మార్పులు లేకుండా ఉదయం 8 గంటల నుండి రాత్రి 8 గంటల వరకు నిత్యాగ్నిహోత్రంలా తరగతులు కొనసాగుతూనే ఉన్నాయి. ఉపాధ్యాయులను విద్యార్థులను వేధిస్తూ సంస్థ నిర్వాహకులు మాకు అధికారుల అండ ఉంది మమ్మల్ని ఎవరూ ఏమీ చేయలేరు. ఎవరికి ఇవ్వవలసిన మామూళ్లు వారికిస్తున్నాం. మాకు మౌలిక వసతులతో పనేంటి? విద్యార్థుల రవాణా బాధ్యత మాది కాదు. ప్రభుత్వ నియమ మిగతా 2లో

# ఎస్ఎంఎస్ పరిశ్రమలో 7వ బ్లాక్ ప్రారంభం

## నూతన బ్లాక్ ను మంత్రి శ్రీనివాస్‌తో కలిసి ప్రారంభించిన స్పీకర్ అయ్యన్నపాత్రుడు

**పూసపాటిరేగ, ఫిబ్రవరి 19, మేజర్‌న్యూస్**

మండలంలోని కందివలస సమీపంలో ఉన్న శ్రీమల్లికార్జున స్వామి(ఎస్ఎంఎస్) పరిశ్రమ నూతన బ్లాక్‌ను ఎంఎస్ఎంఈ మంత్రి కొండపల్లి శ్రీనివాస్, స్థానిక ఎమ్మెల్యే లోకం నాగ మాధవితో కలిసి శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు బుధవారం ప్రారంభించారు. స్పీకర్ అయ్యన్నపాత్రుడు, కొండపల్లి శ్రీనివాస్ పరిశ్రమకు రావడంతో ఎండి రమేష్ సాదరంగా స్వాగతం పలికారు. స్థానిక పరిశ్రమ ప్రాంగణంలో స్పీకర్‌తో పాటు మంత్రి స్థానిక ఎమ్మెల్యే మొక్కలను నాటారు. అనంతరం పరిశ్రమలో నూతనంగా నిర్మించిన జీ బ్లాక్ ను శాసనసభ స్పీకర్ అయ్యన్నపాత్రుడు మంత్రి కొండపల్లి శ్రీనివాస్, ఎమ్మెల్యే లోకం నాగ మాధవిలతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రారంభోత్సవ అనంతరం వారు మాట్లాడుతూ నూతన బ్లాకు ప్రారంభించడం వలన స్థానికులకు ఉపాధి మిగతా 2లో



# ఏపీటీఎఫ్ అభ్యర్థి రఘువర్మకు కూటమి నేతల మద్దతు

## టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఏపీటీఎఫ్ అభ్యర్థి రఘువర్మ గెలుపు ఖాయం : పల్లా శ్రీనివాస్‌రావు



**విశాఖపట్నం, ఫిబ్రవరి 19, మేజర్‌న్యూస్**

ఉత్తరాంధ్ర టీచర్స్ ఎమ్మెల్సీ అభ్యర్థి ఏపీటీఎఫ్ (ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సమాఖ్య) పాకలపాటి రఘువర్మకు కూటమి నేతలు మద్దతు తెలిపారు. రఘువర్మ గెలుపు ఖాయమని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాస్ రావు ధీమా వ్యక్తం చేశారు. బుధవారం విశాఖపట్నంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, సీఎం చంద్రబాబునాయుడు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఆదేశాల మేరకు రఘువర్మకు మద్దతు ఇవ్వడం జరిగిందన్నారు. వైకాపా పాలనలో గాడి తప్పిన విద్యావ్యవస్థను చక్కదిద్దాలంటే రఘువర్మకు ప్రభుత్వ, ప్రైవేట్ ఉపాధ్యాయులు మిగతా 2లో

## ఎ.కోడూరు, కే కోటపాడు పోలీస్‌స్టేషన్లను జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా

# ఆకస్మిక తనిఖీ



**కె.కోటపాడు, ఫిబ్రవరి 19, మేజర్‌న్యూస్**

అనకాపల్లి జిల్లా, కె.కోటపాడు మండలంలోని ఎ.కోడూరు, కే కోటపాడు పోలీస్ స్టేషన్‌లను జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా బుధవారం రాత్రి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా స్టేషన్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. పెండింగ్‌లో ఉన్న కేసుల సీడీ ఫైళ్లను పరిశీలించి, వాటి పురోగతిపై అధికారుల కు సూచనలు చేశారు. సైబర్ నేరాలు వేగంగా పెరుగుతున్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, నేరాలపై విస్తృతంగా అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని ఎస్పీ పేర్కొన్నారు. గంజాయి అక్రమ రవాణాను నియంత్రించేందుకు ఆకస్మిక తనిఖీలు నిర్వహించాలన్నారు. గ్రామాలలో అసాంఘిక కార్యకలాపాలను నిరోధించేందుకు, మహిళా పోలీసుల సమన్వయంతో కట్టడి చేయాలన్నారు. రోడ్డు ప్రమాదాలను తగ్గించేందుకు ప్రజలకు అవగాహన కల్పించాలని, ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించేలా పటిష్ట చర్యలు తీసుకోవాలన్నారు. ట్రాఫిక్ నియమాలను ఉల్లంఘించిన వారిపై ఎన్ఫోర్స్మెంట్ కేసులు నమోదు చేయాలని తెలిపారు. రౌడీ షీటర్లు మరియు చెడు నడత కలిగిన వ్యక్తులపై ప్రత్యేక నిఘా ఉంచాలన్నారు. దొంగతనాలు మరియు ఇతర నేరాలను అరికట్టేందుకు మిగతా 2లో

# ద్విచక్ర వాహనదారులకు హెల్మెట్‌ధారణ తప్పనిసరి చేయాలి

## రహదారి భద్రతపై ప్రజలకు అవగాహన కల్పించాలి : అనకాపల్లి జిల్లా కలెక్టరు విజయ కృష్ణన్

**అనకాపల్లి ప్రతినిధి, ఫిబ్రవరి 19, మేజర్‌న్యూస్**



జిల్లాలో ద్విచక్ర వాహనాలు నడిపే వారికి హెల్మెట్ ధారణ తప్పనిసరి చేయాలని జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్ అన్నారు. బుధవారం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో జాతీయ రహదారి భద్రతా సమన్వయ కమిటీ జిల్లా స్థాయి సమావేశం జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ట్రాఫిక్ సిగ్నల్స్ దగ్గర లైటింగు ఏర్పాటు చెయ్యాలని, స్పీడ్ బ్రేకర్లు దగ్గర కలర్ పెయింటింగ్ వెయ్యాలని సూచించారు. జిల్లాలో ఇప్పటివరకు రాష్ట్ర, జాతీయ రహదారులలో జరిగిన రోడ్డు ప్రమాధాలు, ప్రమాదం వలన చనిపోయిన వారి సమగ్ర వివరాలను మరియు మండలాల వారిగా తదుపరి జరిగే సమావేశానికి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. ప్రమాదాల వలన చనిపోయిన వారికి పరిహారం త్వరతగతిన అందేవిదంగా చర్యలు తీసుకోవాలన్నారు. రోడ్డు ప్రమాదాలు ఏ కారణం వలన జరుగుతున్నాయో ప్రమాద స్థలానికి వెళ్లి పరిలించాలన్నారు. హెల్మెట్ వినియోగం తప్పనిసరి చేయాలని, ధరించని వారికి అపరాధ రుసుము వసూలుచేయాలని సూచించారు. హెల్మెట్ ధరించకుండా వాహనాలు మిగతా 2లో

# జగన్‌ను కలిసిన కురసాల



**విశాఖపట్నం, ఫిబ్రవరి 19, మేజర్‌న్యూస్**

వైఎస్ఆర్‌సీపీ ఉత్తరాంధ్ర జిల్లాల రీజనల్ కో–ఆర్డినేటర్‌గా ఇటీవల నియామకమైన మాజీ మంత్రి కురసాల కన్నబాబు బుధవారం తాడేపల్లిలోని క్యాంపు కార్యాలయంలో మాజీ సీఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పుష్ప గుచ్ఛాన్ని అందజేసి అభినందనలు తెలియజేశారు.

# ఆలయం ముసుగులో కబ్జాలు..!

## ప్రభుత్వ స్థలాల ను ఆక్రమిస్తే కఠిన చర్యలు తప్పవు

## - పశుసంవర్ధ శాఖ ల్యాండ్ ప్రొటెక్షన్ డి.డి డాక్టర్ నీలయ్య



**ఆరిలోవ, ఫిబ్రవరి 19, మేజర్‌న్యూస్**

జీవీఎంసీ, 12వ వార్డు తోట గరువుకు వెళ్లే దారిలో నూతనంగా నిర్మించిన బ్రిడ్జిని ఆనుకొని ఉన్న పశుసంవర్ధ శాఖకు చెందిన మిగతా 2లో

## ఇళ్ల నిర్మాణాల్లో

# నాణ్యతకు పెద్దపీట వేయాలి

## హౌసింగ్ రివ్యూలో జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్



**విశాఖపట్నం, ఫిబ్రవరి 19, మేజర్‌న్యూస్**

ఎన్.టి.ఆర్. కాలనీల్లో జరుగుతున్న ఇళ్ల నిర్మాణాల నాణ్యత విషయంలో రాజీపడకుండా పనులను వేగవంతంగా చేయాలని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ పేర్కొన్నారు. అధికారులంతా సమన్వయంతో వ్యవహరించి మరింత పురోగతి సాధించాలని, వ్యక్తిగత లక్ష్యాలను నిర్ణీత గడువులోగా చేరుకోవాలని నిర్దేశించారు. బుధవారం స్థానిక కలెక్టరేట్ మీటింగు హాలులో ఇళ్ల నిర్మాణాల పురోగతి, ఇసుక సరఫరా, మౌలిక వసతుల కల్పన తదితర అంశాలపై ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు. లేఅవుట్ల వారీగా సమీక్షించిన కలెక్టర్ అక్కడ చేపట్టాల్సిన చర్యలపై అధికారులకు దిశానిర్దేశం చేశారు. నిర్దేశిత లక్ష్యాలకు మేరకు స్టేజ్ కన్వెర్షన్ జరగాలని, నిర్మాణాలు పూర్తి చేయాలని చెప్పారు. మండల ప్రత్యేక అధికారులు, లేఅవుట్ ఇన్ ఛార్జి అధికారులు పనులను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని క్షేత్ర స్థాయి అధికారులకు తగిన సహకారం అందించాలని సూచించారు. వచ్చే ఏడాది మార్చి నాటికి అన్ని ఇళ్లను పూర్తి చేసే విధంగా ఇప్పటి నుంచే వేగం పెంచాలని, తగిన కార్యాచరణ రూపొందించుకొని నాణ్యతకు పెద్దపీట వేస్తూ పనులను సాగించాలని కలెక్టర్ చెప్పారు. అనకాపల్లి జిల్లా కుంచంగి, సబ్బవరం మండలం పెదముషిడివాడలో స్థానికుల నుంచి కొన్ని సమస్యలు ఎదురవుతున్నాయని, పనులు ముందుకు సాగటం లేదని హౌసింగ్ మిగతా 2లో

## కార్పొ 'రేట్' పాఠశాల కాసుల వేట..!

(మొదటి పేజీ తరువాయి)

నిబంధనలకు కార్పొరేట్ సంస్థలకు వర్తించవు. మా కోసం ప్రత్యేక రాజ్యాంగం సృష్టించబడింది అంటూ పాఠశాలను నిర్వహిస్తున్నారు. లోటుపాట్లు ఉన్నా ప్రభుత్వ పెద్దలు విద్యాశాఖ అధికారుల సహకారంతో ఆర్భాటంగా పాఠశాల నిర్వహిస్తున్నారు. ప్రభుత్వ పెద్దల సహకారం మాకుంది, ప్రభుత్వం అధికారుల మమకారం అంతకంటే ఎక్కువే ఉంది. ఇంకా ప్రభుత్వం నిబంధనలతో పని మాకేంటి? అంటున్న పాఠశాల నిర్వాహకులు.

## ఎస్ఎంఎస్ పరిశ్రమలో 7వ బ్లాక్ ప్రారంభం

(మొదటి పేజీ తరువాయి)

అవకాశాలు మెరుగుపడే అవకాశాలు ఏర్పడుతాయన్న ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. ఎచ్చెర్ల ఎమ్మెల్యే ఈశ్వరరావు, రాష్ట్ర మార్క్ఫెడ్ చైర్మన్ కర్రోతు బంగారు రాజు, పరిశ్రమ ఎండి రమేష్ బాబు, స్థానిక ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## ఏపీటీఎఫ్ అభ్యర్థి రఘువర్మకు కూటమి నేతల మద్దతు

(మొదటి పేజీ తరువాయి)

మద్దుతు ఇవ్వాలని కోరారు. విద్యావ్యవస్థలో ఉన్న సమస్యలను మంత్రి లోకేష్ దృష్టికి తీసుకెళ్లడం జరిగిందన్నారు. రఘువర్మకు ఓటేస్తే ఉపాధ్యాయుల సంక్షేమం, హక్కుల కోసం కృషి చేస్తారని అన్నారు. గతంలో విద్యారంగంలో జరిగిన అన్యాయాలపై పలుమార్లు ఉత్తరాంధ్రలో గొంతెత్తిన చరిత్ర రఘువర్మది అని ఆయన అన్నారు. ఈ నెల 27న జరుగుతున్న ఉత్తరాంధ్ర టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో రఘువర్మ గెలుపు ఖాయం" అని ధీమా వ్యక్తం చేశారు.

## ఇళ్ల నిర్మాణాల్లో..

(మొదటి పేజీ తరువాయి)

అధికారులు కలెక్టర్ దృష్టికి తీసుకురాగా వెంటనే అనకాపల్లి జిల్లా కలెక్టర్ తో ఫోన్లో సంప్రదించి సమస్యను వివరించారు. పనులు సజావుగా సాగేలా చర్యలు తీసుకోవాలని కోరారు. లేఅవుట్ పరిధిలో ఉన్న గ్రావెల్ ను తవ్వుకొని అక్కడి పనులు వాడుకుంటున్నప్పటికీ స్థానిక అధికారులు అభ్యంతరాలు తెలుపుతున్నారని తెలుపగా మైన్స్ శాఖ అధికారులతో కలెక్టర్ మాట్లాడారు. భవిష్యత్తులో అలాంటివి పునరావృతం కాకుండా చూసుకోవాలని చెప్పారు. సమావేశంలో గృహ నిర్మాణ శాఖ పీడీ సత్తిబాబు, డీఈలు సూర్యారావు, నారాయణ ప్రసాద్, లేఅవుట్ ఇన్‌ఛార్జిలుగా వ్యవహరిస్తున్న ఏడీసీ రమణమూర్తి, యూసీడీ పీడీ సత్యవేణి, డీసీవో ప్రవీణ, ఎస్.డి.సి.లు శేష శైలజ, సునీత, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## ఎ.కోడూరు, కే కోటపాడు పోలీస్‌స్టేషన్‌లను..

(మొదటి పేజీ తరువాయి)

రాత్రి గస్తీలను మరింత పటిష్టంగా నిర్వహించాలని ఆదేశించారు. స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న సిబ్బందితో మాట్లాడి, వారి సమస్యలను తెలుసుకున్నారు. సమస్యాత్మక ప్రాంతాల్లో తరచూ సందర్శించి, చట్ట వ్యతిరేక కార్యకలాపాలపై నిఘా పెట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో కె.కోటపాడు సర్కిల్ ఇన్స్పెక్టర్ పి. పైడపు నాయుడు, ఎ.కోడూరు ఎస్సై డి.లక్ష్మీనారాయణ, కే కోటపాడు ఎస్ఐ రాజాన ధనుంజయ్ మరియు సిబ్బంది ఉన్నారు.

## ద్విచక్ర వాహనదారులకు హెల్మెట్‌ధారణ తప్పనిసరి చేయాలి

(మొదటి పేజీ తరువాయి)

నడపడం, అతివేగం వలన జరిగే ప్రమాదాల గురించి అందరికీ అవగాహన కల్పించాలని, పోస్టర్లను అతికించాలని, సైన్ బోర్డులను ఏర్పాటు చేయాలన్నారు. కూడళ్లలోను, తరచు ప్రమదాలు జరిగే ప్రదేశాల వద్ద సి.సి. టి వి కెమెరాలను ఏర్పాటు చెయ్యాలని తెలిపారు. రహదారి ప్రమాదాలు జరిగిన వెంటనే ప్రజలు స్పందించి క్షతగాత్రులను తక్షణమే దగ్గరలోని ఆసుపత్రిలో చేర్పించాలని తెలిపారు. ప్రమాదాలలో గాయపడిన వారిని సకాలంలో ఆసుపత్రిలో చేర్చి వైద్యం అందేలా చూసే వారికీ అవార్డులను ప్రకటించాలని, ఇందుకు స్థానిక ఎంపీడీఓ, ఎస్హెచ్ఓల వద్ద రిజిస్ట్రేషన్ చేసుకునేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. ప్రమాదకర రహదారులు, మలుపుల వద్ద ముందుగా గుర్తించే ప్రమాద హెచ్చరికల బోర్డులను ఏర్పాటుచేయాలన్నారు. జిల్లాలో రహదారి ప్రమాదాలను పూర్తిగా నివారించాలని, ఇందుకు పటిష్టమైన భద్రతా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రమాదాల నివారణకు ప్రజల్లో చైతన్యం రావాలని, ఇందుకు అవసరమైన ర్యాలీలను, ప్రత్యేక అవగాహనా కార్యక్రమాలను చేపట్టి ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. జిల్లా రవాణా శాఖ అధికారి వి. మనోహర్ మాట్లాడుతూ జిల్లాలో ప్రమాదాల సంఖ్య గణనీయంగా తగ్గిందని, ప్రమాదాలను పూర్తిగా నివారించేందుకు జిల్లా యంత్రాంగంతో సమన్వయం చేసుకొని కృషి చేస్తామన్నారు. ఇప్పటికే హెల్మెట్ ధారణ చేయనివారిని, స్పీడ్ గా వాహనాలు నడిపే వారిని, రాంగ్ రూట్ లలో నడిపే వారిని, లైసెన్స్ లేకుండా వాహనాలు నడిపేవారిని గుర్తించి అపరాధ రుసుమును విధించడం జరుగుతుందని తెలిపారు. రహదారి భద్రతపై ప్రజలను చైతన్య పరచడం జరుగుతుందని, లారీ, ఆటో డ్రైవర్లు, ఆర్టిసి డ్రైవర్లకు అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. పోలీస్ యంత్రాంగం తో సమన్వయం చేసుకుంటూ అవగాహనా కార్యక్రమాలను చేపడుతున్నట్లు ఆయన తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా.పి రవి కుమార్, జిల్లా ట్రాఫిక్ రికార్డు బ్యూరో డి ఎస్పీ వి.మోహన్ రావు, రోడ్లు భవనాల శాఖ డి ఇ విద్యా సాగర్, జి వి ఎమ్ సి అధికారులు, జాతీయ, రాష్ట్ర రహదారుల అధికారులు, మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్లు, పోల్సి ఇన్స్పెక్టర్లు, ఇతర శాఖాధికారులు, కమిటి సభ్యులు, పోలీస్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఆలయం ముసుగులో కబ్జాలు..!

(మొదటి పేజీ తరువాయి)

ప్రభుత్వ స్థలాన్ని కబ్జా చేసేందుకు కొందరు వ్యక్తులు ఆలయం పేరుతో శివలింగని ఏర్పాటుచేసి, కబ్జా చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు. ఆ స్థలంలో పెట్టిన ప్రభుత్వ బోర్డులను, అడ్డుగా కట్టిన కర్రలను తొలగించి ఆక్రమించడానికి ప్రయత్నిస్తుండగా పశుసంవర్ధక శాఖ,ల్యాండ్ ప్రొటెక్షన్ డి.డి డాక్టర్. నీలయ్య ఆదేశాల మేరకు సిబ్బంది బుధవారం ఆలయం పేరుతో ఏర్పాటుచేసిన బోర్డులను పూర్తిగా తీసివేశారు. అంతేకాక ఆ స్థలం చుట్టూ ప్రభుత్వ బోర్డులను ఏర్పాటు చేశారు. శివలింగం పేరుతో ఏర్పాటుచేసిన ఆక్రమణను త్వరలోనే తొలగిస్తామని పేర్కొన్నారు. ఆ స్థలాన్ని ఆక్రమించడానికి చూస్తే ఎంతటి వాడికైనా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

### ఘనంగా వివేకానంద అనాధ ఆశ్రమం

## పుష్కర కాలం వార్షికోత్సవ వేడుకలు



విశాఖపట్నం, ఫిబ్రవరి 19, మేజర్‌న్యూస్

2014వ సంవత్సరంలో భగవాన్ శ్రీరామకృష్ణ పరమహంస జయంతి రోజున శ్రీ స్వామి వివేకానంద వృద్ధాశ్రమం 14 మంది వృద్ధులతో ఏర్పాటు చేశారు. వారందరికీ పిల్లలు ఉన్న రోడ్డు మీద అనాథులుగా వదిలేశారు. ఆ మాతృమూర్తులకు ఆశ్రయం కల్పించాలని వృద్ధాశ్రమం స్థాపించి వారి సంరక్షణ బాధ్యతలు వివేకనంద సంస్థ వారు చేపట్టారు. ఈ నాటికి 12 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా మాజీ శాసనమండలి సభ్యులు, పీవీఎన్ మాధవ్ మాతృమూర్తులను ఘనంగా సత్కరించి నూతన వస్త్రాలను అందించారు. ఈ సందర్భంగా మాధవ్, సంస్థ గౌరవ అధ్యక్షులు డాక్టర్ సీఎంఎ జహీర్ అహ్మద్, యువ నాయకులు ద్రోణంరాజు శ్రీ వాత్సవ తదితర ప్రముఖులు మాట్లాడుతూ, వృద్ధాశ్రమం నిర్వహించి 12 సంవత్సరాల్లో ఆ మాతృమూర్తులను సొంత తల్లిదండ్రుల వలె సంరక్షిస్తూ, బంగారు వస్తువులను చేయిస్తూ, ఆధ్యాత్మిక యాత్రలకు, సినిమాలకు, పార్కులకు వారి బాగోగులను చూసుకుంటున్న సంస్థ వారిని అభినందించారు. ఈ సందర్భంగా భారీ అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముందుగా భగవాన్ శ్రీ రామకృష్ణ పరమహంస వారి చిత్రపటానికి పూలమాలను సమర్పించారు. ఈ కార్యక్రమంలో సంస్థ అధ్యక్షులు అప్పారావు, సంస్థ సభ్యులు భానోజీ రావు, అప్పలకొండ మరియు మహిళా సభ్యులు సుజాత, రత్న, ఉమాదేవి తదితరులు పాల్గొన్నారు.

## డీఆర్ హెచ్ పీ దాఖలు చేసిన ఇన్నోవేటివ్యూ ఇండియా

విశాఖపట్నం, ఫిబ్రవరి 19, మేజర్ న్యూస్:

పరీక్షలు, ఎన్నికలు, పెద్ద ఎత్తున సంఘటనల కోసం స్వయంచాలక సహాయక భద్రత నిఘా పరిష్కారాలను అందించే సాంకేతిక ఆధారిత సంస్థ ఇన్నోవేటివ్యూ ఇండియా లిమిటెడ్ మార్కెట్ రెగ్యులేటర్ సెక్యూరిటీస్ అండ్ ఎక్స్ఛేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియా (సెబి) వద్ద తన డ్రాఫ్ట్ రెడ్ హెర్రింగ్ ప్రాస్పెక్టస్ ("డిఆర్‌హెచ్‌పి") ను దాఖలు చేసిందని,ఈక్విటీ షేర్ల ప్రారంభ పబ్లిక్ ఆఫర్ ద్వారా నిధులను సేకరించాలని కంపెనీ యోచిస్తోంది. ఇన్నోవేటివ్యూ ఇండియా లిమిటెడ్ భారతదేశంలో పరీక్షా ఇంటిగ్రేటెడ్ సెక్యూరిటీ సొల్యూషన్స్‌లో అతిపెద్ద సంస్థగా, 2024 ఆర్థిక సంవత్సరంలో ఆదాయ పరంగా 73.7శాతం మార్కెట్ వాటా ఉంది. పరీక్షా భద్రత మరియు నిఘా పరిశ్రమలో, దాని మార్కెట్ వాటా 69.07 శాతం సంవత్సరానికి పెరిగిందని మీడియా ప్రతినిధి తెలిపారు.రెడ్ హెర్రింగ్ ప్రాస్పెక్టస్ ద్వారా అందించబడే ఈక్విటీ షేర్లు బిఎస్ఇ లిమిటెడ్ ("బిఎస్ఇ") మరియు నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ ("ఎన్ఎస్ఇ") లో జాబితా చేయబడాలని ప్రతిపాదించబడ్డాయని డ్యామ్ క్యాపిటల్ అడ్వైజర్స్ లిమిటెడ్, ఐసిఐసిఐ సెక్యూరిటీస్ లిమిటెడ్, జెఎమ్ ఫైనాన్షియల్ లిమిటెడ్, మోటిలాల్ ఓస్వాల్ ఇన్వెస్ట్‌మెంట్ అడ్వైజర్స్ లిమిటెడ్, షానన్ అడ్వైజర్స్ ప్రైవేట్ లిమిటెడ్ లీడ్ మేనేజర్‌గా వ్యవహరించనున్నాయన్నారు.

# నాలగవ మంగళ వారం ఆదాయం 6.56 లక్షల రూపాయలు

### - గత ఏడాది కంటే లక్ష, 76 వేల రూపాయలు తగ్గిన ఆదాయం

మక్కువ , ఫిబ్రవరి 19 , మేజర్ న్యూస్:-

ఉత్తరాంధ్రల ఇలవేల్పు శంబర శ్రీ పోలమాంబ అమ్మవారి నాలుగ వ మంగళవారం ఆదాయం ఆరు లక్షల , 56 వేల , 270 రూపాయలు వచ్చిందని ఆలయ కార్య నిర్వహణ అధికారి వివి సూర్యనారాయణ తెలిపారు. అయితే గత ఏడాది కంటే ఈ ఏడాది లక్ష , 76 వేల 568 రూపాయలు ఆదాయం తగ్గిందని ఆలయ అధికారి తెలిపారు. ఈ ఏడాది జాతర సౌకర్యాలతో పాటు ఉచిత దర్శనం క్యూలైన్ లు పెంచడంతో ఆ ప్రభావం జాతర ఆదాయముపై పడుతున్నట్టు తెలుస్తుంది. ప్రధాన జాతర తో పాటు తదుపరి జరిగిన మారు జాతర తో పాటు , మూడు , నాలుగు వారాల ఆదాయం గత ఏడాదితో పోల్చుకుంటే స్వల్పంగా తగ్గింది. నాలుగవ మంగళవారానికి సంబంధించి గత ఏడాది ఆదాయంతో పరిశీలించగా.. శీఘ్ర దర్శనం వంద రూపాయలు టికెట్ ద్వారా గత ఏడాది మూడు లక్షల , 52 వేల 900 రూపాయలు ఆదాయం రాగ , ఈ ఏడాది రెండు లక్షల , 49 వేల , 400 రూపాయల ఆదాయం వచ్చింది. ప్రత్యేక దర్శనం 20 రూపాయల టికెట్ ద్వారా గత ఏడాది లక్ష , మూడు వేల , 120 ఆదాయం వచ్చింది. ఈ ఏడాది 79 వేల 760 రూపాయలు ఆదాయం వచ్చింది. కేశఖండన 40 రూపాయల టికెట్ ద్వారా గత ఏడాది ఎనిమిది వేల 760 రూపాయలు ఆదాయం రాగా , ఏడాది 11వేల 280 రూపాయలు ఆదాయం వచ్చింది.



మహా అన్నదానం విరాళాలుగా గత ఏడాది లక్ష , 62 వేల , 465 ఆదాయం రాగ , ఈ ఏడాది లక్ష , 38 వేల , 260 రూపాయలు ఆదాయం వచ్చింది.

లడ్డు ప్రసాదం 15 రూపాయలు అమ్మకాల ద్వారా గత ఏడాది 89 వేల, 540 రూపాయలు ఆదాయం రాగా , ఈ ఏడాది 72 వేల , 780 రూపాయలు ఆదాయం వచ్చింది. పులిహోర ప్రసాదం ద్వారా గత ఏడాది లక్ష , 16 వేల , 53 రూపాయలు ఆదాయం రాగా , ఈ ఏడాది లక్షల, మూడు వేల , 790 రూపాయలు ఆదాయం వచ్చింది. వెరసి గత ఏడాది నాలగవ వారం ఎనిమిది లక్షల, 32 వేల 838 రూపాయలు ఆదాయం రాగ , ఈ ఏడాది ఆరు లక్షల , 56 వేల 270 రూపాయలు ఆదాయం వచ్చింది.

## కొనసాగుతున్న అంగన్వాడీ కార్యకర్తలకు శిక్షణ తరగతులు



సారవకోట,ఫిబ్రవరి 19,మేజర్ న్యూస్:

సారవకోట మండల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వద్దఅంగన్వాడీ కార్యకర్తలతో ఐదు సంవత్సరాలలోపు పిల్లలనుపౌష్టికాహారం తో పాటు ఎల్కేజీ యూకేజీ చదువుకున్న పిల్లలు మాదిరిగాఆటపాటలతో పాటు విద్యను అభ్యసించే ప్రయత్నం గా సంపూర్ణంగా ఎలా అవగాహనపరిచివారి ఊహలకు అనుగుణంగా మలచి చదువు నేర్చుకునే విధంగాతీర్చిదిద్దాలని శిక్షణా తరగతులు నిర్వహించారుఈ శిక్షణా తరగతుల్లో ఎంఈఓ ఎంవి రమణ అంగన్వాడీ సూపర్వైజర్లు సుజాత పద్మావతి సుమలత శిక్షణ ఇచ్చిన ఉపాధ్యాయులు చంద్రమోహన్రావు తేజేశ్వరరావు గణేష్ అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## మీషో అతిపెద్ద క్రియేటర్ ప్రారంభం

విశాఖపట్నం, ఫిబ్రవరి 19, మేజర్ న్యూస్:

మీషో భారతదేశంలోనే అతిపెద్ద క్రియేటర్ మార్కెట్‌ప్లేస్‌ల లో ఒకదాన్ని ప్రారంభించడం ద్వారా ఇన్ఫ్లుయెన్సర్-ఆధారిత షాపింగ్‌ను మారుస్తోందని . దాని కంటెంట్ కామర్స్ వ్యూహంలో భాగంగా, ప్లాట్‌ఫామ్ లీనమయ్యే, ఇంటరాక్టివ్ షాపింగ్ అనుభవాలను స్కేల్‌లో అందించడానికి మూడు కీలక స్తంభాలను ప్రవేశపెట్టిందని మీడియా ప్రతినిధి తెలిపారు. రియల్-టైమ్ పనితీరు విశ్లేషణలు, వేగవంతమైన చెల్లింపులు, ప్రత్యక్ష సహకార అవకాశాలను అందించడం ద్వారా టైర్ 3, టైర్ 4 నగరాల నుండి సహా అన్ని పరిమాణాల ఇన్ఫ్లుయెన్సర్‌లకు అధికారం ఇచ్చే అంకితమైన ఇన్-హౌస్ అనుబంధ ప్రోగ్రామ్ అని ఈ ప్లాట్‌ఫామ్ సాంప్రదాయ అడ్డంకులను తొలగిస్తుందని సృష్టికర్తలు వారి కంటెంట్‌ను సమర్థవంతంగా మోనటైజ్ చేయడానికి, వారి డిజిటల్ వ్యాపారాలను స్కేల్ చేయడానికి, అనుకూలీకరించిన మద్దతుతో అధిక డిమాండ్ ఉన్న ఉత్పత్తి వర్గాలను యాక్సెస్ చేయడానికి వీలు కల్పిస్తుందన్నారు. మీషో తన 187 మిలియన్ల వార్షిక లావాదేవీ వినియోగదారుల వైవిధ్యమైన జీవనశైలితో ప్రామాణికంగా ప్రతిధ్వనించే సృష్టికర్తలతో భాగస్వామ్యం చేసుకోవడం ద్వారా ఇ-కామర్స్‌ను మారుస్తోందని . ఈ విధానం ఉత్పత్తి ఆవిష్కరణను పెంచడమే కాకుండా నమ్మకాన్ని, లోతైన వినియోగదారుల నిశ్చితార్థాన్ని కూడా పెంపొందిస్తుందని,దాని మొదటి సంవత్సరంలో, మీషో యొక్క కంటెంట్ కామర్స్ చొరవ 14.5 మిలియన్లకు పైగా వినియోగదారులను చేరుకుందని , భారతీయ మార్కెట్ కోసం రూపొందించిన వ్యక్తిగతీకరించిన అనుభవంతో కథ చెప్పడం, షాపింగ్ మధ్య అంతరాన్ని విజయవంతంగా తగ్గించిందని . ఈ వ్యూహం మహిళల పాశ్చాత్య దుస్తులు, ఆభరణాలు, పాదరక్షలు, గృహ అలంకరణ, ఫర్నిషింగ్, పిల్లల దుస్తులు బొమ్మలు అలాగే అందం, వ్యక్తిగత సంరక్షణ వంటి కీలక వర్గాలలో దాదాపు 10 రెట్లు వృద్ధిని సాధించిందని షాపింగ్ ప్రవర్తనపై ప్రామాణికమైన, సంబంధిత కంటెంట్ ప్రభావాన్ని ప్రదర్శిస్తుందన్నారు.

## పశువుల సంరక్షణ శిబిరాలకు గిన్నిస్ వరల్డ్ రికార్డ్

విశాఖపట్నం, ఫిబ్రవరి 19, మేజర్ న్యూస్:

భారతదేశంలోని 6 వేదికలలో 517 మంది అభ్యర్థులు పాల్గొనగా "అతిపెద్ద పశువుల సంక్షేమ పాఠం (బహుళ వేదికలు)" కోసం ఎస్ ఎం ఎఫ్ జి ఇండియా క్రెడిట్ గిన్నిస్ వరల్డ్ రికార్డ్‌ను సాధించడం ద్వారా చరిత్ర సృష్టించింది. కంపెనీ 7వ ఎడిషన్ పశు వికాస్ డే లో భాగంగా దేశవ్యాప్తంగా నిర్వహించిన అతిపెద్ద ఒకరోజు పశువుల సంరక్షణ శిబిరాలు ద్వారా ఈ మైలురాయిని సాధించారు. ఈ శిబిరాలు 16 రాష్ట్రాలలోని 500 ప్రదేశాలలో ఏకకాలంలో నిర్వహించబడ్డాయి, దీనిద్వారా దాదాపు 1,90,000 మంది లబ్ధిదారులు (1,50,000 పశువులు మరియు 40,000 పశువుల యజమానులు) ప్రయోజనం పొందారు.భారతదేశంలో, గ్రామీణ ప్రాంత జనాభాలో దాదాపు 65-70 శాతం మంది తమ జీవనోపాధి కోసం వ్యవసాయం లేదా వ్యవసాయ సంబంధిత కార్యకలాపాలపై ఆధారపడుతున్నారని, అందువల్ల, వారి జీవనోపాధి ఉత్పత్తి కార్యకలాపాలు మరియు ఆర్థిక శ్రేయస్సులో పశువులు కీలక పాత్ర పోషిస్తాయని, ఈ విడదీయరాని బంధాన్ని గుర్తించి, ఎస్ ఎం ఎఫ్ జీ ఇండియా క్రెడిట్ 7వ ఎడిషన్ పశు వికాస్ దినోత్సవాన్ని "మేరా పశు మేరా పరివార్" అనే నేపథ్యంతో జరుపుకుందని నిర్వాహకులు చెప్పారు.

## అర్హుల నుంచి ధరఖాస్తులు స్వీకరణ

ఆమదాలవలస, ఫిబ్రవరి 19, మేజర్ న్యూస్



ఆమదాలవలస నియోజకవర్గంలో అర్హులైన లబ్ధిదారులు వృద్ధాప్య, వింతంతు, వికలాంగ పెన్షన్లు, ఇంటి స్థలాలు కావల్సిన లబ్ధిదారులు, ఇల్లు నిర్మించు కునే లబ్ధి దారులు, కొత్తగా రేషన్‌కార్డులు కావల్సిన కుటుంబాలు తగిన ధ్రువపత్రాలతో ధరఖాస్తులు చేసుకోవాలని ఆమదాలవలస ఎమ్మెల్యే కూన రవికుమార్ కార్యాలయం నుంచి ఒక ప్రకటనలో తెలియజేశారు. అర్హత ఉన్న ప్రతీ లబ్ధిదారుడు ఆమదాలవలస పట్టణంలో వరదావారి క్వార్టర్స్‌లో ఉన్న ఎమ్మెల్యే కార్యాలయంలో తమ ధరఖాస్తులను అందజేయాలని సూచించారు. ధరఖాస్తులను ప్రతీ రోజూ కార్యాలయం సిబ్బంది స్వీకరించడం జరుగుతుందన్నారు. నియో జకవర్గంలో ఉన్న లబ్ధిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు. అర్హత కలిగిన ప్రతీ లబ్ధిదారునికి సంక్షేమం, అభివృద్ధి అందజేసేందుకు కూటమి ప్రభుత్వం తగిన చర్యలు తీసుకుంటుందన్నారు. ఈ సమాచారాన్ని గ్రామాల్లో ఉన్న లబ్ధిదారులకు టీడీపీ నాయకులు, కార్యకర్తలు తెలియజేయాలన్నారు.

## అర్హుల నుంచి ధరఖాస్తులు స్వీకరణ



ఆమదాలవలస, ఫిబ్రవరి 19, మేజర్ న్యూస్

ఆమదాలవలస నియోజకవర్గంలో అర్హులైన లబ్ధిదారులు వృద్ధాప్య, వింతంతు, వికలాంగ పెన్షన్లు, ఇంటి స్థలాలు కావల్సిన లబ్ధిదారులు, ఇల్లు నిర్మించుకునే లబ్ధిదారులు, కొత్తగా రేషన్‌కార్డులు కావల్సిన కుటుంబాలు తగిన ధ్రువపత్రాలతో ధరఖాస్తులు చేసుకోవాలని ఆమదాలవలస ఎమ్మెల్యే కూన రవికుమార్ కార్యాలయం నుంచి ఒక ప్రకటనలో తెలియజేశారు. అర్హత ఉన్న ప్రతీ లబ్ధిదారుడు ఆమదాలవలస పట్టణంలో వరదావారి క్వార్టర్స్‌లో ఉన్న ఎమ్మెల్యే కార్యాలయంలో తమ ధరఖాస్తులను అందజేయాలని సూచించారు. ధరఖాస్తులను ప్రతీ రోజూ కార్యాలయం సిబ్బంది స్వీకరించడం జరుగుతుందన్నారు. నియోజకవర్గంలో ఉన్న లబ్ధిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు. అర్హత కలిగిన ప్రతీ లబ్ధిదారునికి సంక్షేమం, అభివృద్ధి అందజేసేందుకు కూటమి ప్రభుత్వం తగిన చర్యలు తీసుకుంటుందన్నారు. ఈ సమాచారాన్ని గ్రామాల్లో ఉన్న లబ్ధిదారులకు టీడీపీ నాయకులు, కార్యకర్తలు తెలియజేయాలన్నారు.

## గత ప్రభుత్వం హయాంలో లబ్ధిదారులకు తెలియకుండానే సిమెంట్ మంజూరు

బాడంగి, ఫిబ్రవరి 19, మేజర్ న్యూస్:

మండలంలోని మల్లంపేట గ్రామానికి చెందిన నలుగురు గృహలబ్ధిదారులు కు తెలియకుండానే సిమెంటు మంజూరు చేసి సొంత పనులకు గత ప్రభుత్వం హయాంలో వైకాపా నాయకులు దారి మళ్లించినట్లు ఘటన వెలుగులోకి వచ్చింది వివరాల్లోకి వెళ్తే మల్లంపేట గ్రామానికి చెందిన లబ్ధిదారులు ఎం కళావతి వంగపండు సూరమ్మ గొట్టాపు శకుంతల గొట్టాపు అనసూయా ల యొక్క ఒక్కొక్క పేరున 20 సిమెంట్ బస్తాలు విడుదల చేసి స్థానిక ముగ్గురు వైకాపా నాయకులు దారి మళ్లించి గ్రామంలో ఎస్సీ స్మశాన వాటిక పనులకు వాడుకున్నట్లు ఘటన బయటపడింది కూటమి ప్రభుత్వంలో నూతన గ్రాంట్ ల కోసం గ్రామం నుంచి సుమారుగా 30 మంది నూతన గృహం నిర్మాణం కోసం దరఖాస్తులు ఇవ్వగా అందులో నలుగురు లబ్ధిదారులు గత ప్రభుత్వంలో దరఖాస్తు చేసుకొని బిబిఎల్ స్టేజిలో ఒక్కొక్కరు 20 సిమెంట్ బస్తాలు పొందినట్లు తెలపడంతో తమకు ఆ సిమెంటు విషయం తెలియదని మేము అసలు గ్రాంట్ కోసం దరఖాస్తు చేసుకోలేదని లబో దిబోమంటున్నారు దీనిపై హౌసింగ్ డిఇ అప్పయ్య ను వివరణ కోరగా లబ్ధిదారులకు బి బి ఎల్( బి లో బేస్మెంట్ లెవెల్) కు అడ్వాన్స్ గా సిమెంటు ఇంజనీరింగ్ సహాయకులు విడుదల చేశారని తెలిపారు.

# వేసవి నేస్తం..దోసకాయలు

### - విరివిరిగా కొనుగోలు చేస్తున్న దోసకాయలు - ఆరోగ్యంతో పాటు వేసవితాపం కోసం కొనుగోలు - ఇతర జిల్లాలకు ఎగుమతి చేస్తున్న రైతులు

ఆమదాలవలస రూరల్, ఫిబ్రవరి 19, మేజర్ న్యూస్

వేసవి తాపం పెరుగుతుండడంతో చల్లని పానీయాల కోసం ఆరాటపడుతుండటం సహజం. ఎన్ని చల్లని పానీయాలు తాగినా ఎండ తీవ్రకు దాహం మాత్రం తీరదు. వేసవి దాహం తీరాలంటే దోసకాయ తినాల్సిందే అంటారు ఇక్కడి ప్రజానీకం. ఇక్కడి దోసకాయలను వేసవికాయలు అని కూడా పిలుస్తారు. చల్లని నేస్తాలుగా పేరుపొందిన దోసకాయలు మన జిల్లాతో పాటు ఒడిశాకు చెందిన వారు ఎక్కువగా కొనుగోలు చేస్తుంటారు. దోసకాయలను సాగు చేస్తున్న రైతులు ప్రతి రోజూ ఇతర జిల్లాకు వీటిని ఎగుమతి చేస్తూ తమ వ్యాపారాలను ముందుకు సాగిస్తున్నారు. దోస పంట సాగు చేయడం వలన తక్కువ పెట్టుబడితో ఎక్కువ లాభాలు పొందగలుతున్నామని రైతులు చెబుతున్నారు. ఈ పంట వేసవికాలంలో మాత్రమే సాగు జరుగుతూ వేసవికాలంలో అమ్మకాలు జోరుగా సాగుతుంటాయి. ఆమదాలవలస మండలంలో మునగవలస, జొన్నవలస, సరుబుజ్జిలి మండలంలో రొట్టవలస, అవతారాబాద్, కొత్తకోట గ్రామాల్లో దోసకాయ పంటకు పెట్టింది పేరుగా నిలుస్తోంది. ప్రతి ఏడాది ఈ గ్రామాలకు చెందిన రైతులు తమ సొంత పొలాల్లో రబీసాగులో భాగంగా దోసకాయ పంటను సుమారు 500 ఎకరాల్లో సాగుచేస్రుకుంటున్నారు. చాలా మంది ప్రయాణికులు దోసకాయ తింటే ఎండ నుంచి ఉపశమనం పొందవచ్చునని తెలుసుకుని వాటిని కొనుగోలు చేసేందుకు ఆసక్తి చూపుతున్నారు. అందుకే దోసకాయలకు మంచి గిరాకీ లభిస్తుంది. పొలం వద్దనే ప్రయాణికులు,





వాహనదారులు కొనుగోలు చేసుకుంటున్నారు. దోసకాయ సైజుకు అనుకూలంగా ఒక్కోటి రూ. 10 నుంచి రూ. 30 వరకు, కిలో దోసకాయలు రూ. 50 చొప్పున రైతులు విక్రయిస్తున్నారు. మునగవలస, రొట్టవలస గ్రామాల వద్ద దోసకాయలను ఇతర జిల్లాలకు చెందిన ప్రయాణికులతో పాటు ఒడిశా రాష్ట్రానికి చెందిన వారు ఎక్కువగా కొనుగోలు చేస్తున్నారు. దోసపంటను సాగు చేసే రైతులు పొలం వద్దనే చిన్న గుడెసెలు ఏర్పాటు చేసుకుని రహదారి పక్కన విక్రయాలు సాగిస్తున్నారు. దోసకాయలకు డిమాండ్ ఉన్నందున రోజూ వచ్చిన పంట మిగిలిపోకుండా అమ్ముడుపోతున్నాయి. దోసకాయలను ప్రతి రోజూ రైతులు ఇతర జిల్లాలకు ఎగుమతి చేస్తుంటారు. శ్రీకాకుళం జిల్లాలో వివిధ మండలాలతో పాటుగా విజయనగరం, విశాఖపట్నం, తూర్పుగోదావరి జిల్లాలతో పాటు ఒడిశాలో వివిధ ప్రాంతాలకు నిత్యం సరఫరా చేయడం జరుగుతుంది. తెల్లవారుజామున పంటపొలంలో తీసిన దోసకాయలను వ్యాన్‌లు, ఆటోల ద్వారా ఇతర ప్రాంతాలకు ఎగుమతి చేస్తే అక్కడ తోపుడు బండి వ్యాపారులు వాటిని అమ్మకాలు చేసుకునే స్థితికి వచ్చారు. ఇక్కడి దోసకాయలకు ఇతర జిల్లాల్లో కూడా ప్రత్యేకమైన డిమాండ్ ఉంది. వేసవి నేస్తాలుగా పేరుపొందిన రొట్టవలస దోసకాయలో పోషకాలు మెండుగా ఉంటాయి. దోసకాయ తినడం వలన మానవుని శరీరంలో జీర్ణ ప్రక్రియగా బాగా పనిచేస్తుంది. దోసకాయ ముక్కలను తీసుకోవడం వలన నీటి సామర్థ్యం పెరిగి మానవుని శరీరంలో పోషకాల శక్తి పెరుగుతుంది. దోస ఆరోగ్యంతో పాటు పౌష్టికాహారంగా కూడా పనిచేస్తుంది. అందుకే దోసకాయలను విరివిరిగా కొనుగోలు చేస్తున్నారు.

# మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ నేడు పాలకొండ రాక

## -ఏర్పాట్లు పై చర్చించుకున్న ఎమ్మెల్సీ విక్రాంత్, పార్టీ అధ్యక్షులు కళావతి, మాజీ ఎమ్మెల్యే జోగారావు







**పార్వతీపురం, ఫిబ్రవరి 19, మేజర్ న్యూస్ :**

వైఎస్సార్ సీపీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్రెడ్డి రేపు 20వ తేదీన పార్వతీపురం మన్యం జిల్లా పాలకొండకు రానున్న విశయం అందరికీ తెలిసిందే. ఇటీవల వైఎస్సార్సీపీ సీనియర్ నాయకుడు పాలవలస రాజశేఖరం స్వర్గస్తులైన సంగతి తెలిసిందే. ఈ సందర్భంగా ఆయన కుటుంబాన్ని పరామర్శించేందుకు పాలకొండకు రేపు రానున్న సందర్భంగా అందుకు తగిన ఏర్పాట్లుపై చర్చించేందుకు జిల్లా పార్టీ అధ్యక్షులు శత్రుచర్ల పరీక్షిత్తు రాజు, పాలకొండ మాజీ ఎమ్మెల్యే విశ్వాసరాయి కళావతి, పార్వతీపురం మాజీ ఎమ్మెల్యే అలజంగి జోగారావు ముఖ్య నాయకులతో కలిసి బుదవారం దివంగత పాలవలస రాజశేఖరం తనయుడు, ఎమ్మెల్సీ పాలవలస విక్రాంత్ నివా సానికి వెళ్లి రేపటి పర్యటనపై చర్చించడం జరిగింది.పర్యటన వివరాలు రేపు 20వ తేదీన జగన్మోహన్రెడ్డి తాడేపల్లి నివాసం నుంచి హెలికాప్టర్లో బయలుదేరి మధ్యాహ్నం 12.40 గంటలకు విశాఖ ఎయిర్పో ర్టుకు చేరుకోనున్నారు అని అక్కడ 1.15 గంటలకు హెలికాప్టర్ లో బయలుదేరి 2 గంటలకు పాలకొండకు చేరుకుంటారు అన్నారు. పాలకొండ హెలిపాడ్ నుంచి 2.15 గం టలకు పాలకొండలో గల పాలవలస రాజశేఖరం తనయుడు, ఎమ్మెల్సీ పాలవలస విక్రాంత్ నివాసానికి రోడ్డు మార్గం గుండా చేరుకుంటారు అన్నారు. పాలవలస విక్రాంత్ కుటుంబ సభ్యులను జగన్మోహ న్రెడ్డి పరామర్శించి దాదాపు గంట సమయం పాటు ఇక్కడ ఉండనున్నారు అని తదుపరి సాయంత్రం 3.30 గంటలకు పాలకొండ నుంచి తిరిగి బయలుదేరనున్నారు అన్నారు. అలానే రేపు జగన్ గారి పర్యటన సందర్భంగా పార్వతీపురం మన్యం జిల్లా పరిధిలో గల పార్టీ ప్రజా ప్రతినిదులు, నాయకులు అందరూ కూడా రేపు పాలకొండ చేరుకోవాలని కేడర్ కు జిల్లా పార్టీ అధ్యక్షులు పిలుపు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో పార్వతీపురం పట్టణ పార్టీ అధ్యక్షులు కొండపల్లి బాలకృష్ణ, బలిజీపేట మండలం పార్టీ అధ్యక్షులు పాలవలస మురళీకృష్ణ, ఎంపీపీ ప్రతినిధి మజ్జి శేఖర్, కౌన్సిలర్ సభ్యులు అర్ చిన్నం నాయుడు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# విజయవంతమైన పోలీసుల మెగా వైద్య శిబిరం

## -గిరిజనులకు దుప్పట్లు, గొడుగులు పంపిణీ -పోలీసుల పట్ల స్నేహభావం కలిగి ఉండాలి: రూరల్ సీఐ





**పార్వతిపురం రూరల్ ఫిబ్రవరి 19 ( మేజర్ న్యూస్):**

మండలంలోని డోకి శిల గ్రామంలో పోలీసుల ఆధ్వర్యంలో నిర్వహించిన మెగా వైద్య శిబిరం విజయవంతమైంది. రూరల్ ఎస్సై బి సంతోషి ఆధ్వర్యంలో బుధవారం వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరానికి డోకి శీల ప్రాధమిక ఆరోగ్య కేంద్ర వైద్యులు ఐశ్వర్య తోపాటు పట్టణానికి చెందిన ప్రముఖ వైద్యులు పాల్గొని గిరిజనులకు ప్రత్యేక వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. సమీప గ్రామాల నుంచి పెద్ద సంఖ్యలో గిరిజల్లు వడ్డీ శిబిరానికి వచ్చి వైద్య పరీక్షలు నిర్వహించుకున్నారు. చుట్టుపక్కల గ్రామాల నుంచి అధిక సంఖ్యలో గిరిజనులు రావడంతో వారికి ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఎస్సై సంతోషి ప్రత్యేక ఏర్పాట్లు చేసి ఆహారంతో పాటు మంచినీరు పంపిణీ చేశారు. అలాగే దుప్పట్ల తో పాటు ఎండ నుంచి రక్షణ పొందేందుకు అవసరమైన గొడుగులను సిఐ గోవిందరావు చేతుల మీదుగా గిరిజనులకు ఇచ్చారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ పోలీసులంటే గిరిజనులకు నేటికీ కొంత భయం ఉందని ,భయం వీడి పోలీసులు పట్ల స్నేహభావంతో మెలగాలని పిలుపునిచ్చారు. సంఘ విద్రోహశక్తుల పాలిట పడవద్దని సూచించారు. శాంతి భద్రతల పరిరక్షణ విషయంలో అనునిత్యం చట్టానికి లోబడే పోలీస్ వ్యవస్థ పని చేస్తుందని తెలిపారు. అమాయక గిరిజనుల అమాయకత్వాన్ని కొందరు దళారులు సొమ్ము చేసుకొని వారితో అక్రమ వ్యాపారాలు సాగిస్తున్నారని ఇటువంటివి తమ దృష్టికి వస్తే ఉపేక్షించేది లేదన్నారు. ఈ వైద్య శిబిరానికి వచ్చిన గిరిజనులకు అనేక వైద్య పరీక్షలు నిర్వహించి పోలీసులంటే ప్రజల్లో ఉన్న విశ్వాసాన్ని , నమ్మకాన్ని మరింత బలపరిచారు .మహిళా ఎస్సై అయినప్పటికీ సంతోషి ఉన్నతాధికారుల సూచనల మేరకు సిబ్బంది సహకారంతో వైద్య శిబిరం విజయవంతం చేయడం హర్షించదగ్గ విషయమని పలువురు సర్పంచులు అంటున్నారు.

# ముఖ్యమంత్రి దృష్టికి అగ్రిగోల్డ్ సమస్యలు తీసుకుని వెళ్తా..

## -నియోజకవర్గం ఎమ్మెల్యే విజయ్ చంద్ర



**పార్వతీపురం, ఫిబ్రవరి 19, మేజర్ న్యూస్ :**

అగ్రిగోల్డ్ బాధితుల సమస్యలను ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు దృష్టికి తీసుకువెళ్తానని ఎమ్మెల్యే విజయ్ చంద్ర అన్నారు. క్యాంపు కార్యాలయం వద్ద అగ్రిగోల్డ్ ఖాతాదారులు ఏజెంట్లు అసోసియేషన్ నాయకులు ఎమ్మెల్యేని కలిసి వినతిపత్రం అందజేశారు. అగ్రిగోల్డ్ యాజమాన్యం భారీగా డిపాజిట్లు సేకరించిందని అగ్రిగోల్డ్ కస్టమర్స్ అండ్ ఏజెంట్ల సంఘం రాష్ట్ర అధ్యక్షులు నాయుడు ఎమ్మెల్యే వివరించారు. అగ్రిగోల్డ్ యాజమాన్యం నిధులను పక్కదారి పట్టించి సొంతంగా ఆస్తులు కొనుగోలు చేయడం బినామీలు పేరిన కొన్ని ఆస్తులు రాసుకోవడం జరిగిందిన్నారు. తర్వాత బోర్డు తిప్పేసి కస్టమర్లకు ఏజెంట్లకు తీవ్ర ఇబ్బందులు గురి చేశారని వాళు ్ళ ఎమ్మెల్యే కి వివరించారు. డిమాండ్లతో కూడిన వినతి పత్రం అందజేశారు. అగ్రిగోల్డ్ బాధితులకు న్యాయం జరిగేలా చూస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.

# జి. సి. హెూమ్ వార్డెన్ మృతి.

**నరసన్నపేట ఫిబ్రవరి 19 మేజర్ న్యూస్:**



నరసన్నపేట లో గోఖలే శిశు సదనం పేరిట సర్వేంట్స్ ఆఫ్ ఇండియా సొసైటీ వారు గత 72.సంవత్సరాలనుండి నరసన్నపేట లో నిర్వహిస్తున్న జీసీ హెూమ్ వార్డెన్ రవీంద్రకుమార్ సాహు, (81) బుధవారం ఉదయం హెూమ్ లో ఆయన నివాసముంటున్న ఇంట్లో మృతి చెందారు. గత ఏడాది గా అనారోగ్యానికి గురైన ఆయనకు కుటుంబ సభ్యులు వైద్యం చేయిస్తున్నారు. ఆయనకు లక్ష్మి ప్రియ, భార్య, కిరణ్ కుమార్ సాహు అనే కుమారుడు మరో ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. సుమారు అయిదు దశాబ్దాలకు పైగా వార్డెన్గా నిస్వార్థమైన సేవలందించారు.వార్డెన్ రవీంద్రకుమార్ సాహు మృతికి లోకల్ మేనేజమెంట్ కమిటీ చైర్మన్ సదాశివుని క్రిష్ణ, ప్రధాన కార్యదర్శి టంకాల గౌతమ్, సెర్వెంట్స్ ఆఫ్ ఇండియా సొసైటీ ప్రతినిధులు, ప్రఘాడ సంతాపం తెలియజేసారు.

# అప్పలమ్మపాలెం గ్రామకంఠం సర్వే స్కెచ్ ఫోర్జరీ చేసిన వ్యక్తులపై కేసు

**రావికమతం ఫిబ్రవరి 19 మేజర్ న్యూస్ :**



వేండి వాడ పంచాయతీ అప్పలమ్మపాలెం గ్రామ కంఠం సర్వే స్కెచ్ ఫోర్జరీ చేసిన ఇరువురు వ్యక్తులపై కేసు నమోదు చేయాలని తాసిల్దార్ బి. వెంకటరమణ సిఫార్సు చేశారు. గ్రామ కంఠంలో నిర్మించిన ప్రాథమిక పాఠశాల ప్రహరీ గోడ నిర్మాణంలో గత కొంతకాలంగా వివాదం నెలకొంది. ఈ విషయమై పలుమార్లు గ్రామ పెద్దలు ప్రజా ప్రతినిధులు రెవెన్యూ అధికారులు సమావేశమయ్యారు. ఈ చర్చల్లో సమస్య కొలిక్కి రాలేదు. ఈ నేపథ్యంలో ఒక వర్గానికి అనుకూలంగా తయారు చేయించిన తాసిల్దార్, మండల సర్వేయర్ సంతకాలతో కూడిన గ్రామకంఠం సర్వే స్కెచ్ వాట్సాప్ లో ప్రత్యక్షమైంది. దీనిపై 1975 మార్చి నెలలో మండల తాసిల్దార్, మండల డిప్యూటీ సర్వేయర్ సంతకాలు ఉన్నాయి. మండల వ్యవస్థ 1984లో ఏర్పడగా 19 75 సంవత్సరంలో మండల తాసిల్దార్ సంతకం తో కూడిన సర్వే స్కెచ్ . గమనించిన రెవెన్యూ అధికారులు ఫోర్జరీ జరిగిందని గుర్తించారు ఈ మేరకు దీనిని తయారుచేయించిన వ్యక్తులను కనుగొనడంతో పాటు ఈ స్కెచ్ ఆధారంగా అధికారులును తప్పుదోవ పట్టించాలని ప్రయత్నించిన వ్యక్తులపై కేసు నమోదు చేయాలని తాసిల్దార్ రావికమతం పోలీస్ స్టేషన్ కు సిఫార్సు చేశారు.

# జీడిపిక్కల ప్రాసెసింగ్ యూనిట్ ఏర్పాటుకు శిక్షణ కార్యక్రమం





**పార్వతీపురం, ఫిబ్రవరి 19, మేజర్ న్యూస్ :**

జీడిపిక్కలు పప్పులు ప్రాసెసింగ్ చేసే విధంగా తయారు చేసేందుకు వెలుగు సిబ్బంది శిక్షణ కార్యక్రమా బుధవారంచేపడుతున్నట్లు వెలుగుపార్వతీపురం ఏపీ యంసన్నిబాబు, సురేష్, రామకృష్ణ అన్నారు. శిక్షణ కార్యక్రమానికి జీడిపప్పుపి వి సి ప్రాసెసింగ్తరరీ మెలుకవాలను తెలుసుకునేందుకు పార్వతీపురం ఐ. టి డి ఏ ఆధ్వర్యంలో పార్వతీపురం నుంచి శ్రీకాకుళం జిల్లా పలాస మండలానికి వెళ్లి ఆయా కంపెనీలో జీడిపప్పు ప్రాసెసింగ్ విధానాన్ని తెలుసుకునేందుకు శిక్షణ కార్యక్రమాన్ని చేపట్టారు. జీడిపప్పు ప్రాసెసింగ్ విధానాన్ని తెలుసుకొని పార్వతి పురంలో జిల్లా కలెక్టర్ ఏ. శ్యాం ప్రసాద్ ఆధ్వర్యంలో ప్రాసెసింగ్ యూనిట్ నీ ప్రారంభించేందుకు సిద్ధమవుతున్నారు. అయితే ఈ శిక్షణ కార్యక్రమానికి సబ్బు ప్లాన్ మండలాలు ఎనిమిది మండలాల్లో వెలుగు సంస్థలు ఒక ఏపిఎం, ఒక సిసి, కొంతమంది రైతులు ను శిక్షణ కార్యక్రమానికి హాజరయ్యారు. అయితే జీడిపప్పు గ్రేడింగ్, పప్పు చేసే విధానము దానిలో రకాలు ప్యాకింగ్ ప్రాసెసింగ్ చేసే విధానం క్షుణ్ణంగా తెలుసుకుని అదేవిధంగా పార్వతీపురంలో ప్రాసెసింగ్ యూనిట్లో పనిచేసేందుకు సిద్ధంగా ఉండాలని ఉన్నతాధికారులు తెలియజేశారు. ఈ కార్యక్రమానికి ఉచిత రవాణా, భోజనం తదితర వాటిని ప్రభుత్వ భరిస్తుందన్నారు. ఇటువంటి యూనిట్లు ఏర్పాటు చేసుకుని ప్రాసెసింగ్ చేయబడితే అటు ప్రభుత్వానికి ఇటు గిరిజన యువతకు మహిళలకు ఉపాధి కల్పన చేపడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఇటు ఉపాధి అటు ఆదాయం రెండు విధాల అభివృద్ధికి ఆస్కారం ఉంటుందని ఈ సందర్భంగా తెలుగు ఏ.పి యం లు సన్నిబాబు, సురేష్ రామకృష్ణ తదితరులు తెలిపారు. ఈ కార్యక్రమం లో వెలుగు ఏ పి యం లు, సి సి లు రైతులు పాల్గొన్నారు.

# ఎట్టకేలకు నిలిచిపోయిన బి.ఎన్ రోడ్డు పనులు తిరిగి ప్రారంభం.



**రావికమతం ఫిబ్రవరి 19 మేజర్ న్యూస్ :**

ఎన్నికలు ముందు నిలిచిపోయిన బిఎన్ రోడ్డు పనులు తిరిగి ప్రారంభమయ్యాయి. రోలుగుంట నుంచి వడ్డాది వరకు ఉన్న 28 కిలోమీటర్ల బిఎన్ రోడ్డు అభివృద్ధికి గత ప్రభుత్వ హయాంలో 67 కోట్లు నిధులు మంజూరయ్యాయి . ఈ నిధులులో సుమారు 6 కోట్ల రూపాయలు విలువైన పనులు చేసిన కాంట్రాక్టర్ ఆపై వివిధ కారణాల వలన పనులు నిలిపివేశారు. అనకాపల్లి జిల్లాలో అన్ని గ్రామాల రోడ్లు అభివృద్ధి చెందుతున్నప్పటికీ చోడవరం నియోజకవర్గం లో బి ఎన్ రోడ్డు భారీ గోతులతో నరకానికి నకళ్లుగా తయారైందని నియోజక వర్గ ప్రజలు నుంచి పెద్ద ఎత్తున వ్యతిరేకిత వచ్చింది. దీనికి స్పందించిన చోడవరం ఎమ్మెల్యే కే.ఎస్.ఎన్ రాజు ఈ రోడ్డు అభివృద్ధికి టెండర్ ను దక్కించుకున్న కాంట్రాక్టర్, ఆర్ అండ్ బి శాఖ మంత్రితో పలు దఫాలు చర్చలు జరిపారు. ఈ మేరకు కాంట్రాక్టర్ తిరిగి పనులు ప్రారంభించారు.

# 43వ డివిజన్ నుండి జనసేన పార్టీలో చేరిన 50 కుటుంబాలు

## -కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన జనసేన నాయకులు అవనాపు విక్రమ్



**విజయనగరం టౌన్, ఫిబ్రవరి 19, మేజర్ న్యూస్:**

పట్టణం లోని 43వ డివిజన్ పరిధిలో 50 కుటుంబాలు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని విడిచిపెట్టి జనసేన పార్టీలో చేరారు. 43వ డివిజన్ వైసిపి మహిళా విభాగం అధ్యక్షురాలు రాయిన సత్యవతి, రాయిన అప్పలనాయుడు ల ఆధ్వర్యంలో జనసేన నాయకులు అవనాపు విక్రమ్ సమక్షంలో పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. రాయిన సత్యవతి తో పాటు 50 కుటుంబాలు జనసేన పార్టీలో చేరారు. బాలాజీ నగర్ లోని జనసేన పార్టీ కార్యాలయంలో బుధవారం జరిగిన ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు అవనాపు విక్రమ్ కండువాలు కప్పి, వారందరినీ జనసేన పార్టీలోకి సాదరంగా ఆహ్వానం పలికారు. ఈ సందర్భంగా అవనాపు విక్రమ్ మాట్లాడుతూ జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ఆశయాలు, పనితీరు నచ్చి 43వ డివిజన్ వాసులు పార్టీలో చేరడం శుభపరిణామం అన్నారు. రాయిన సత్యవతి ఆధ్వర్యంలో జనసేన పార్టీలో చేరిన వారిలో మహిళలు పెద్ద సంఖ్యలో ఉండడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. వైకాపాలో కీలకంగా వ్యవహరించిన రాయిన సత్యవతి రాజకీయ అనుభవం పార్టీకి ఎంతో ప్రయోజనకరంగా ఉంటుందన్నారు. పదవి ఉన్నా లేకున్నా ప్రజాసేవ పరమావధిగా ఉపముఖ్యమంత్రి వర్యులు, జనసేన అధినేత కొణిదెల పవన్ కళ్యాణ్ పని చేస్తున్నారని అన్నారు. డిప్యూటీ సీఎం గా గ్రామాల అభివృద్ధి ధ్యేయంగా సుమారు 13,000 గ్రామసభలు నిర్వహించి అభివృద్ధి పనులు కొనసాగిస్తున్న ఘనత పవన్ కళ్యాణ్ కి దక్కుతుందన్నారు. ప్రతికూల వాతావరణ పరిస్థితుల్లో మారుమూల గిరిశిఖర గిరిజన ప్రాంతాల్లో పర్యటించి, ప్రజా సమస్యలు తెలుసుకున్న ప్రజా నాయకులు పవన్ కళ్యాణ్ అని అన్నారు. పవన్ కళ్యాణ్ ఆశయాల బాటలో ప్రజా సంక్షేమం, అభివృద్ధి ధ్యేయంగా జనసైనికులు, వీర మహిళలు పని చేయాలని పిలుపునిచ్చారు. జనసేన పార్టీ వైపు దేశం మొత్తం ఆసక్తిగా చూస్తోందని, జనసేన పార్టీ బలోపేతమే ధ్యేయంగా ముందుకు సాగాలన్నారు. కూటమి పార్టీలతో స్నేహ పూర్వకంగా మెలుగుతూ, ప్రజల సమస్యలు పరిష్కరిస్తూ ముందుకు సాగుదాం అన్నారు. ప్రతిపక్షాలు చేస్తున్న దుష్ప్రచారాలను తిప్పికొట్టి, ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలని దిశానిర్దేశం చేశారు. జనసైనికులకు, వీర మహిళలకు ఏ విధమైన సమస్యలు ఎదురైనా తాము అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. జనసేన పార్టీలో చేరిన రాయిన సత్యవతి మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ సిద్ధాంతాలు, పనితీరు, స్థానికంగా అవనాపు విక్రమ్ నాయకత్వ లక్షణాలు, వ్యవహార శైలి నచ్చి జనసేన పార్టీలో చేరామన్నారు. జనసేన పార్టీ బలోపేతానికి తమ వంతు కృషి చేస్తామన్నారు. అవనాపు విక్రమ్ నాయకత్వంలో 43వ డివిజన్లో జనసేన జెండాను ఇంటింటా ఎగురవేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయుకులు పతివాడ చంద్రశేఖర్(చిన్ని),పత్తిగిల్లి వెంకటరావు,ఎం.ఉమా మల్లిఖార్జున రావు, శివ,ఆనంద్,షేక్ మారేష్,గౌరీ శంకర్,మండల లోకేష్, ఎన్నింటి నరసింగరావు, విజయ్, నేరుడిబిల్లి చిన్నారావు, ముని లక్ష్మణ, కె.సతీష్, తారాకేష్, ఆదిలక్ష్మి, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రశాంతంగా ముగిసిన ఇంటర్ ప్రాక్టికల్ పరీక్షలు

**పార్వతీపురం, ఫిబ్రవరి 19, మేజర్ న్యూస్ :**



జిల్లాలో ఇంటర్మీడియట్ పబ్లిక్ ప్రాక్టికల్ పరీక్షలు ప్రశాంతంగా ముగిసాయని పార్వతీపురం మన్యం జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారిని డి. మంజులవీణ తెలిపారు. ఈ మేరకు బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు. విద్యార్థులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రాక్టికల్ పరీక్షలకు హాజరయ్యారని అన్నారు. ఇంటర్ ప్రాక్టికల్ పరీక్షలు వివిధ కేంద్రాల్లో నిర్వహించామని, అన్ని కేంద్రాల్లోనూ సీసీ కెమెరాల పర్యవేక్షణలో ఇంటర్ ప్రయోగ పరీక్షలు విజయవంతంగా జరిగాయని ఆమె వెల్లడించారు. వొకేషనల్ విభాగంలో 40 సెంటర్లలో ఫిబ్రవరి 5వ తేది నుండి 19వ తేది వరకు మూడు స్పెల్ లలో, జనరల్ విభాగంలో 37 సెంటర్లలో 10వ తేది నుండి 19వ తేది వరకు రెండు స్పెల్ లలో జరిగాయని ఆ ప్రకటనలో తెలిపారు. ఇంటర్ ప్రాక్టికల్ పరీక్షలకు హాజరైన విద్యార్థుల సంఖ్య – వృక్షశాస్త్రం పరీక్షకు 1808, జంతుశాస్త్రం పరీక్షకు 1808, భౌతిక శాస్త్రం పరీక్షకు 4217, రసాయన శాస్త్రం పరీక్షకు 4217 మంది విద్యార్థులు హాజరయ్యారని, వొకేషనల్ విద్యార్థుల ప్రాక్టికల్ పరీక్షకు హాజరైన సంఖ్య మొదటి సంవత్సరం 2881, రెండవ సంవత్సరం 3045 మంది విద్యార్థులు హాజరయ్యారని తెలిపారు. ఇంటర్ ప్రాక్టికల్ పరీక్షల ఫలితాలు త్వరలో విడుదల కానున్నాయని, మరింత సమాచారం కోసం కళాశాల యాజమాన్యాన్ని సంప్రదించాలన్నారు.

# జరజాపుపేటలో నేటి నుంచి ఆరిపాక బ్రహ్మానందం స్మారక నాటక పోటీలు

## -ఉభయ తెలుగు రాష్ట్రాల నుంచి ఆరు నాటిక బృందాలు రాక



**నెల్లిమర్ల, ఫిబ్రవరి 19, మేజర్ న్యూస్:** కళలకు కాణాచి, కళాకారుల గ్రామం నెల్లిమర్ల నగరపంచాయితీ పరిధి జరజాపుపేటలో ఈనెల 20 నుంచి మూడు రోజుల పాటు ఆరిపాక బ్రహ్మానందం స్మారక ఉభయ తెలుగు రాష్ట్రాల స్థాయి నాటక పోటీలు నిర్వహించనున్నారు. ప్రముఖ నటుడు, కందుకూరి వీరేశలింగం అవార్డు గ్రహీత, ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత స్వర్గీయ ఆరిపాక బ్రహ్మానందం మాస్టార్ పేరిట ఈనాటక పోటీలను ఆయన కుటుంబీకులు, గ్రామస్తులు నిర్వహిస్తున్నారు. ఈ పోటీలను గురువారం సాయంత్రం 6 గంటలకు ఎమ్మెల్యే లోకం నాగమాధవి, ఏపీ మార్కెఫెడ్ చైర్మన్ కర్రోతు బంగార్రాజు ముఖ్య అతిథులుగా హాజరై లాంచనంగా ప్రారంభించనున్నారు. సభ అనంతరం నాటిక ప్రదర్శన ప్రారంభం కానుంది. తొలి రోజు గురువారం హైదరాబాద్ కలాంజలి కళాకారులు ' రైతే రాజు' నాటికను తర్వాత కాకినాడ శ్రీసాయి కార్తీక్ క్రియేషన్స్ కళాకారులు 'ఎడారిలో వాన చినుకు' నాటికను ప్రదర్శిస్తారు. రెండో రోజు శుక్రవారం సాయంత్రం 6 గంటలకు సభా కార్యక్రమానికి లోక్ సత్తా రాష్ట్ర అధ్యక్షుడు, జిల్లా పౌర వేదిక అధ్యక్షుడు బీశెట్టి బాబ్జి , ఆంధ్ర యూనివర్శిటీ థియేటర్ ఆర్ట్స్ విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ వేమలి త్రినాధరావు అతిధులుగా హాజరు కానున్నారు. రెండో రోజు 7 గంటలకు శ్రీకాకుళం జిల్లా బొరివంకకు చెందిన శార్వాణి గ్రామీణ గిరిజన సాంస్కృతిక సేవా సంఘం కళారారులు 'కొత్త పరిమళం' నాటికను, తర్వాత విజయనగరానికి చెందిన సౌజన్య కళా ప్రవంతి (ఉత్తరాంధ్ర) కళాకారులు దేవరాగం నాటి ప్రదర్శించమన్నారు. మూడో రోజు శనివారం సాయంత్రం 6. గంటలకు సభ కార్యక్రమానికి ఎమ్మెల్సీ డాక్టర్ పివివి సూర్యనారాయణరాజు (సురేష్ బాబు), మాజీ ఎమ్మెల్యే బడుకొండ అప్పలనాయుడు అతిధులుగా హాజరు కానున్నారు. 7 గంటలకు కరీంనగర్ కు చెందిన చైతన్య కళాభారతి కళాకారులు 'చీకటి పువ్వు నాటికను, తర్వాత విశాఖపట్నానికి చెందిన తెలుగు కళాసమితి కళాకారులు 'నిశ్శబ్దమా నీ ఖరీదెంత 'నాటికను ప్రదర్శించమన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా రెండో రోజు అతిధుల చేతుల మీదుగా జరజాపు పేటకు చెందిన సినియర్ కళాకారులను సత్కరించనున్నట్లు పోటీల నిర్వాహక కమిటీ ప్రతినిధులు తెలిపారు. నాటక పోటీల విజేతలకు వరుసగా రూ. 8వేలు, రూ.6వేలు, రూ.4 వేలు నగదు బహుమతులతో పాటు షీల్డ్ లను అందజేయనున్నట్లు చెప్పారు. ఉత్తమ నటులకు వ్యక్తిగత బహుమతులతోపాటు నగదు పురస్కారాలు అందించనున్నట్లు తెలిపారు. ఈ నాటక పోటీలకు కళాకారులు కళాభిమానులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు.

# డబుల్ ఇంజన్ సర్కార్ పై పెదవి విరుపు.

## -పార్వతీపురం మన్యం జిల్లా కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్ అడ్డాకుల చిన్నారావు.



**గుమ్మలక్ష్మీపురం, ఫిబ్రవరి 19, (మేజర్ న్యూస్).** బిజెపి తెలుగుదేశం పార్టీ జనసేన పార్టీల ముసుగులో ప్రజలను ఏమార్చి అధికారంలోకి వచ్చిన డబుల్ ఇంజన్ సర్కారు కూటమి ప్రభుత్వం 8 నెలల పాలనలో ప్రజలకు ఏమి లేదని కురుపాం కాంగ్రెస్ పార్టీ జిల్లా కోఆర్డినేటర్ అడ్డాకుల చిన్నారావు ధ్వజమెత్తారు. బుధవారం ఆయన గుమ్మలక్ష్మీపురంలో విలేకరులతో మాట్లాడుతూ, రాష్ట్రంలో డబుల్ ఇంజన్ సర్కారు పాలన వలన రాష్ట్రంలో ఉన్న ప్రజలకు ఒనగోరేదేమీ లేదని అన్నారు. చంద్రబాబు నాయుడు ప్రభుత్వం సూపర్ 6 తో పాటు, ఇచ్చిన హామీలు ఏమీ కూడా నెరవేర్చలేదని అన్నారు. గత వైఎస్ఆర్సిపి ప్రభుత్వాన్ని బూసిగా చూపించి రాష్ట్రంలో పాలనకు ముగ్గు చూపారని అన్నారు. స్వయానా రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ గత వైసిపి ప్రభుత్వం భవిష్యత్తు ఆదాయాలను వాడేయడంతో పాటు మూలధన వ్యయానికి ఖర్చు చేయకపోవడంతో ఆర్థిక వ్యవస్థ రాష్ట్రంలో గాడి తప్పిందని అన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చాక ఉచిత ఇసుక విధానం అమలు చేయడంతో ఆదాయం తగ్గిందని అన్నారు. సంక్షేమం అభివృద్ధి రెండు కళ్ళంటూ చెప్పుకొనే తెలుగుదేశం పార్టీ కూటమి ప్రభుత్వం రాష్ట్రానికి పెద్ద ప్రగతి తీసుకువచ్చిన ఏమీ లేదని అన్నారు. అలాగే అన్నదాత సుఖీభవ, తల్లికి వందనం పథకం, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం, నిరుద్యోగ భృతి వంటి పథకాలను కూడా పక్కన పెట్టేసారని దుయ్యబడ్డారు. త్వరలోనే కూటమి ప్రభుత్వానికి ప్రజలు బోధ చెబుతారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.

# గుమ్మలక్ష్మీపురంలో జర్నలిస్టులు ధర్నా.





**గుమ్మలక్ష్మీపురం, ఫిబ్రవరి 19, (మేజర్ న్యూస్).** పార్వతీపురం మన్యం జిల్లా లోని మక్కువ మండలం ప్రజాశక్తి విలేఖరి రామారావు పై టిడిపి మండల అధ్యక్షుడు వేణుగోపాల్ నాయుడు దాడి కి నిరసనగా గుమ్మలక్ష్మీపురం తాసిల్దార్ కార్యాలయం వద్ద ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ఏజెన్సీ ప్రెస్ క్లబ్ జర్నలిస్టులు బుధవారం ధర్నా నిర్వహించారు.ప్రజాశక్తి విలేఖరి పై దాడి చేసిన వ్యక్తి పై కేసు నమోదుచేసి చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఇటువంటి సంఘటనలతో విలేకరులకు భద్రత లేకుండా పోతుందని అన్నారు. జర్నలిస్టుపై దాడి చేయడం అంటే పత్రికా స్వేచ్ఛను హరించినట్టేనని పేర్కొన్నారు. అనంతరం మండల డిప్యూటీ తాసిల్దార్ ఎన్.శేఖర్ కు వినతి ప్రత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏజెన్సీ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు సరిపల్లి శ్రీనివాసరావు, కార్యదర్శి బేతా కుమారస్వామి, ఏజెన్సీ ప్రెస్ క్లబ్ సభ్యులు తూలుగు రవికుమార్, వి. అప్పలనాయుడు, జి. పెంటయ్య, ఎస్.శ్రీనివాసరావు, పి.ప్రేమానంద్,మద్ది నాని, కిషోర్ కుమార్, కే.వెంకట్రావు, ప్రకాష్, పండ రవికుమార్, ఏ ఎస్ ఎం రాజు, తదితర సభ్యులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ రీత్యా త్రాగునీటి సమస్యలు తెలపండి ఎంపీపీ పైలరాజు



**రావికమతం ఫిబ్రవరి 19 మేజర్ న్యూస్:** ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున కేవలం త్రాగునీరు, విద్యుత్ సమస్యలు మాత్రమే తెలియజేయాలని ఎంపీపీ పైల రాజు కోరారు. మనం బడ్జెట్ కార్యాలయంలో ఎంపీపీ పైలా రాజు అధ్యక్షతన బుధవారం మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ కోడ్ కారణంగ త్రాగునీరు, విద్యుత్ శాఖలకు సంబంధించిన సమస్యలను సభ్యులు సభ దృష్టికి తీసుకురావాలని కోరారు. వేసవి దృష్ట్యా మండలంలో త్రాగునీటికి ఎద్దడి లేకుండా రక్షిత మంచినీటి పథకాలు,బోర్వెల్స్ కు సంబంధించిన మరమ్మత్తులు ఎప్పటికప్పుడు చేయించాలని ఆయన కోరారు. రక్షిత మంచినీటి పథకాలకు విద్యుత్ సరఫరా కు అవాంతరం లేకుండా విద్యుత్ శాఖ అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని కోరరు. అనంతరం సభ వాయిదా పడింది. ఈ కార్యక్రమంలో ఎండిఓ కే వెంకన్న బాబు, సూపర్నెంట్ స్వామి తదితరులు పాల్గొన్నారు.

# బియ్యం అక్రమ రవాణాకు బ్రేక్.

## -స్థానికంగా ఎక్కడికక్కడ నిల్వలు.

## -ఆందోళన చెందుతున్న పిడిఎస్ స్మగ్లర్లు



**పార్వతిపురం రూరల్ ఫిబ్రవరి 18 (మేజర్ న్యూస్):** అధికారుల దాడులు ఎక్కడికక్కడ పోలీసుల వాహనాల తనిఖీలు అందుతున్న సమాచారం మేరకు మెరుపు దాడి చేసి బియ్యం తరలిస్తున్న వాహనాలను స్వాధీనం చేసుకుని వాటిపైన కేసులు బనాయించడంతో పిడిఎఫ్ బియ్యం అక్రమ రవాణా వ్యాపారానికి బ్రేకులు పడినట్లు తెలుస్తుంది. రాష్ట్ర ప్రభుత్వ స్పష్టమైన ఆదేశాలు ఉన్నతాధికారుల సూచనలతో క్షేత్రస్థాయి అధికారులు అప్రమత్తమై ఎక్కడికి ఎక్కడ కోటా బియ్యం అక్రమ రవాణాను నియంత్రించారు. దీంతో పిడిఎస్ స్మగ్లర్ల ఆటలకు చెక్ పడింది. పోలీస్ శాఖ తో పాటు విజిలెన్స్ అధికారులు సమన్వయంతో కుమ్మర దాడులు విస్తృతంగా నిర్వహించి సమాచారం మేరకు ఎక్కడికక్కడ సోదరులు జరిపి ఇతర ప్రాంతాల నుంచి ఒరిస్సా తరలిపోతున్న పిడిఎస్ బియ్యాన్ని స్వాధీనం చేసుకొని అనేక కేసులు బనాయించిన సంగతి తెలిసిందే అంతటి ఆగిపోకుండా బియ్యం తరలింపుకు ఉపయోగిస్తున్న వాహనాలను స్వాధీనం చేసుకొని వాటికి సూత్రధారులుగా ఉన్న వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేశారు. ఒకసారిగా పోలీస్ తో పాటు విజిలెన్స్ అధికారులు ఈ అక్రమ రవాణా పై దృష్టి సారించి పరిస్థితులను కఠిన తరం చేయడంతో ఏం చేయాలో తెలియక స్మగ్లర్లు వెనకడిగేశారు. అయితే ఒరిస్సా రాష్ట్రానికి తరలించడం బ్రేక్ పడినప్పటికీ ,క్షేత్రస్థాయిలో మాత్రం కార్డుదారుల నుంచి బియ్యం కొనుగోలు మాత్రం ఆగలేదని చెప్పాలి. ఎక్కడికి అక్కడ కార్డుదారుల నుంచి స్థానిక బియ్యం వ్యాపారులు కొనుగోలు చేసి గోప్యంగా నిల్వ చేస్తున్నట్లు విశ్వసినీయ సమాచారం. ప్రత్యేక వాహనాలతో ఒరిస్సా తరలించి లక్షలు సంపాదిస్తున్న పిడిఎస్ బియ్యం స్మగ్లర్లు పోలీసుల దాడుల్లో చేసేదేమీ లేక వ్యాపారాన్ని ఆపుకోలేక అడకతిర్లో పోక చెక్కల మారింది. స్థానికంగా కార్డారి నుంచి ప్రతినెల కొనుగోలు చేసి బియ్యం ఒక ధర ప్రస్తుత మార్కెట్లో గన్నియంగా పడిపోయిందని చెప్పాలి .ఎగువ ప్రాంతానికి తరలింపులు తగ్గడంతో పాటు లబ్ధిదారుల నుంచి కొనుగోలు కూడా తగ్గాయి .అయితే అధికారుల దాడులు నామమాత్రంగా ఉంటాయన్న ఒకే ఒక్క అనుమానంతో వ్యాపారమైతే ఎవరు ఆపలేదని చెప్పాలి . ప్రతినెల కార్డుదారుల నుంచి బియ్యాన్ని కొనుగోలు చేసుకుని సొంత ఇళ్లలో నిల్వ ఉంచుతున్నారు. ఇదిలా ఉంటే మరి కొందరైతే వ్యక్తిగత వాహనాలతో సమయం చూసుకొని మోపెళ్ళ సహాయంతో ఒరిస్సా తరలిస్తున్నారు. ఏదేమైనా అధికారుల సమన్వయ దాడులతో పిడిఎస్ బియ్యం అక్రమ రవాణాకు ఒక విధంగా నియంత్రించారనే చెప్పాలి .ఇదే స్ఫూర్తితో రాష్ట్ర ప్రభుత్వం ముందుకెళ్తే రానున్న రోజుల్లో పూర్తిగా పిడిఎఫ్ అక్రమ రవాణాను అడ్డుకట్ట వేయవచ్చని మేధావులు అంటున్నారు. దీనిపై స్థానిక సి ఎస్ డి టి రాజేంద్ర వివరణ కోరగా అందిన సమాచారం మేరకు దాడులు చేసి కేసులు నమోదు చేస్తున్నామని స్వాధీనం చేసుకున్న బియ్యాన్ని ఉన్నతాధికారి ఆదేశాల మేరకు భద్రపరుస్తున్నామని తెలిపారు. ఇంకా స్థానికంగా ఎవరైనా బియ్యం అక్రమ నిల్వ చేసిన తమ దృష్టికి తీసుకురావాలని కోరారు. ప్రజల సహకరిస్తే ప్రతి ఒక్క అక్రమ రవాణాను అడ్డుకట్ట వేయగలమని ఈ సందర్భంగా ఆశాభావం వ్యక్తం చేశారు.

# డిఐఇఓ కు ఆచార్య దేవోభవ అవార్డు

**పార్వతీపురం, ఫిబ్రవరి 19, మేజర్ న్యూస్ :** జిల్లా ఇంటర్మీడియట్ విద్యా శాఖ అధికారి డి మంజుల వీణ కు



ఆచార్య దేవోభవ అవార్డు లభించింది. గణిత శాస్త్ర అధ్యాపకులుగా, ఉమ్మడి జిల్లాల ఆర్ ఐ ఓ గా, పార్వతీపురం జిల్లా ఇంటర్మీడియట్ విద్యా శాఖ అధికారి గా అందించిన సేవలకు గాను ప్రియదర్శిని సోషల్ వెల్ఫేర్ ఆర్గనైజేషన్ , 2025 సంవత్సరానికి ఈ అవార్డును అందించారు. 1998 సంవత్సరంలో రాష్ట్ర సర్వీస్ కమిషన్ ద్వారా గణితశాస్త్ర అధ్యాపకులుగా ఎంపికై శ్రీకాకుళం జిల్లా మందస ప్రభుత్వ జూనియర్ కళాశాల లో సర్వీస్ లో చేరారు. వివిధ ప్రాంతాల్లో 10 సంవత్సరాల పాటు గణితశాస్త్ర అధ్యాపకులుగా, 17 సంవత్సరాలు వివిధ కళాశాలల ప్రధాన ఆచార్యులుగా, ఉమ్మడి జిల్లాల ఆర్ ఐ ఓ గా, పార్వతీపురం జిల్లా ఇంటర్మీడియట్ విద్యా శాఖ అధికారి గా సేవలను అందించారు. ప్రస్తుతం మక్కువ ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రధాన ఆచార్యులుగా పనిచేస్తూ, జిల్లా ఇంటర్మీడియట్ విద్యా శాఖ అధికారి గా సేవలను అందిస్తున్నారు. ప్రవేశాలు, విద్యా ప్రమాణాలు, పబ్లిక్ పరీక్షలు నిర్వహణ పరంగా, ఫలితాల సాధనలోను జిల్లాను ముందుంచడంలో అవార్డును అందించారని మంజుల వీణ తెలిపారు. జిల్లా కలెక్టర్ ఏ శ్యామ్ ప్రసాద్ అవార్డు రావడం పట్ల మంజుల వీణ ను అభినందించారు. ఉత్తమ సేవలు అందించాలని అన్నారు.

# మండల కేంద్రంలో పోస్టల్ పథకాలపై అవగాహన

## -సబ్ పోస్టుమాస్టర్ నడిమింటి ఆదినారాయణ వెల్లడి

## -జనంలోకి మనం కార్య క్రమంలో భాగంగా పథకాలపై విస్తృత ప్రచారం -తపాలా సేవలు వినియోగించు కోవాలి... సబ్ పోస్ట్ మాస్టర్ ఆదినారాయణ



**గరుగుబిల్లి, ఫిబ్రవరి19, మేజర్ న్యూస్:** తపాలా శాఖ అమలు చేస్తున్న పలు పథకాలపై విస్తృత ప్రచారం చేయడం జరుగుతుందని మండల కేంద్రం తపాలా శాఖ సబ్ పోస్ట్ మాస్టర్ నడిమింటి ఆది నారాయణ అన్నారు. మండల కేంద్రంలోని పలు ప్రభుత్వ కార్యా లయాల్లో తపాల శాఖ ద్వారా అమలు చేస్తున్న పథకాల గురించి తెలియజేశారు. ఈసందర్భంగా సబ్ పోస్ట్ మాస్టర్ ఆదినారాయణ మాట్లా డుతూ పోస్టల్ శాఖ ఆధ్వర్యంలో "జననంలోకి మనం" కార్యక్రమంలో భాగముగా పోస్టల్ శాఖ ద్వారా అమలు చేస్తున్న పథకాల గురించి విస్తృత ప్రసారము నిర్వహిస్తున్నా మన్నారు.పోస్టల్ శాఖ ద్వారా ప్రజల కు అనేక సేవలు అందిస్తున్నామన్నా రు. తక్కువ ఖర్చుతో ఇన్సూరెన్స్ పాలసీలు అందిస్తున్నట్లు చెప్పారు. ప్రజల భాగస్వామ్యంతో పోస్టల్ సేవలను మరింత విస్తృతం చేస్తా మన్నారు. సుకన్య సమృద్ధి యోజన, సేవింగ్ బ్యాంక్ అకౌంట్లు, సీనియర్ సిటిజన్ స్కీ%శీ%, తదితర పథకాలను వినియోగించుకోవాలని కోరారు. తపాల శాఖను ఆదరించి ప్రైవేటు సంస్థలను ఆశ్రయించవద్దని కోరారు. తపాలా సేవలను ప్రజలు సద్వి నియోగం చేసుకునేలా తమ వంతు కృషి చేస్తామన్నారు.ఈకార్యక్రమం లో పోస్టల్ సిబ్బంది గె%శీ%బలి ఈశ్వర రావు, ఎన్ మురళీ మోహన్, డి హరీష్, బి అనిత, ఏ చితల్లి, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు నోట్ బుక్స్ అందజేసిన డీఈవో తిరుపతినాయుడు

## -స్వగ్రామంపై వున్న మమకారం చాటుకున్న డాక్టర్ తిరుపతి నాయుడు -పాఠశాల విద్యార్థులకు నోట్ బుక్స్ పెన్నులు అందజేసిన డీఈవో తిరుపతినాయుడు -విద్యార్థులు చక్కగా చదువుకుని పాఠశాలకు మంచి పేరు తీసుకు రావాలి



**గరుగుబిల్లి,ఫిబ్రవరి 19,మేజర్ న్యూస్:** పార్వతీపురం మన్యం జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ నల్ల తిరుపతినాయుడు స్వగ్రామముపై తనకు వున్న మమకారమును చాటుకున్నారు.ఈమేరకు బుధ వారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జ్ఞాన జ్యోతి శిక్షణా కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం గరుగుబిల్లి, హిక్కింవలస, మండల పరిషత్ ప్రాథమిక ఉన్నత పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు నోట్ పుస్తకాలు, పెన్నులను, అందజేసి గ్రామంపై తనకు ఉన్న మమకార మును చాటుకున్నారు. అనంతరం జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ తిరుపతినాయుడు మాట్లాడుతూ విద్యార్థులు చక్కగా చదువుకుని ఇటు పాఠశాలకు అటు గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని కోరా రు.ఈకార్యక్రమంలో మండల విద్యా శాఖ అధికారి దత్తి అప్పలనాయు డు, ఉపాధ్యాయులు బొత్స రవికుమార్, గొల్లు చంద్రశేఖరరావు, కొట్నాన మురళీమోహన్, బర్ల మాలతి, బోను శివకృష్ణ, ఎం ఆర్ సి కార్యాలయం సిబ్బంది వాకాడ శారద, తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు భద్రతపై వాహనదారులకు అవగాహన ఉండాలి

**నెల్లిమర్ల, ఫిబ్రవరి 19, మేజర్ న్యూస్:** రోడ్డు భద్రతపై వాహనదారులకు అవగాహన ఉండాలని ఎస్ఐ బి గణేష్ చెప్పారు. నెల్లిమర్ల నగరపంచాయతీ పరిధి రామతీర్థం జంక్షన్ లో రోడ్డు భద్రతపై అవగాహన ప్లెక్సీలను గురువారం ఏర్పాటు చేశారు. వాహనదారులు విధిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని సూచించారు. అతివేగం ప్రమాదకరమని చెప్పారు. ఈ ప్లెక్సీలను ప్రధాన కూడళ్లలో ఏర్పాటు చేస్తున్నామని ఎస్ఐ తెలిపారు. కార్యక్రమంలో ఎఎస్ఐ మూర్తి, పిసి సురేష్ పాల్గొన్నారు.



## శిక్షణలో నేర్చుకున్న అంశాలను అవగాహన చేసుకోవాలి

**-జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ నల్ల తిరుపతినాయుడు వెల్లడి -జ్ఞాన జ్యోతి శిక్షణను అంగన్వాడీలు సద్వినియోగం చేసుకోవాలి -మండల విద్యాశాఖ అధికారి దత్తి అప్పలనాయుడు -పాల్గొన్న హైస్కూల్ హెచ్ఎం ఎస్ ఎల్ పాత్రుడు,ఎంఈఓ 2 కె కొండల రావు, ఐసిడిఎస్ సూపర్వైజర్ రౌతు లక్ష్మి..**



**గరుగుబిల్లి, ఫిబ్రవరి 19, మేజర్ న్యూస్:**

జ్ఞాన జ్యోతి శిక్షణలో నేర్చు కున్న అంశాలను అంగన్వాడీ వర్కర్లు అవగాహన చేసుకోవాలని పార్వతీపురం మన్యం జిల్లా విద్యా శాఖ అధికారి డాక్టర్ నల్ల తిరుపతి నాయుడు అన్నారు. మండల కేంద్రం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో జాతీయ విద్యా విధానం 2020 లో భాగంగా అంగన్వాడి వర్కర్లకు నిర్వహిస్తున్న జ్ఞానజ్యోతి శిక్షణ కార్యక్రమంలో బుధవారం పాల్గొన్న జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ తిరుపతినాయుడు మాట్లాడారు. ఈసందర్భంగా శిక్షణలో నేర్చు కుంటున్న అంశాల గురించి పలు వురు అంగన్వాడి వర్కర్లను అడిగి తెలుసుకున్నారు.అనంతరం డీఈవో డాక్టర్ తిరుపతినాయుడు మాట్లా డుతూ జాతీయ విద్యా విధానం 2020లో భాగంగా బాల్య సంరక్షణ విద్యకు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈశిక్షణా కార్యక్రమం ద్వారా అంగన్వాడీ వర్కర్ల సామర్థ్యాన్ని పెంచడమే లక్ష్యమన్నారు. అదేవిధంగా మూడు నుంచి 8 సంవత్సరాల వయస్సు లోపు పిల్లల యొక్క శారీరక మాన సిక మేధోభివృద్ధికి కృషిలో భాగంగా ఈ శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని వెల్లడించారు. మండల విద్యాశాఖ అధికారి దత్తి అప్పల నాయుడు, స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యా యులు ఎస్ ఎల్ పాత్రుడులు మాట్లా డుతూ శిక్షణా కార్యక్రమమును సద్వినియోగం చేసుకోవాలని కోరా రు. ఈకార్యక్రమంలో మండల విద్యా శాఖ అధికారి 2 కె కొండలరావు, ఐసిడిఎస్ సూపర్వైజర్ రౌతు లక్ష్మి, డి ఆర్ పి లు పి వెంకటనాయుడు, వి ధను%శీ%జయనాయుడు, కె సింహా చలం, కల్లూరి రవీంద్ర, సి.ఆర్.పి బోను రామకృష్ణ, తదితరులు పాల్గొ న్నారు.

## పలు గ్రామాల్లో సోప్ పిట్ లు నిర్మాణాలు ప్రారంభం

**-ఉపాధి నిధులతో సోప్ పిట్ లు నిర్మాణం -గ్రామాల్లో సోప్ ఫిట్ లక్ష్యాలను అధిగమించాలి -ఉపాధి ఏపీవో మండల గౌరీనాథ్ వెల్లడి -గొట్టివలసలో ఎఫ్ ఏ నల్ల సూర్య నారాయణ ఆధ్వర్యంలో నిర్మాణ పనులు**

**గరుగుబిల్లి ,ఫిబ్రవరి19,మేజర్ న్యూస్:**



పల్లె పండుగ కార్యక్రమంలో భాగంగా ఆయా గ్రామ పంచాయతీ ల్లో మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధులతో చేపట్టనున్న సోప్ పిట్ ల నిర్మాణం పనులు ప్రారంభమయ్యాయి. అదేవిధంగా వర్షం నీరు భూములోకి ఇంకించే ఇంకుడు గుంతలు నిర్మా ణం పనులు ఉపాధి హామీ పథకం అధికారులు మంజూరు చేశారు. ఈమేరకు గ్రామపంచాయతీలు వారిగా సోప్ పిట్ ల నిర్మాణాలకు సంబంధించి ఉపాధి హామీ పథకం క్షేత్ర సహాయకులకు లక్ష్యాలను నిర్దేశించడం జరిగిందని మండల ఉపాధి హామీ పథకం ఏపీఓ మండల గౌరీనాథ్ వెల్లడించారు. ఆయా గ్రామ పంచాయతీల్లో ప్రస్తుతం ప్రారంభ మైన సోప్ ఫిట్ లు నిర్మాణాలు వేగవంతం చేయాలని ఇప్పటికే క్షేత్ర సహాయకులకు తెలియజేశామ న్నారు. గొట్టివలస గ్రామంలో క్షేత్ర సహాయకులు నల్ల సూర్యనారా యణ ఆధ్వర్యంలో సోప్ పిట్ లు నిర్మాణాలు జరుగుతున్నాయి. గ్రామ పంచాయతీలో ఉన్నతాధికారుల నిర్దేశించిన సమయంలోగా సోప్ పిట్ ల నిర్మాణాలను పూర్తి చేయనున్నా మని ఎఫ్ఏ సూర్యనారాయణ పేర్కొ న్నారు.

## చెత్త నుండి సంపద తయారీ పై ఒకరోజు శిక్షణ తరగతులకు స్వచ్ఛభారత్ కోఆర్డినేటర్ నాగలక్ష్మి ప్రారంభించారు

**గొలుగొండ మండలం ఫిబ్రవరి 19 మేజర్ న్యూస్**




గొలుగొండ మండలంలో జోగంపేట పంచాయితీలోఉన్న చెత్తనుండి సంపద కేంద్రం వద్ద బుధవారం ఒక్కరోజు పంచాయతీ విస్తరణ అధికారులకు పంచాయితీ కార్యదర్శులకు, క్లాప్ మిత్రాలకు చెత్త నుండి సంపద ఎలా తయారు చేయాలో శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధులుగా స్వచ్ఛ బారత్ జిల్లా కోఆర్డినేటర్ నాగలక్ష్మి, పంచాయతీ జిల్లా అధికారిణి ఆర్. శిరీషా రాణి హాజరయ్యారు. ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రభుత్వం చేపట్టిన ఈకార్యక్రమంలో అధికారుల తో కలెక్టర్ ఆదేశాలతో ఎంతో ప్రతిష్టాత్మ కంగా ప్రభుత్వం చేపట్టిన స్వచ్ఛభారత్ అనగా చెత్త నుండి సంపద తయారు చేయు విధానం గురించి స్వచ్ఛభారత్ జిల్లాకోఆర్డినేటర్ నాగలక్ష్మి వివరించారు ఈ కార్యక్రమంలో పంచాయతీ జిల్లా అధికారిని ఆర్ శిరీష రాణిఎంపీడీఓ మేరీ ర్జో డి ఎల్ పి ఓ ఎస్ ఎస్ ఎస్ మూర్తి ఈవో పీఆర్డి శ్రీనివాస్ మరియు 13 మండలాల పంచాయితీ విస్తరణ అధికారులు పంచాయతీ కార్యదర్శులు క్రాఫ్ట్ మిత్రాలకు పాల్గొని ఉన్నారు

# ఉచిత వైద్య శిబిరానికి అనూహ్య స్పందన

**-250 మంది గిరిజన రోగులుకు వైద్య సేవలు, -సామాజిక కార్యక్రమాలుతో ప్రజలతో సత్సంబంధాలు మెరుగు - సాలూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ జి. రామకృష్ణ,**









**పాచిపెంట, ఫిబ్రవరి 19, మేజర్ న్యూస్:**

సుదూర ప్రాంతాలలో ఎత్తయిన కొండలు పై జీవనం గడుపుతున్న గిరిజన ప్రజలకు పోలీసులు అందించిన ఉచిత వైద్య సేవలు వి జ య ్ ం వ ం త ్ ం గా ముగుసాయి.బుధవారం పాచిపెంట ఎస్ ఐ వెంకట సురేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి ప్రజల వద్ద నడి అనూహ్య స్పందన లభించింది. దూర ప్రాంతాల నుంచి గిరిజన రోగులు హాజరై రకరకాల వ్యాధులకు వైద్యం చేయించుకున్నారు. శ్రీకాకుళం పట్టణానికి చెందిన జెమ్స్ హాస్పిటల్ యాజమాన్యం సౌజన్యంతో పలు వ్యాదులకు సంబందించిన పలువురు డాక్టర్లు హాజరై వైద్య సేవలు అందించారు.250 మంది కి సేవలు అందించారు.ఇటువంటి మెగా వైద్య శిబిరాలతో పోలీసులు ప్రజలకు చేరువై సత్సంబంధాలు మెరుగుపరుచుకోవడానికి వీలుగా ఉంటుందని, వారిలో మార్పు రావడానికి అవకాశం ఉంటుందని సాలూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ పి రామకృష్ణ ఆశాభావం వ్యక్తం చేశారు. సుదూర ప్రాంతాల నుంచి మెగా వైద్య శిబిరానికి 250 మంది వైద్య సేవ నిమిత్తం హాజరు కావడం గొప్ప విశేషమని పేర్కొన్నారు. గిరిజనులు స్పందన రావడం ఇటువంటివి సామాజిక కార్యక్రమాలకు హాజరై విజయవంతం చేయడం చాలా మంచి విషయమని ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు. పాచిపెంట ఎస్సై వెంకట సురేష సేవలు ప్రశంసనీయమని కొనియాడారు. దూర ప్రాంతాల నుంచి గిరిజన రోగులను వైద్య శిబిరానికి తీసుకురావడం మరల వారిని తిరిగి క్షేమంగా ఇంటికి చేర్చడంతో గిరిజన ప్రజలు సంతృప్తి వ్యక్తం చేశారని పేర్కొన్నారు. పలు రకాల రకాల రోగాలు కు వైద్యం చేయించుకున్న వారిలో కొంతమంది దీర్ఘకాలిక రోగులను శ్రీకాకుళం ఆసుపత్రికి తరలించి మెరుగైన వైద్య సేవలు అందిస్తామని జిమ్స్ హాస్పిటల్ యాజమాన్యం పేర్కొన్నారు. వైద్య శిబిరానికి హాజరైన రోగులకు ఉచితంగా మందులు పంపిణీ చేశారు. పోలీసులు అందించిన సేవలకు రోగులు ఆనందం వ్యక్తం చేశారు.వాలీబాల్ కిట్లు పంపిణీ :- యువతకు ప్రోత్సాహం నింపడానికి పాచిపెంట పోలీసులు వారికి వాలీబాల్ కిట్లు ఈ సందర్భంగా పంపిణీ చేశారు. మండలంలో గరేళ్లవలస, సరాయివలస,చీపురు వలస, వేటగాని వలస, తదితర గ్రామాల యువతకు సీఐ రామకృష్ణ చేతులు మీదుగా వాలీబాల్ కిట్లు అందజేసి త్వరలో సాలూరు రూరల్ ప్రాంతం లో జరగనున్న మెగా వాలీబాల్ టోర్నమెంట్ కు అందరూ శారీరకంగా సిద్ధం కావాలని ఆటలులో మంచి నైపుణ్యాన్ని పెంపొందించి ఆటలలో ప్రతిభ కనబరిచి కప్పు తేవాలని ఆయన ఈ సందర్భంగా యువతకు పిలుపునిచ్చారు. యువతకు ప్రోత్సాహం ఇచ్చి వారి కి వెన్నుదన్నుగా ఉన్న ఎస్సై వెంకట సురేష్ కు పలువురు గిరిజన యువకులు కృతజ్ఞతలు తెలిపారు

## కూటమి ప్రభుత్వం విఫలం సూపర్ సిక్స్ పేరుతో ప్రజలను మోసగించిన కూటమి ప్రభుత్వం

**- వైసిపి మాజీ ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ**



**దుంబ్రిగుడ, ఫిబ్రవరి 19, మేజర్ న్యూస్ :-**

కూటమి ప్రభుత్వం వచ్చి 9 నెలల కాలంలో సీఎం చంద్రబాబు, కూటమి ప్రభుత్వం ప్రజలకు, రైతన్నలకు సూపర్ సిక్స్ అందిస్తామని గొప్పలు చెప్పుకున్న ప్రభుత్వం ప్రజలను మోసగించడమే కూటమి లక్ష్యమని , వైఎస్ఆర్ సీపీ మాజీ ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ అన్నారు. బుధవారం ఆయన మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ఇప్పటివరకు కూడా ఒక్క సమస్య పరిష్కరించలేదని తొమ్మిది నెలల పాలనలో ప్రజలకు ఏం చేశావని ప్రశ్నించారు. రైతన్నలకు ఒక్క మేలు అయిన చేశారా పని ప్రశ్నించారు. వైయస్ జగన్ సీఎం గా ఉన్నప్పుడు రైతులకు ఎంతో మేలు చేశారని, ఇచ్చిన హామీలంతా 100% అమలు చేసిన ఏకైక ముఖ్యమంత్రి జగనేనని గుర్తు చేశారు. రైతు సమస్యలను గాలికి వదిలేసిన ప్రభుత్వం : రైతు సమస్యలను గాలికి వదిలేసిందని, రైతు భరోసా, అమ్మ ఒడి, విద్యాదివేనా నో మంచి పథకాలు పెట్టిన ప్రభుత్వం, కూటమి ప్రభుత్వం వచ్చాక పథకాల అమలు చేయకుండా రెడ్బుక్కు పేరుతో రాక్షస పాలన కొనసాగిస్తుందని ఆయన విమర్శించారు. రానున్న రోజుల్లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మరింత బలోపేతం చేసి జగన్ ను రెండోసారి ముఖ్యమంత్రిని చేయడమే లక్ష్యంగా కార్యకర్తలు పార్టీ నాయకులు పనిచేయాలని కార్యకర్తలకు సూచించారు. అనంతరం జై జగన్ అంటూ భారీ ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర యువజన విభాగం ప్రధాన కార్యదర్శి చెట్టి వినయ్,ముఖ్య నాయకులు సర్పంచులు నాగేశ్వరరావు, భాస్కరరావు, వెంకటరావు, సీనియర్ నాయకులు, సోషల్ మీడియా కన్వీనర్ రంజిత్, పి. అశోక్ కుమార్, బాక సింహాచలం, వైస్ ఎంపీపీ లు ఆనందరావు, రామన్న, ఎంపీటీసీలు చిరంజీవి రామారావు, కిరణ్, జోజి, పెద్ద సంఖ్యలో కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు

## హైందవ ధర్మ వీరుడు చత్రపతి శివాజీ మహారాజ్ భారతీయులందరికీ ఆదర్శప్రాయుడు.

**- తిరుమల పోలి క్లినిక్ డాక్టర్ రామారావు.**

**కే కోటపాడు ఫిబ్రవరి 19 (మేజర్ న్యూస్)**




క్షేత్ర ధర్మానికి అర్థం చెప్పిన హైందవ ధర్మ వీరుడు, హిందూ సామ్రాజ్య నిర్మాత, ప్రతి భారతీయునికి ఆదర్శప్రాయుడు, కోట్లాది భారతీయులకు స్ఫూర్తిదాయకుడు, మరాఠీ ధీరుడు, భారతమాత ముద్దుబిడ్డ చత్రపతి శివాజీ మహారాజ్ ఆశయాలను ప్రతి ఒక్కరు పాటించి, ఆచరించాలని, తిరుమల పోలి క్లినిక్ డాక్టర్ రామారావు అన్నారు. బుధవారం కే కోటపాడు మెయిన్ రోడ్ లో ఉన్న చత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా 395 జయంతి వేడుక నిర్వహించారు. ఈ కార్యక్రమం ఏపీడబ్ల్యూజేఎఫ్ ఆధ్వర్యంలో జరిపారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న డాక్టర్ రామారావు మాట్లాడుతూ, ప్రతి ఒక్కరూ మరాఠీ యోధుడైన చత్రపతి శివాజీ ఆశయాలను పాటించాలని అన్నారు. అనంతరం ఏపీడబ్ల్యూజేఎఫ్ మాడుగుల నియోజకవర్గం అధ్యక్షులు ఎలమంచిలి ధర్మారావు మాట్లాడుతూ హైందవ సమాజ నిర్మాణానికి చత్రపతి శివాజీ ఎంతో మేలు చేశారన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీడబ్ల్యూజేఎఫ్ మాడుగుల నియోజకవర్గం సెక్రటరీ వేగి రామారావు, జాయింట్ సెక్రెటరీ కుబిరెడ్డి సన్నిబాబు , సభ్యులు నాగిరెడ్డి శ్రీనివాసరావు, కొరుపోలు రామకృష్ణ , కుబిరెడ్డి అర్జున, మరియు స్థానిక యువకులు పాల్గొన్నారు.

## విశాఖపట్నం రేంజ్ డీఐజీ గోపినాథ్ జట్టి ఐపిఎస్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం

**-పాల్గొన్న పార్వతీపురం మన్యం జిల్లా ఎస్పీ ఎస్.వి.మాధవ్ రెడ్డి,ఐపిఎస్...**



**పార్వతీపురం, ఫిబ్రవరి 19, మేజర్ న్యూస్ :**

అనకాపల్లి, అల్లూరి సీతారామరాజు జిల్లా, విజయనగరం, శ్రీకాకుళం, పార్వతీపురం మన్యం జిల్లాల ఎస్పీలు ఇతర జిల్లాల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం విశాఖపట్నం రేంజ్ డీఐజీ గోపినాథ్ జట్టి ఐపిఎస్, నిర్వహించారు. సమీక్ష సమావేశంలో పార్వతీపురం మన్యం జిల్లా ఎస్పీ ఎస్.వి.మాధవ్ రెడ్డి,ఐపిఎస్ పాల్గొన్నారు. ఈ సమీక్షలో గంజాయి నియంత్రణ, ప్రజా సమస్యల పరిష్కార వేదిక , ఎన్.బి.డబ్ల్యు అమలు, సైబర్ నేరాలు, మహిళలపై జరుగుతున్న నేరాలు మరియు పోక్సో కేసులు, హేయమైన నేరాలు సంబంధించిన కేసులు పై సమీక్ష నిర్వహించారు. గంజాయి అక్రమ రవాణా కు పాల్పడుతున్న, గంజాయి సేవిస్తున్న వారిని గుర్తించి వారిపై ప్రత్యేక షీట్స్ తయారు చేయాలన్నారు. గంజాయి ఆస్తుల స్వాధీనానికి పీ.డీ యాక్ట్ పెట్టేందుకు వివిధ గంజాయి కేసుల్లో నిందితులుగా ఉన్న కేసుల పురోగతిని విశ్లేషించి, వాటి పరిష్కారాన్ని వేగవంతం చేయడానికి తగిన చర్యలు తీసుకోవాలని డీఐజీ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. హిట్ అండ్ రన్ కేసులలో బాధితులకు పరిహారం అందే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. రోడ్డు భద్రతా నియమాలు సంబంధించి ప్రజలకు అవగాహన కార్యక్రమాలు విస్తృతంగా నిర్వహించాలన్నారు.అలాగే, నేరాల నియంత్రణ, బాధితులకు న్యాయం కల్పించే దిశగా కఠిన చర్యలు తీసుకోవాలని, ముఖ్యంగా మహిళా భద్రతపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. పోక్సో, మహిళలపై జరిగే నేరాలకు సంబంధించి కేసులను త్వరగా విచారణకు తీసుకువెళ్లాలని, బాధితులకు న్యాయం జరిగేలా అన్ని చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.ఈ సమీక్ష సమావేశంలో విశాఖపట్నం రేంజ్ పరిధిలోని 5 జిల్లాల ఎస్పీలు ఎస్.వి.మాధవరెడ్డి, తుహిన్ సిన్హా, వకుల్ జిందాల్, అమిత్ బర్దర్, కె.వి.మహేశ్వర్ రెడ్డి, , ఇతర విశాఖపట్నం రేంజ్ అధికారులు పాల్గొన్నారు.





# డేంజర్ రోడ్.. రోజూ ఏదోక ప్రమాదం..

### -పూల్ బాగ్ గేటు వద్ద నిత్యం ట్రాఫిక్ జాం.. -రోడ్డు ఆక్రమణల్లో దుకాణాలు.. -బెంబేలెత్తుతున్న పూల్ బాగ్ వాసులు





**విజయనగరం బ్యూరో, ఫిబ్రవరి 19, మేజర్ న్యూస్ :**

విజయనగరం – పాలకొండ రోడ్డులో స్థానిక పూల్ బాగ్ కాలనీ గేటు వద్ద నిత్యం ట్రాఫిక్ రద్దీతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ఈ రోడ్డు విస్తరణ లేకపోవడం, రోడ్డు చాలా ఇరుకుగా ఉండడం, ఉన్న కాస్తా రోడ్డును ఆక్రమించి వ్యాపారులు దుకాణాలు పెట్టడం, దుకాణాలకు వచ్చే వాళ్ళు తమ వాహనాలు రోడ్డుపై నిలపడం వంటి అనేక కారణాలతో ప్రేమ సమాజం నుంచి పూల్ బాగ్ గేటు మీదుగా ఏంఆర్ పీజీ కాలేజ్ కూడలి వరకు ట్రాఫిక్ సమస్య ప్రజలను తీవ్ర భయాందోళనకు గురి చేస్తోంది. ఈ రహదారిలో మిమ్స్ మెడికల్ కాలేజ్, అయ్యప్ప నగర్ లో ఏపీ మోడల్ స్కూల్, మహారాజా పీజీ, పాలిట్నికల్, ఫార్మసీ కాలేజీలు ఉన్నాయి. ఈ విద్యా సంస్థలకు వెళ్లే విద్యార్థులు, అటు మిమ్స్ మెడికల్ కాలేజీకి అత్యవసర సేవలకై వెళ్లే రోగులు, ప్రమాద బాధితులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ప్రతీ రోజూ ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 8 గంటల వరకు పూల్ బాగ్ కాలనీ గేటు వద్ద వాహనాల రద్దీ ఎక్కువగా ఉండడంతో అటు ఇటు రోడ్డు దాటడానికి విద్యార్థులు ప్రాణాలు గుప్పిట్లో పెట్టుకొని ప్రతీ రోజూ ప్రయాణం చేస్తున్నారు. ముఖ్యంగా ఈ కూడలి వద్ద చాలా వరకు దుకాణాలు రోడ్డును ఆక్రమించి, తమ వ్యాపారాలు సాగించడమే ఈ సమస్యకు ప్రధాన కారణమని స్థానికులు చెబుతున్నారు. అంతేకాకుండా రోడ్డు పక్కన ఉన్న డ్రైనేజీలు ఆక్రమించి వాటిపై వ్యాపారాలు నిర్వహించడంతో కొనుగోళ్లకి వచ్చే వాళ్ళు కూడా తమ వాహనాలను రోడ్లపై నిలిపివేస్తున్నారు. ఇది ఆర్ అండ్ బి రోడ్డు కావడం వల్ల రహదారి ఆక్రమణలు తొలగించడానికి కార్పొరేషన్ అధికారులు దృష్టి సారించడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. దీన్నే అవకాశంగా తీసుకుని వ్యాపారులు పాలకొండ వైపు వెళ్లే ప్రధాన రహదారిని పూర్తిగా అక్రమించేసారు. దీంతో పూల్ బాగ్ గేటు వద్ద రోడ్డు ఇరుకుగా మారి నెల్లిమర్ల, గరివిడి, చీపురుపల్లి మీదుగా రాజాం, పాలకొండ వైపు వెళ్లే ఆర్టీసీ బస్సులు, భారీ వాహనాలతో ఇక్కడ నిత్యం ట్రాఫిక్ రద్దీ పెరిగిపోయి తరచుగా ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి. పాలకొండ రహదారిను అనుకుని మంగళవీది, పూల్ బాగ్, మారుతీ నగర్, అయ్యప్ప నగర్ తదితర ప్రాంతాలు ఉన్నాయి. ఈ ప్రాంతాలకు రాకపోకలు చేసే ప్రజలు, విద్యార్థులు, వృద్దులు ఈ ప్రధాన రహదారిని దాటడానికి ఇబ్బందులు పడుతున్నారు. ఒక్కోసారి ప్రమాదాల బారిన పడుతున్నారు. ఇక్కడ తరచుగా జరిగే రోడ్డు ప్రమాదాల వల్ల కాళ్ళు చేతులు పోగొట్టుకున్న బాధితులు ఈ ప్రాంతాల్లో చాలా మంది ఉన్నారు. పలుమార్లు జరిగిన రోడ్డు ప్రమాదంలో తమ వారి ప్రాణాలు కోల్పోయిన బాధిత కుటుంబాలు కూడా ఉన్నాయి. దీంతో పూల్ బాగ్ గేటును ఇక్కడి ప్రజలు ' డేంజర్ రోడ్డు ' అని పిలుస్తారు. సంబంధిత పోలీస్, రెవెన్యూ, కార్పొరేషన్, ఆర్ అండ్ బి అధికారులు సమన్వయంతో ఇక్కడి రోడ్డు ఆక్రమణలు తొలగించి, ట్రాఫిక్ నియంత్రణ చర్యలు చేపడితేనే గానీ ఈ సమస్య తీరదని స్థానికులు చెబుతున్నారు. గత కొన్నేళ్లుగా అధికారుల దృష్టికి, స్థానిక ప్రజాప్రతినిధులు దృష్టికి ఈ ట్రాఫిక్ రద్దీను, ఆక్రమణల విషయాన్ని తీసుకు వెళ్ళినా ఇప్పటి వరకు ఎవరూ పట్టించుకోలేదని వారు అవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు ఈ సమస్యను పరిష్కరించి జగబోయే ప్రమాదాలను నియంత్రించాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

# సాదా సీదాగా మండల సమావేశం




**చీపురుపల్లి ఫిబ్రవరి 19 మేజర్ న్యూస్:**

మండల పరిషత్ సర్వసభ్య సమావేశం ఎన్నికల కోడ్ నేపథ్యంలో సాదా సీదాగా ముగిసింది. చీపురుపల్లి మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో ఎంపీడీవో ఐ సురేష్ ఆధ్వర్యంలో మండల పరిషత్ సర్వసభ్య బుధవారం సమావేశాన్ని నిర్వహించారు. ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ అమలు లో ఉన్నందున సమావేశంలో ఎటువంటి సమస్యలను చర్చించకుండా సభ్యుల హాజరు తీసుకొని సమావేశాన్ని ముగిస్తున్నట్టు ఇంచార్జ్ ఎంపీడీవో ఇప్పలవలస సురేష్ తెలిపారు. సమావేశంలో జెడ్పీటీసీ వలిరెడ్డి శిరీష, మండల పరిషత్ ఉపాధ్యక్షురాలు కరిమజ్జి వెంకట రమణమ్మ, పలువురు సర్పంచులు, ఎంపీటీసీలు, అధికారులు పాల్గొన్నారు.

## రేపు 11కె. వి. తాళ్లవలస ఫీడర్, సంగివలస ఫీడర్ పై మెంటెన్స్ పనులు కారణంగా విద్యుత్ అంతరాయం

**తగరపువలస, ఫిబ్రవరి 19, మేజర్ న్యూస్ :**

పోలాకి శ్రీనివాసరావు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, ఆపరేషన్ జోన్ 3,విశాఖపట్నం వారి ఆదేశాల మేరకు ఈ 2 న(శుక్ర వారం) 11కేవి తాళ్లవలస హెడ్ క్వార్టర్ ఫీడర్ మరియు 11కేవీ సంగివలస ఫీడర్ పై మెంటెనెన్స్ వర్క్ మరియు చెట్లు కొమ్మలు తొలగింపు కారణంగా ఉదయం 09.00 గంటల నుండి మధ్యాహ్నం 15.00 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపి వేయబడునని చిట్టివలస ఎ.ఇ. బొట్ట రవి తెలిపారు.రాజుల తాళ్లవలస, తిరుమల కాలేజ్, ఎతపేట, చిన్నిపేట, ఎన్. ఆర్. ఐ.డబల్ రోడ్, అనిట్స్ కాలేజ్,ఎన్. ఆర్. ఐ. హాస్పిటల్, వూళ్ళపేట, సంగివలస, ఎదధాసరిపేట, నమ్మివానిపేట, వాలందపేట, చిల్లపేట, సుఖిబావ కాలనీ చిల్లపేట మరియు సంగివలస, గల ప్రాంతాలకు కు విద్యుత్ సరఫరా లో అంతరాయము కలుగును. కావున విద్యుత్ వినియోగ దారులు మాతో సహకరించవలసిందిగా కోరుచున్నా మని తెలిపారు.

## వైయస్సార్సీపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా పూడి శ్రీహరి.



**కే కోటపాడు ఫిబ్రవరి 19 (మేజర్ న్యూస్)**

వైఎస్సార్సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి (మీడియా) గా పూడి శ్రీహరి నియమితులయ్యారు. విశాఖ జిల్లా నుంచి జర్నలిస్టుగా కెరీర్ ను ప్రారంభించి వై ఎస్ జగన్ రాష్ట్ర ముఖ్యమంత్రిగా వున్న కాలంలో సీపీ ఆర్వోగా శ్రీహరి పని చేశారు. అంతకుముందు సాక్షి చానెల్ ఇన్ పుట్ ఎడిటర్ గా కీలక బాధ్యతల్ని విజయవంతంగా చేపట్టారు. ఇప్పుడు ఆయనకు పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి (మీడియా) గా జగన్ నియమించారు. విధుల పట్ల అంకిత భావంతో పట్టుదలతో పని చేసి వైఎస్సార్ సిపి గత ఎన్నికల్లో విజయంలోనూ, ప్రతిపక్షంగా పని చేయడంలో శ్రీహరి కీలక పాత్ర పోషించారు. ఇప్పుడు వైసీపీ అధినేత జగన్ మోహన్ రెడ్డి పార్టీలో కీలక పాత్ర పోషించిన శ్రీహరిని గుర్తిస్తూ అత్యంత ప్రాధాన్యత కలిగిన పార్టీ ప్రధాన కార్యదర్శి (మీడియా) గా నియమించడం పట్ల వైసీపీ శ్రేణులు హర్షం వ్యక్తం చేస్తున్నాయి.

## భీమిలి శ్రీ నూకాలమ్మ ఉత్సవ కమిటీ - 2025 అధ్యక్ష, కార్యదర్శులు గా అల్లిపిల్లి వేణుబాబు, ఎచ్చెర్ల హరి



**భీమునిపట్నం, ఫిబ్రవరి 19, మేజర్ న్యూస్ :**

భీమిలి గ్రామ దేవత శ్రీ నూకాలమ్మ ఉత్సవ కమిటీ – 2005 నూతన కార్యవర్గం బుధవారం అమ్మవారి గుడి ఆవరణలో అల్లిపిల్లి నరసింగరావు అధ్యక్షతన జరిగాయి. అధ్యక్షులు గా అల్లిపిల్లి వేణు బాబు, ప్రధాన కార్యదర్శి గా ఎచ్చెర్ల హరి, కోశాధికారి గా పిన్నింటి ఎర్రయ్య రెడ్డి, ఆర్గనైజింగ్ సెక్రటరీగా పాసి వినోదకుమార్, కో ఆర్డినేటర్ గా గొరపల్లి సన్యాసి రావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఎన్నిక అధికారిగా మైలపల్లి షణ్ముఖరావు నిర్వహించారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన కమిటీ అధ్యక్షులు అల్లిపిల్లి వేణు బాబు మాట్లాడుతూ శ్రీ నూకాలమ్మ అమ్మవారి మహోత్సవములు 27.3.2005 గురువారం తోల్లెలు, 28.3.2025 శుక్రవారం అనుపు, 29.3.2025 శనివారం పాపమ్మ అమ్మవారి పండగ, 30.3.2025 ఆదివారం ఉగాది మహోత్సవములు పూజారి చౌదరి సత్యరాజ్ నిర్ణయం నిర్ణయించినట్లు తెలిపారు. కమిటీ సభ్యులతోను, ప్రజల సహకారంతో పండుగ ఘనంగా జరుపుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కదిరి జగన్నాథం, కె. ముత్యాల రావు, కంటుభుక్త రామానాయుడు, వాసుపల్లి కొండబాబు, మైలపల్లి లక్ష్మణ రావు, మారోజు గొల్లబాబు,చురకల రమణ, గొలగాని నరేంద్ర కుమార్, 2024 ఉత్సవ కమిటీ అధ్యక్షులు గిడితూరి శ్రీనివాసరావు, ఎ. బాలకృష్ణ, స్వామి, నాగోతి నర్సింగరావు తదితరులు పాల్గొన్నారు.

# జిబిఎస్ సింట్రోమ్‌పై ఆందోళన వద్దు

### -జిజిహెచ్‌లో ప్రత్యేక విభాగం ఏర్పాటు -మందులు, చికిత్స అందుబాటులో ఉన్నాయి -జిల్లా కలెక్టర్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్



**విజయనగరం బ్యూరో, ఫిబ్రవరి 19, మేజర్ న్యూస్ :**

గులియన్ బారి సింద్రోం (జిబిఎస్) వ్యాధి పట్ల ఆందోళన చెందాల్సిన అవసరం లేదని జిల్లా కలెక్టర్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ అన్నారు. ఈ నాడి సంబంధిత వ్యాధి కొత్తది కాదని, అరుదుగా మాత్రమే కొందరిలో కనిపిస్తుందని చెప్పారు. వైరల్ ఇన్ఫెక్షన్, బ్యాక్టీరియల్ ఇన్ఫెక్షన్ వచ్చి తగ్గిన తరువాత వచ్చే ఈ వ్యాధిని ఎదుర్కొనడానికి జిల్లా యంత్రాంగం సిద్దంగా ఉందని అన్నారు. జిబిఎస్ సింద్రోం వ్యాప్తి, కారణాలు, నిరోదానికి తీసుకోవాల్సిన చర్యలపై తమ ఛాంబర్‌లో సంబంధిత అధికారులతో బుధవారం జిల్లా కలెక్టర్ తమ ఛాంబర్‌లో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు.ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిబిఎస్ వ్యాధిని ఎదుర్కొనడానికి జిల్లా ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ వ్యాధిని నిర్ధారణ చేయడానికి, అదుపుచేయడానికి అవసరమైన సదుపాయాలు, మందులు, చికిత్స అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ప్రతీఒక్కరూ పరిశుభ్రత పాటించాలని, పరిశుభ్రమైన త్రాగునీరు, ఆహారాన్ని తీసుకోవాలని సూచించారు. ఈ వ్యాధి లక్షణాలు ఏమైనా కనిపిస్తే వెంటనే వైద్యులను సంప్రదించాలని సూచించారు. త్రాగునీటి పథకాలను షెడ్యూల్ ప్రకారం క్లోరినేషన్ చేయాలని, నీరు కలుషితం కాకుండా చర్యలు తీసుకోవాలని, పారిశుధ్య కార్యక్రమాలను ముమ్మరం చేయాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. జిల్లా వైద్యారోగ్యశాఖాధికారిణి డాక్టర్ ఎస్.జీవనరాణి, జిజిహెచ్ సూపరింటిండెంట్ డాక్టర్ ఎస్.అప్పలనాయుడు మాట్లాడుతూ, ఈ వ్యాధి లక్షణాలు, కారణాలను, అదుపు చేయడానికి తీసుకున్న చర్యలను వివరించారు. శరీరంలోని రోగనిరోదక వ్యవస్థ నరాలపై దాడిచేయడం వల్ల ఈ వ్యాధి వస్తుందని, ఇదొక ఆటో ఇమ్యూన్ వ్యాధి అని పేర్కొన్నారు. దీనివల్ల కాళ్లు, చేతులు బలహీనపడటం, చలనం తగ్గిపోవడం, కొన్నిసార్లు శ్వాస తీసుకోవడంలో ఇబ్బందులు ఏర్పడతాయని తెలిపారు. ఈ వ్యాధి 80 శాతం మందికి సహజంగానే తగ్గిపోతుందని, 15 శాతం మందికి చికిత్స అవసరమని, కేవలం 5 శాతం మందికి మాత్రమే పరిస్థితి విషమంగా మారుతుందని వివరించారు.ఈ సమావేశంలో జెడ్‌పి ఇన్‌ఛార్జి సిఈఓ ఆర్.వెంకటరామన్, డిపిఓ టి.వెంకటేశ్వర్రావు, ఆర్‌డబ్ల్యుఎస్ ఎస్‌ఈ కవిత, మున్సిపల్ కమిషనర్ పి.నల్లనయ్య, డిసిహెచ్‌ఎస్ డాక్టర్ రాజ్యలక్ష్మి, ఇతర వైద్యాధికారులు పాల్గొన్నారు.

## సెంటర్ జైలులో న్యాప్ కిన్ ల తయారీ యూనిట్ ప్రారంభం



**ఆరిలోవ, ఫిబ్రవరి 19, మేజర్ న్యూస్**

విశాఖ సెంట్రల్ జైలు లో శానిటరీ న్యాప్ కి న్ ల తయారీ యూనిట్ ను ఆర్ట్ ఆఫ్ లివింగ్ ఫౌండేషన్ విశాఖపట్నం వారి సహకారం తో మహిళా బ్లాకు నందు ప్రారంభించారు. ఇది మహిళా ఖైదీల సాధికారత దిశగా ఒక అడుగు మాత్రమే కాకుండా వారి మొత్తం ఆరోగ్యం, పరిశు భ్రతను మెరుగుపరచడంలో కీలక పాత్ర పోసిస్తుంది. నాణ్యత గల శానిటరీ న్యాప్కిన్ ల ను ఉత్పత్తి చేయడానికి ఈ యూనిట్ రూపొందించబడింది. హానికరమైన రసాయకాలు లేని ముడి పదార్థాలను ఉపయోగించడంపై దృష్టి పెట్టడం వల్ల ఈ తయారీ ప్రక్రియ ప్రత్యేకంగా గుర్తించబడింది. జైలులో ఉన్న మహిళలకు మెరుగైన ఋతు ఆరోగ్య నిర్వహణకు దోహదపడుతుంది. ఈ యూనిట్ ఏర్పాటు చేయడం వలన మహిళా ఖైదీలు అందులో పనిచేయడం ద్వారా ఆర్థికంగా సహాయపడుతుంది. భవిష్యత్తు లో ఈ యూనిట్ ద్వారా తయారీ అయిన ఉత్పతులు ను రాష్ట్రం లో అన్ని మహిళా కదాగారాలకు సరఫరా చేయబడును.పర్యవేక్షణాధికారి యం. మహేశ్ బాబు మాట్లాడుతూ శానిటరీ న్యాప్ కిన్ తయారీ యూనిట్ మహిళా ఖైదీలు ఆరోగ్యం పై దృష్టి సారించడం లో పెద్ద మార్పు చూపిస్తుంది అని తెలియజేశారు. ఆర్ట్ ఆఫ్ బివింగ్ ఫౌండేషన్ కు కృతజ్ఞతలు తెలియచేసారు ఈ కార్యక్రమంలో ఉప పర్యవేక్షణాధి కారులు, ఇతర అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## మాజీ ఎంపీ అప్పల నరసింహ జయంతి వేడుకలు



**మునగపాక ఫిబ్రవరి 19 మేజర్ న్యూస్**

మండలం నాగులపల్లి గ్రామంలో మాజీ ఎంపీ పెతకంశెట్టి అప్పల నరసింహ 89వ జయంతి .సందర్భంగా వారి విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించినవిశాఖశాసనసభ్యులు పెతకం శెట్టి గణబాబు తనయుడు. మౌర్య సింహ పాల్గొని. అనంతరం. మునగపాక మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు దొడ్డి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కేక్ కటింగ్ కార్యక్రమం. పాల్గొని వారి క్యాంపు కార్యాలయంలో అప్పల నరసింహ గారి 89వ జయంతి సందర్భంగా కేక్ కట్ చేసి . మౌర్య సింహమాట్లాడుతూ మా తాత పుట్టిన ఊరులో. ప్రతి ఏడాది పుట్టినరోజు ఏర్పాట్లు చేసిన నాగులపల్లి గ్రామస్తుల అందరికీ హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను తాతయ్య విగ్రహం పరిసర ప్రాంతాల్లో సిసి రోడ్లు వేయించినటువంటి. ఆ ప్రాంతాన్ని.అద్భుతంగా తయారుచేసినటువంటి స్థానికశాసనసభ్యులు సుందరపు విజయ్ కుమార్ కు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను అన్నారు. ఈ యొక్క కార్యక్రమంలో. కొత్తపాలెం కార్పొరేటర్. దాడి వెంకట రమేష్. మండల జనసేన పార్టీ అధ్యక్షులు. టెక్కలి పరశురాం. సర్పంచ్. జామి చిన్నమ్మలు. ఉప సర్పంచ్ గోసాల గోవింద్, ఫొలమర శెట్టి . మురళి నూకలయ్య, . కాళ్ల చంద్రమోహన్.బొడ్డేడ అప్పలనాయుడు. మల్ల వరాహ నరసింగరావు, పి.రాజు నాయుడు, వీర మహిళ కుర్రి సరోజిని నాగులపల్లి గ్రామ శాఖ అధ్యక్షులు కార్యదర్శులు పలమరశెట్టి నాగు మల్ల అప్పలనాయుడు గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# మంచినీటి సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకోఎంపీడీవో రత్నం




**రామభద్రపురం మేజర్ న్యూస్**

ఈ వేసవికాలంలోమంచినీటి సమస్య తలెత్తకుండా అన్ని చర్యలు తీసుకోవాలని ఎంపీడీవో రత్నంకోరారు మండల పరిషత్ కార్యాలయంలో క్రాస్ ప్రోగ్రాం ప్రారంభించారు ఈ సందర్భంగా ఆమే మాట్లాడుతూ మరమ్మతులు గురైన బోర్లు బాగు చేయాలని ఏ గ్రామంలో కూడా తాగునీటి ఎద్దడి తలెత్తకుండా చూడాలని తెలిపారు ముఖ్యంగా గిరిజన గ్రామా పంచాయతీలోతాగునీటి సమస్య రాకుండా చూడాలి అన్నారు ఈ కార్యక్రమంలో ఆర్డబ్ల్యూఏఈ పవన్ కుమార్ సీనియర్ అసిస్టెంట్ చొక్కాపుశ్రీరామ్ నాయుడు ఆర్డబ్ల్యూఎస్ సిబ్బంది పాల్గొన్నారు

## బాలరాం స్కూల్ ఉపాధ్యాయుడు మృతి.



**కొయ్యూరు ఫిబ్రవరి 19మేజర్ న్యూస్ :**

కొయ్యూరుమండలం బాలరం జడ్పీ హై స్కూల్ లో భౌతిక శాస్త్ర ఉపాధ్యాయునిగా పనిచేస్తున్న తుచ్చ దేముడు హృదయ సంబంధ సమస్యతో బుధవారం ఉదయం నర్సీపట్నం లో తీవ్ర అస్వస్తత కు గురై మృతిచెందారు. ఆయన కొద్ది సంవత్సరాలుగా హృదయ సంబంధ సమస్యతో బాధపడుతున్నారు.ఇప్పటికే మూడు సార్లు ఓపెన్ హార్ట్ సర్జరీ జరిగాయి.మరోసారి ఆపరేషన్ అవసరం అవగా కుటుంబ సభ్యులు ఆ ప్రయత్నాలు చేస్తుండగా మరణించారు.ఆయనకు భార్య ఇద్దరు కుమారులు వున్నారు.భార్య నర్సీపట్నం గర్ల్స్ హై స్కూల్లో ఉపాధ్యాయురాలుగా విధులు నిర్వహిస్తున్నరు.

## ములగాం గ్రామంలో పోలీసుల పల్లె నిద్ర



**చీపురుపల్లి ఫిబ్రవరి 19 మేజర్ న్యూస్:**

ప్రజలతో పోలీసులు స్నేహభావంతో మమేకం కావడమే పోలీసుల పల్లెనిద్ర కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశ్యమని ఎస్సై ఎల్ దామోదర్ రావు అన్నారు. పోలీసుల పల్లెనిద్ర కార్యక్రమంలో భాగంగా మంగళవారం రాత్రి మండలంలోని గొల్లలములగాం గ్రామంలో పోలీస్ సిబ్బందితో పల్లె నిద్ర కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో శాంతి భద్రతల పరిరక్షణకు గ్రామ యువత సహకరించాలని కోరారు. చిన్న చిన్న తగాదాలతో పోలీస్ స్టేషన్ లకు వచ్చి సమయంతో పాటు యువత జీవితాలను నాశనం చేసుకోవద్దని ఆయన హితవు పలికారు. గ్రామాల్లో ఎటువంటి చట్ట వ్యతిరేక కార్యక్రమాలు నిర్వహించకుండా యువత నిఘా వేయాలని, అనుమానాస్పద వ్యక్తులు ఎవరైనా సంచరిస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు. గ్రామాలలో దొంగతనాల నివారణ కోసం యువత పోలీసులకు సహకరించాలన్నారు. మత్తు పదార్థాల వినియోగం, అమ్మకాలు, నిలవల పై ఏదైనా సమాచారం తెలిస్తే పోలీసులకు చేరవేయాలని ఈ సందర్భంగా ఎస్సై యువతకు సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ దత్తత కానిస్టేబుల్ రాంబాబు పాల్గొన్నారు.

## రఘువర్మకే మొదట ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలి



**రామభద్రపురం మేజర్ న్యూస్**

ఈనెల 27 తేదీన నిర్వహించేఉత్తరాంధ్ర ఉపాధ్యాయులు శాసన మండల ఎన్నికల్లో ఏపీటీఎఫ్ తరుపున ఎమ్మెల్సీగా పోటీ చేస్తున్న రఘువర్మకు మొదట ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని ఏపీటీఎఫ్ రాష్ట్ర అకాడమీ కన్వీనర్ జెసి రాజు కోరారు బుధవారం పాఠశాల సందర్శన అనంతరం విలేకరులతో మాట్లాడుతూ ఎమ్మెల్సీ అభ్యర్థులు పోటీ పడుతున్న రఘువర్మ నీతి నిజాయితీకి పెట్టును పేరు అన్నారు ఉపాధ్యాయ సమస్యలు పరిష్కరించడంలో సత్తా గల నాయకుడు రఘు వర్మఅని అన్నారు పోరాటలు ద్వారా సమస్యలు పరిష్కరించడం తో పాటు ఎన్నో పోరాటలు చేపట్టిన నాయకుడునీ తెలిపారు ఉపాధ్యాయుల మంచి నిర్ణయం తీసుకుని రఘు వర్మ గెలుపు కోసం కృషి చేయాలని కోరారు అనంతరం రఘు వర్మ మద్దతుగా కనక పత్రాలు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో ఏపీటీఎఫ్ నాయకులు బొంకురు జోగు నాయుడు ఎం వేణుగోపాలరావు ప్రవీణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు

## ఏపీసి అదనపు ప్రాజెక్ట్ సమన్వయకర్త స్వామి నాయుడు మండలంలో కేజీబీవీ పాఠశాల ఆకస్మికంగా తనిఖీ



**కొయ్యూరు ఫిబ్రవరి 19మేజర్ న్యూస్ :**

బుధవారం కొయ్యూరు కేజీబీవీ పాఠశాల ను ఏపీసి అదనపు ప్రాజెక్ట్ సమన్వయకర్త స్వామి నాయుడు ఆకస్మికంగా తనిఖీచేశారు. అనంతరం పదవ తరగతి చదువుతున్న విద్యార్థినిలతో మాట్లాడుతూ, కష్టపడి చదవాలని, స్కూల్ కి తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలని, అలాగే క్రీడాలలోనూ రాణించాలన్నారు. ఇంటర్ చదువుతున్న విద్యార్థినిలకు సూచనలు చేశారు. అలాగే హాస్టల్లో పెడుతున్న మెనూ వివరాలు అడిగి తెలుసుకున్నారు.తదుపరి ఉపాధ్యాయులతో మాట్లాడుతూ, విద్యార్థులకు విద్య అందించడంలో అలసత్వం వద్దని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ రాంబాబు తో పాటు కేజీబీవీ ప్రిన్సిపల్ పరిమళ మరియు సిబ్బంది పాల్గొన్నారు

# లీడర్ పత్రికకు ఆర్డీవో జారీ చేసిన అక్రమ వారంట్ ను రద్దు చేయాలి

## -ఆమెను సస్పెండ్ చేయాలి - రౌండ్ టేబుల్ సమావేశంలో జర్నలిస్టు సంఘాల నేతలు డిమాండ్





**విశాఖపట్నం, ఫిబ్రవరి 19, మేజర్ న్యూస్**

లీడర్ దినపత్రికకు చట్ట వ్యతిరేకంగా విశాఖపట్నం ఆర్ డి ఓ శ్రీలేఖ జారీ చేసిన వారంట్ ను తక్షణమే రద్దు చేయాలని పలు జర్నలిస్టు సంఘాల నాయకులు, సీనియర్ జర్నలిస్టులు డిమాండ్ చేశారు. ఈ మేరకు నగరంలోని వీజేఎఫ్ ప్రెస్ క్లబ్ లో జర్నలిస్టు సంఘాల ఆధ్వర్యంలో బుధవారం రౌండ్ టేబుల్ సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అక్రమ వారంట్ ను రద్దు చేయడంతో పాటు ఆర్డీవోపై చర్యలు తీసుకోవాలని తెలిపారు.ఆమెకు లేని అధికారాన్ని మీడియాపై చెలాయిస్తూ అధికార దుర్వినియోగానికి పాల్పడ్డారని మండిపడ్డారు.లీడర్ దినపత్రికలో ప్రచురించిన కథనాలపై జారీ చేసిన వారంట్ లో ప్రజల శాంతికి భగ్నం కలిగించారని, ప్రభుత్వాన్ని వ్యతిరేకంగా వార్తలు రాస్తున్నారని సి ఆర్ పి సి సెక్షన్ 505 కింద రెండేళ్లకు పైగా జైలు శిక్ష తో పాటు జరినామా కూడా విధించే కేసులు నమోదు చేస్తామని బెదరింపులకు పాల్పడ్డారని తెలిపారు. నిజానికి ఆ చట్టం ఉనికిలో లేదని, దాని స్థానంలో బి ఎన్ ఎస్ ఎస్ ఉందనే విషయం ఆర్ డి ఓకు తెలియక పోవటం హాస్యాస్పదంగా ఉందన్నారు..పత్రికను ఎందుకు మూసి వేయించరాదని,అక్రిడేషన్లు రద్దు చేస్తామంటూ నిబంధనలను ఉల్లంఘిస్తూ అధికార దుర్వినియోగానికి పాల్పాడారన్నారు.పత్రికను రిజిస్ట్రేషన్ చేసే అధికారం వాటిపై చర్యలు తీసుకు అధికారం కేవలం ప్రెస్ రిజిస్ట్రార్ ఆఫ్ ఇండియా (పిఆర్ జిఐ) కు మాత్రమే ఉందని ప్రెస్ అ క్రి టేషన్ల నిలిపే అధికారం కూడా జిల్లా మీడియా కమిటీలకు తప్ప ఎవరికీ లేదని స్పష్టం చేశారు. మీడియాపై ఈ రకమైన జులుం ప్రదర్శించడం పూర్తిగా పత్రికా స్వేచ్ఛపై దాడిగా భావిస్తున్నామని పేర్కొన్నారు. లీడర్ ప్రచురించిన కథనాలపై అభ్యంతరాలు ఉంటే ఖండన విడుదల చేయవచ్చని లేదంటే ప్రెస్ మీట్ పెట్టి అభ్యంతరాలు చెప్పొచ్చని పేర్కొన్నారు.దీన్ని విస్మరించి ప్రభుత్వానికి మీడియాకు మధ్య దూరం పెంచే విధంగా ఇలాంటి చర్యలు తగవని పేర్కొన్నారు .ముదపాక కుంభకోణంలో దళితులు,బీసీ,పేదలకు న్యాయం చేయాలని లీడర్ పత్రిక వార్తలు రాస్తే దాన్ని ప్రక్క దారి పట్టించే విధంగా ఈ చర్యలు ఏంటని ప్రశ్నించారు. ముదపాక సమస్య ముఖ్యమంత్రి, డిప్యూటీ ముఖ్యమంత్రి తోపాటు నారా లోకేష్ దృష్టిలో కూడా ఉందని సమస్య పరిష్కారానికి హామీ ఇచ్చారని వారిచ్చిన ఆదేశాలను కూడా ఆర్ డివో తప్పుడు నివేదికలతో అక్రమాలకు పాల్పడ్డారన్నారు.ఈ కార్యక్రమంలో లోకల్ న్యూస్ పేపర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు పి సత్యనారాయణ,జాప్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం. యుగంధర్ రెడ్డి,ఐడిజెఎం రాష్ట్ర అధ్యక్షుడు టి.నానాజీ, ఏపీయూడబ్ల్యూజే జిల్లా అధ్యక్షుడు కె రాము,ఉపాధ్యక్షుడు కె..చంద్రమోహన్, తెలుగు జర్నలిస్ట్ ఫారం రాష్ట్ర అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు ఈశ్వర్ చౌదరి, జార్జి, జాప్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు శ్రీనివాసరావు,కె. ఎం.కీర్తన్, ఏపీజేయూ ప్రతినిధి బాలభాను, ఏపీఎంఎఫ్ నాయకులు, కిరణ్ కుమార్, లత,ఏపీయూడబ్ల్యూజే గాజువాక యూనిట్ అధ్యక్షుడు కె.పరశురాం,ఏపీ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్ట్ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి చందు యాదవ్, స్మార్ట్ సిటీ రిపోర్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు శ్రీనివాస్,సత్యనారాయణ అసోసియేషన్ ఆఫ్ స్మాల్ అండ్ మీడియం న్యూస్ పేపర్స్ ఫర్ ఇండియా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కమల్ కుమార్,ఐజేయు ప్రతినిధి హరనాథ్, జర్నలిస్టులు ఎం.శ్రీనివాసరావు, సూర్యం,వాల్మీకి నాగరాజు,వాసుదేవ రావు,కాంద్రేగుల వెంకటరమణ,బి. నారాయణరావు,శివ కుమార్ రెడ్డి,బండి శివ, ఎస్. సన్యాసిరావు,ఎం. శ్రీహరి,పృథ్వీరాజ్,భాస్కర్,ఏపీ ఎంప్యానల్డ్ న్యూస్ పేపర్స్ అసోసియేషన్ ప్రతినిధులు,తదితరులు పాల్గొని మాట్లాడారు.

# ఎనిమిది వందల లీటర్లు నాటు సారా పులుపును ధ్వంసం చేసిన పట్టణ పోలీసులు.

## -నాటు సారా తయారుచేసిన అమ్మిన కఠిన చర్యలు తీసుకుంటాం... సర్కిల్ ఇన్స్పెక్టర్ గోవిందరావు



**నర్సీపట్నం ఫిబ్రవరి 19 మేజర్ న్యూస్:**

బుధవారం సాయంత్రం నర్సీపట్నం టౌన్ పరిధి లో గల పెద్దబొడ్డేపల్లి శివారులో నాటు సారాయి కోసం తయారు చేస్తున్న పులుపు పై వచ్చిన సమాచారం పై నర్సీపట్నం టౌన్ ఇన్స్పెక్టర్ అఫ్ పోలీస్ మరియు వారి సిబ్బంది మరియు స్పెషల్ బ్రాంచ్ వారితో కలసి రైడ్ చేయగా 800 లీటర్లు పులుపును మరియు తయారు సామాగ్రి ను ద్వంసంచేసాం. అదేవిధంగా సదరు తయారీకి సంబంధించిన వారి కోసం ఎంక్వయిరీ చేసి తగు చేర్య తీసుకుంటాం

# ఎ.కోడూరు, కే కోటపాడు పోలీస్ స్టేషన్ లను ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా





**ఎ.కోడూరు, ఫిబ్రవరి 19: (మేజర్ న్యూస్)**

ఎ.కోడూరు, కే కోటపాడు పోలీస్ స్టేషన్ లను జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా బుధవారం రాత్రి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా స్టేషన్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. పెండింగ్‌లో ఉన్న కేసుల సీడీ ఫైళ్లను పరిశీలించి, వాటి పురోగతిపై అధికారుల కు సూచనలు చేశారు. సైబర్ నేరాలు వేగంగా పెరుగుతున్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, నేరాలపై విస్తృతంగా అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని ఎస్పీ పేర్కొన్నారు. గంజాయి అక్రమ రవాణాను నియంత్రించేందుకు ఆకస్మిక తనిఖీలు నిర్వహించాలన్నారు. గ్రామాలలో అసాంఘిక కార్యకలాపాలను నిరోధించేందుకు, మహిళా పోలీసుల సమన్వయంతో కట్టడి చేయాలన్నారు.రోడ్డు ప్రమాదాలను తగ్గించేందుకు ప్రజలకు అవగాహన కల్పించాలని, ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించేలా పటిష్ట చర్యలు తీసుకోవాలన్నారు. ట్రాఫిక్ నియమాలను ఉల్లంఘించిన వారిపై ఎన్ఫోర్స్మెంట్ కేసులు నమోదు చేయాలని తెలిపారు.లరౌడీ షీటర్లు మరియు చెడు నడత కలిగిన వ్యక్తులపై ప్రత్యేక నిఘా ఉంచాలన్నారు.దొంగతనాలు మరియు ఇతర నేరాలను అరికట్టేందుకు రాత్రి గస్తీలను మరింత పటిష్టంగా నిర్వహించాలని ఆదేశించారు.స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న సిబ్బందితో మాట్లాడి, వారి సమస్యలను తెలుసుకున్నారు.సమస్యాత్మక ప్రాంతాల్లో తరచూ సందర్శించి, చట్ట వ్యతిరేక కార్యకలాపాలపై నిఘా పెట్టాలన్నారు.ఈ కార్యక్రమంలో కె.కోటపాడు సర్కిల్ ఇన్స్పెక్టర్ పి.పైడపు నాయుడు, ఎ.కోడూరు ఎస్సై డి.లక్ష్మీనారాయణ, కే కోటపాడు ఎస్ఐ రాజాన ధనుంజయ్ మరియు సిబ్బంది ఉన్నారు.

# 20 . 21 తేదీలలో వ్యవసాయ విద్యుత్తు సరఫరా సమయాలు మార్పు .

## -డి.వి.రామకృష్ణా రావు -ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, ఆపరేషన్, ఏ.పి.ఈ.పి.డి.సి.ఎల్. నర్సీపట్నం




**నర్సీపట్నం ఫిబ్రవరి 19 మేజర్ న్యూస్**

220 కె.వి. పరవాడ సబ్ స్టేషన్ లో కొత్త సర్క్యూట్ బ్రేకర్ అమరుస్తున్న కారణంగా ఫిబ్రవరి 20 మరియు 21 తేదీలలో 132 కె.వి. నర్సీపట్నం సబ్ స్టేషన్ నుండి విద్యుత్ సరఫరా అయ్యే ప్రాంతాలలో అనగా నర్సీపట్నం, గొలుగొండ, నాతవరం, మాకవరపాలెం, రోలుగుంట, కోటవురట్ల మండలాలు మరియు కొత్తకోట సబ్ స్టేషన్ పరిధిలోని వ్యవసాయ విద్యుత్ వినియోగదారులకు సరఫరా వేళల్లో మార్పులు ఉంటాయి. 20వ తేదీ అనగా గురువారం తెల్లవారుఝాము ఒంటి గంట నుండి ఉదయం 7 గంటల వరకు, మరల సాయంత్రం 5 గంటల నుండి రాత్రి 8 గంటల వరకు మరియు 21వ తేదీ అనగా శుక్రవారం ఉదయం 11.00 గంటల నుండి రాత్రి 8.00 గంటల వరకు త్రీ ఫేజ్ విద్యుత్ సరఫరా ఇవ్వడం జరుగుతుంది. కావున వినియోగదారులు పైన తెలిపిన సమయాల్లో మార్పును రైతులు గమనించి విద్యుత్ శాఖకు సహకరించవలసిందిగా వి .డి.వి.రామకృష్ణా రావు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, ఆపరేషన్, ఏ.పి.ఈ.పి.డి.సి.ఎల్. నర్సీపట్నం విజ్ఞప్తి చేశారు రైతులందరూ గమనించవలసిందిగా కోరారు.వి.డి.వి.రామకృష్ణా రావు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, ఆపరేషన్, ఏ.పి.ఈ.పి.డి.సి.ఎల్. నర్సీపట్నం

# అంగన్వాడి బలోపాతం కావాలి



**రామభద్రపురం మేజర్ న్యూస్**

అంగన్వాడి కేంద్రాలు బలోపతంచేసే విధంగా సిబ్బంది కృషి చేయాలని బొబ్బిలిడిప్యూటీ డీఈవో మోహన్ రావు కోరారు స్థానిక జిల్లా పరిషత్ హై స్కూల్లో బుధవారం అంగన్వాడిటీచర్లకు శిక్షణ తరగతులు నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమయపాలన పాటిస్తూ విద్యార్థులకు నూత్యాల నేర్పడంలో ముందంజలో ఉండాలని అన్నారు చిన్నారులకు ఆటపాటలతో పాటు చిన్న చిన్న రైమ్స్ కూడా నేర్పించాలని సూచించారు పౌష్టికాహారం అందించి పరిసరాల పరిశుభ్రత ఉండేటట్లు చూడాలని అన్నారు ఈ కార్యక్రమంలో ఎంఈఓ 2 పెంటయ్య అంగనవాడి సూపర్వైజర్ కృష్ణకుమారి సూర్యకుమారి అంగన్వా టీచర్లు పాల్గొన్నారు

# ప్రమాదంలో గాయపడ్డ మాజీ కౌన్సిలం ను పరామర్శించిన జనసేన ఇన్చార్జ్ స్యూచంద్ర



**నర్సీపట్నం ఫిబ్రవరి 19 మేజర్ న్యూస్**

నర్సీపట్నం మున్సిపాలిటీ జనసేన నాయకులు, మాజీ కౌన్సిలర్ వర్రె శ్రీనివాసరావు రెండు నెలల క్రితం రోడ్డు ప్రమాదానికి గురయ్యారు. ఈ మేరకు జనసేన పార్టీ నర్సీపట్నం నియోజకవర్గ ఇన్చార్జ్, బీసీ కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్ రాజాన వీరసూర్యచంద్ర జోగినాధునిపాలెంలోని శ్రీనివాసరావు స్వగృహానికి వెళ్లి పరామర్శించారు. ఈ సందర్భంగా ప్రస్తుత ఆరోగ్య విషయంపై అడిగి తెలుసుకున్నారు. అనంతరం సూర్యచంద్ర మాట్లాడుతూ జనసేన పార్టీ తరపున ప్రమాద భీమా అందేలా చూస్తామన్నారు. అలాగే ముఖ్యమంత్రి సహాయనిధి కోసం డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ గారి దృష్టికి స్పీకర్ చింతకాయల అయ్యన్న పాత్రుడుతో మాట్లాడతామని చెప్పారు. అనంతరం కుటుంబ సభ్యులతో మాట్లాడి మనోధైర్యం కల్పించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# టౌన్ ప్లానింగ్ డైరీ ఆవిష్కరణ.

**పలాస,ఫిబ్రవరి 19 మేజర్ న్యూస్.**

పలాస కాశీబుగ్గ పురపాలక సంఘ కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్ నడిపేన రామారావు చేతుల మీదుగా మున్సిపల్ టౌన్ ప్లానింగ్ డైరీ ని బుధవారం ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో టౌన్ ప్లానింగ్ అధికారి వరప్రసాద్,ప్లానింగ్ సెక్రెటరీ శ్రీను,బిల్డింగ్ ఇన్స్పెక్టర్ ప్రేమ్ చంద్,టౌన్ ప్లానింగ్,మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# బోరు బావులు త్రవ్వకాలు కు అనుమతులు పొందాలి.

## -మున్సిపల్ కమిషనర్ రామారావు.



**పలాస,ఫిబ్రవరి 19, మేజర్ న్యూస్.**

పలాస కాశీబుగ్గ పురపాలక సంఘ పరిధిలో నూతనంగా బోర్లు త్రవ్వకాలు చేపట్టేవారు వాటి యొక్క అనుమతులు పొందాలి అని మున్సిపల్ కమిషనర్ ఎన్.రామారావు సూచించారు.ఈ సందర్భంగా ఆయన బుధవారం మీడియాతో మాట్లాడుతూ భూగర్భ జలాలు మన పలాస కాశీబుగ్గ పురపాలక సంఘం పరిధిలో తగ్గుతున్న నేపథ్యంలో ప్రభుత్వం వారు ఇప్పటికే బోరుబావి త్రవ్వటం కొరకు కొన్ని మార్గదర్శకాలను జి ఓ ఎం ఎస్ నెంబర్ 16, తే 23-03-2022 మరియు జి ఓ ఎం ఎస్ నెంబర్ 7, తే 23-01-2024దీ ల లో జారీ చేసి ఉన్నారని తెలిపారు.అందులో ముఖ్యంగా ముందుగా భూగర్భజల సర్వే నిమిత్తము ఇంటి యజమాని మున్సిపల్ కార్యాలయానికి సంప్రదించి చలానా చెల్లించాలన్నారు.ఈ చలానాతో పాటుగా ఫారం-2 లో కొత్త బావి తవ్వడం కొరకు దరఖాస్తు ను కూడా సమర్పించవలసి ఉంటుందని,ఈ దరఖాస్తు తో పాటు కొత్తగా తవ్వబోయే బోరు బావికి,సమీప దూరంలో గల బోరుబావుల వివరములను తెలిపే ఫీల్డ్ స్కెచ్,మరియు ప్రతిపాదిత స్థలములో బోరుబావి నిర్మాణము ఇంతకుముందు జరిగి ఉండలేదన్న సర్టిఫికెట్ జత చేయాలన్నారు.ఈ దరఖాస్తు పై స్థానిక మున్సిపల్ కమిషనర్ కౌంటర్ సైను తప్పనిసరిగా ఉండాలన్నారు.తదుపరి బోరుబావి తవ్వే రిగ్గు తప్పనిసరిగా జిల్లా భూగర్భ జలవనరులు శాఖలో రిజిస్టర్ అయి ఉండాలన్నారు. అట్లు రిజిస్టర్ కాని రిగ్గు ద్వారా ఎవరైనా యజమాని బోరు బావి తవ్వడానికి ప్రయత్నించినచో సదరు రిగ్గును సీజ్ చేయబడుతుందని ఆ ఇంటి యజమానికి ఒక లక్ష రూపాయల వరకు జరిమానా విధించబడునని తెలిపారు.తదుపరి ప్రభుత్వం నుంచి బోరుబావి త్రవ్వుటకు అనుమతి వచ్చిన తరువాత మున్సిపల్ అధికారుల సమక్షంలో బోరుబావి తవ్వబడుతుందని స్పష్టం చేశారు.

# నాతవరం మండలం ములగపూడి వద్ద 122 కేజీల గంజాయి ...ఒక కారు... మూడు సెల్ ఫోన్ లు స్వాధీనం... ముగ్గురు అరెస్ట్

## -సర్కిల్ ఇన్స్పెక్టర్ రేవతమ్మ .ఎస్సై భీమరాజును అభినందించిన డిఎస్పి శ్రీనివాసరావు



**నర్సీపట్నం ఫిబ్రవరి 19 మేజర్ న్యూస్:**

అనకాపల్లి జిల్లా నర్సీపట్నం నియోజకవర్గం నాతవరం మండలం ములగపూడి వద్ద నర్సీపట్నం రూరల్ పోలీసులు.పక్క సమాచారంతో వాహనాలు తనిఖీ చేస్తుండగా నర్సీపట్నం నుంచి తుని వైపు వెళుతున్న %ూా 16 దీూ% 5238 నెంబర్ గల ఫోర్డ్ కారులో 122 కేజీల గంజాయిని నాలుగు బ్యాగులో పట్టుకొని వెళ్తున్న ముగ్గురు వ్యక్తులను విచారించగా ఒరిస్సా బోర్డర్ రోల్లగడ్డ గ్రామం వెళ్లి కేజీ 5000 చొప్పున 122 కేజీలు గంజాయిని 6 లక్షల పదివేల రూపాయలకు బేరం కుదుర్చుకుని లక్ష రూపాయలు అడ్వాన్స్ ఇచ్చామని తుని వెళ్లిన తర్వాత మిగతా సొమ్ము ఇవ్వడానికి నిర్ణయించుకున్నట్లు పోలీసులకు తెలిపారు. నాతవరం ఎస్సై భీమరాజు, నర్సీపట్నం రూరల్ సిఐ రేవతమ్మ, సిబ్బంది... ముద్దాయిలను పట్టుకుని వారి వద్ద నుంచి 122 కేజీల గంజాయి మూడు సెల్ ఫోన్లు, ఒక ఫోర్డ్ కారు స్వాధీనం చేసుకుని ముగ్గురు ముద్దాయిలను అరెస్ట్ చేసి రిమాండ్ కు పంపించామని పరారీలో ఉన్న మరో ఇద్దరి ముద్దాయిల కోసం గాలిస్తున్నట్లు నర్సీపట్నం డి.ఎస్.పి పి.శ్రీనివాసరావు మీడియాకు తెలిపారు. ఈ సందర్భంగా డిఎస్పి మాట్లాడుతూ ముందస్తు సమాచారం మేరకు గంజాయి స్మగ్లింగును అరికట్టామని దీనికి సంబంధించి సర్కిల్ ఇన్స్పెక్టర్ రేవతమ్మ ఎస్సై భీమరాజు సిబ్బంది కృషి చేసినందుకు అభినందించారు .





# రాంకీ ఫౌండేషన్, పీజేఎస్డబ్ల్యూఏ సంయుక్త ఆధ్వర్యంలో నేడు, రేపు జర్నలిస్టులకు క్రికెట్ పోటీలు

**పరవాడ: ఫిబ్రవరి 19, మేజర్ న్యూస్:**

పరవాడ జర్నలిస్టు స్పోర్ట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో, రాంకీ ఫౌండేషన్ సహకారంతో గురు, శుక్రవారాల్లో ఉమ్మడి విశాఖ జిల్లాల జర్నలిస్టులకు ఆహ్వానపు క్రికెట్ పోటీలు నిర్వహిస్తున్నట్లు రాంకీ ఫౌండేషన్ డిప్యూటీ హెడ్ శ్రీకాంత్ తెలిపారు. ప్రతి సంవత్సరం విశాఖ ఫార్మసిటీ క్రీడ మైదానంలో జర్నలిస్టులకు క్రికెట్ పోటీలు నిర్వహించడం ఆనవాయితీగా వస్తుందన్నారు. ఈనెల 20, 21 తేదీల్లో జర్నలిస్టులకు ఆహ్వానపు క్రికెట్ పోటీలు నిర్వహించడం జరుగుతుందన్నారు. దీనిలో భాగంగా బుధవారం క్రికెట్ పోటీల్లో పాల్గొనే జట్లకు రాంకీ ఫౌండేషన్ కార్యాలయంలో డ్రా తీయడం జరిగిందని తెలిపారు. విశాఖ, అనకాపల్లి జిల్లాలకు చెందిన మొత్తం ఏడు జట్లు ఈ క్రికెట్ పోటీల్లో పాల్గొంటాయని తెలిపారు. పోటీల్లో విజయం సాధించే జట్లకు బహుమతులు అందజేయనున్నట్లు తెలిపారు. పోటీలో పాల్గొనే క్రీడాకారులకు అన్ని మౌలిక వసతులు కల్పించనున్నట్లు తెలిపారు. నిత్యం పని ఒత్తుల్లతో సతమతమయ్యే జర్నలిస్టులకు ఈ క్రికెట్ పోటీలు మంచి ఉత్సాహాన్ని ఇస్తాయని భావిస్తున్నట్లు తెలిపారు. ఈ క్రికెట్ పోటీలను విశాఖ ఫార్మసిటీ ఎండీ డా " పి. పి. లాల్ కృష్ణ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో పరవాడ జర్నలిస్ట్ స్పోర్ట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు సిహెచ్ లోకేష్, ఎండి రాజు, జట్టు కెప్టెన్ శ్రీను, వైస్ కెప్టెన్ సునీల్, సభ్యులు శివాజీ, ఈశ్వరరావు, రాధా కృష్ణ, ప్రేమ్, నంద వరపు రాము, పవన్, రామ్ కి ఫౌండేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# క్రీడా కారులకు దుస్తులు పంపిణీ.

## -రాష్ట్ర పోటీలకు పలాస క్రీడాకారులు.



పలాస,ఫిబ్రవరి 19,మేజర్ న్యూస్.

ఈనెల 21 నుండి 25 వరకు తూర్పుగోదావరి జిల్లా,జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చిట్యాల లో జరుగు 48వ అంతర జిల్లాల స్త్రీ, పురుషుల టెన్ని క్విట్ జట్లు ఎంపికై పోటీల్లో పాల్గొనుటకు బయలుదేరు సందర్భంగా క్రీడాకారులకు నర్తు వెంకటరమణ క్రీడా దుస్తులను బుధవారం బహుకరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా టెన్నికాయిట్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు మల్లా సంతోష్ కుమార్,సుడియా వెంకట జోగారావు,కోశాధికారి పి.తవిటయ్య, వ్యాయామ ఉపాధ్యాయులు బి.శంకరరావు,ఆర్.శ్రీనివాసరావు పాల్గొన్నారు.పురుషుల జట్లు సిహెచ్. తారకేశ్వరరావు,కె.గోవిందరావు,పి.జగదీష్ బెహరా,ఎం.మణికంఠ,మహిళల జట్లు ఎన్. దివ్య,డి.రమ్య,పి.కావ్య శ్రీ,టి.భావన వీరికి కోచ్ మరియు మేనేజర్లుగా ఎం. దామోదర్,ఎల్.దిలీప్ కుమార్,బి.మహేష్ వ్యవహరిస్తారని అధ్యక్ష కార్యదర్శులు తెలిపారు.

## పిఆర్ వి డి 2 ఫోటోని వారికి వాడగలరు

# వైద్య సేవలు సకాలంలో అందజేయాలి

## /జిల్లా టాస్క్ ఫోర్స్ డిపిఓ జగదీష్



పరవాడ, ఫిబ్రవరి 19,మేజర్ న్యూస్:

మండలంలో గల కన్నూరు విలేజ్ హెల్త్ క్లినిక్ ని జిల్లా టాస్క్ ఫోర్స్ బృందం సందర్శించి ఆరోగ్య కార్యక్రమాలు ఎలా అమలు చేస్తున్నది పరిశీలించడం జరిగినది. గర్భిణీ స్త్రీలను గుర్తించి సకాలంలో వారికి వైద్య సేవలు అందించే విధంగా చూడాలి. ఆసుపత్రిలోనే సురక్షిత కాన్పులు జరిగే విధంగా ఎ.ఎన్.ఎమ్, ఆశ కార్యకర్తలు ప్రణాళిక తయారు చేయాలి. జన్మించిన ప్రతి బిడ్డకు వ్యాధి నిరోధక టీకాలు వేయాలి.ఆసుపత్రిలో సురక్షితమైన కాన్పులు జరిగే విధంగా చూడాలి. మాతృ శిశు మరణాలు జరగకుండా సకాలంలో వైద్య సేవలు అందజేయాలని, ప్రతి శుక్రవారం ఫ్రైడే డ్రైడే కార్యక్రమాన్ని నిర్వహించి యాప్ లో అప్లోడ్ చేసి సీజనల్ వ్యాధులు రాకుండా ఎప్పటికప్పుడు జాగ్రత్తలు తీసుకోవాలని టాస్క్ ఫోర్స్ బృందం ఆరోగ్య సిబ్బందికి సూచనలు ఇవ్వడం జరిగినది. అనంతరము ఆన్ లైన్ లో ఆరోగ్య సేవలు అమలవుతున్న తీరును పరీలించడం జరిగినది. ఈ కార్యక్రమంలో డిపిఓ జగదీష్, స్టాటికల్ ఆఫీసర్ రామ మచంద్రరావు, కోఆర్డినేటర్ జనార్ధన్, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ ఎమ్.ఎస్. ఎస్.సాయిరాం, పి. హెచ్. ఎన్. జానకి రామన్ యు.డి.సి.ఆనంద్ కుమార్ ఆరోగ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఉమ్మడి విశాఖ జిల్లా అంబేద్కర్ గురుకుల పాఠశాల ను జిల్లా కోఆర్డినేటర్ డాక్టర్ %ఎ%ప్రబావ తమ్మ సందర్శించారు



గొలుగొండ మండలం ఫిబ్రవరి 19 మేజర్ న్యూస్

గొలుగొండ మండలం లో బి ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాల నుబుధవారం నాడు ఉమ్మడి విశాఖ జిల్లా కోఆర్డినేటర్ ప్రబా వతమ్మ సందర్శించారు ఈ సందర్భంలో పాఠశాల కమిటీ చైర్మన్ చిట్ల చలపతి మాట్లాడుతూ ఆర్ ఓ ఆర్ ప్లాంట్ రిపేరు వంట సిబ్బంది కొరత పాఠశాల పరిశుభ్రత ప్రధాన గేటు మార్పుకొరకు ఆమెతో చర్చించారు అనంతరం ఆమె పై విషయం లో జిల్లా కలెక్టర్ వారి దృష్టికి తీసుకుని వెళ్తానని పరిశుభ్రత విషయంపై సభ్యులను సరియైన సూచనలు ఇవ్వాడ జరిగినది పాఠశాల అభివృద్ధికి కృషి చేయాలని కోరారు అనంతరం విద్యార్థులను బాగా చదువుకొనితల్లి తండ్రులకు పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని కోరారు విద్యార్థులు తల్లిదండ్రులు కూడాసహకరిస్తున్నారని చెప్పడం జరిగింది పాఠశాల అభివృద్ధికి విద్యాభివృద్ధికి సహకరించాలని ఆమె కోరారు అనంతరం ఆమెను స్కూల్ కమిటీ వారు సాలువతో సన్మానం చేయడం జరిగినది ఈ కార్యక్రమంలో స్కూల్ కమిటీ చైర్మన్ చెట్ల చలపతి ప్రిన్సిపల్ కోటేశ్వరరావు రాష్ట్ర ఎయిమంపొలిటికల్ బ్యూరో సభ్యులు సరమండ వీరబాబు స్వే లో సభ్యులు కోన వీరబాబు స్కూల్ ప్రిన్సిపల్ కోటేశ్వరరావు పాఠశాల ఉపాధ్యాయులు సిబ్బంది ఈ కార్యక్రమంలో నర్సీపట్నం బిఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాల కమిటీ చైర్మన్ మేళిపాకశివపాల్గొని ఉన్నారు

# ఘనంగా ఛత్రపతి శివాజీ జయంతి వేడుకలు.



పలాస,ఫిబ్రవరి 19, మేజర్ న్యూస్.

ఛత్రపతి శివాజీ జయంతి వేడుకలు స్థానిక బంకేశ్వరి ఆలయ ప్రాంగణంలో బిజెపి పలాస నియోజకవర్గ కన్వీనర్ శ్రీ రామానంద స్వామి ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భరతమాత మొఘలుల గుప్పిట్లో చిక్కుకొని విలవిలాడుతున్న సమయంలో ఓ శక్తి ఈ గడ్డపై పురుడు పోసుకుందని,ఖడ్గం చేత పూని ప్రళయ కాల రుద్రరూపాన్ని ధరించి,మొఘల్ సామ్రాజ్యపు పునాదుల్ని బద్దలుగొట్టిందన్నారు. దుర్భటమైన మార్గంలో ఓటమన్నదే లేకుండా ఒక్కో దుర్గాని జయిస్తూ ఈ మహా సామ్రాజ్యాన్ని స్థాపించి,భరతజాతికి ఊపిరిలూది,కొత్త జవసత్వాలిచ్చిందని, ఆయనే శివాజీ ఛత్రపతి శివాజీ అన్నారు.ఆ కారణజన్ముడి జయంతిని పురస్కరించుకుని ఛత్రపతి మహారాజు చిత్రపటాన్ని పూలమాల తో సత్కరించడం అదృష్టంగా భావిస్తున్నానన్నారు.ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా మైనార్టీ మోర్చ అధ్యక్షులు ఫయాజ్ అహమద్ (గని),బిజెపి నాయకులు వైశ్యరాజు మోహన్ రాజు తోపాటు ట్రాలీ రిక్షా కార్మికులు పాల్గొన్నారు.

# అక్రమ మద్యం రవాణా చేస్తున్న వ్యక్తి అరెస్టు.

## -15 బాటిళ్లు స్వాధీనం.- ఎస్ఐ ఈశ్వరరావు.

అనకాపల్లి, ఫిబ్రవరి 19, మేజర్ న్యూస్:

పట్టణంలోని పూల్ భాగ్ జంక్షన్ వద్ద అక్రమంగా ఎటువంటి లైసెన్స్ లేకుండా మద్యం బాటిళ్లను రవాణా చేస్తున్న వ్యక్తిను బుధవారం అరెస్టు చేసామని అనకాపల్లి పట్టణ ఎస్ఐ డీ ఈశ్వరరావు తెలిపారు. గవరపాలెం ప్రాంతానికి చెందిన కాండ్రేగుల వెంకట వరాహ నూక సత్యనారాయణ తండ్రి సత్యనారాయణ(లేట్), వయస్సు 44 సంవత్సరాలు అని, అతని వద్ద నుండి 15 మద్యం బాటిళ్లు ను స్వాధీనం చేసుకుని కేసు రిజిస్టర్ చేసామన్నారు. అక్రమంగా మద్యం రవాణా చేస్తే ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు కఠిన చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా హెచ్చరించారు.

# ఉద్యమ అభ్యర్థి విజయ గౌరి ని గెలిపించండి.

## -మాజీ ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎమ్ వి ఎస్ శర్మ.



పలాస ఫిబ్రవరి 19, మేజర్ న్యూస్.

ఉద్యమ అభ్యర్థి విజయ గౌరీ ని గెలిపించాలని మాజీ ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎం.వి.ఎస్ శర్మ కోరారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాలుగు దశాబ్దాల ఉపాధ్యాయ సమస్యల మీద అనుభవం ఉన్న ఉద్యమ అభ్యర్థి విజయ గౌరికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని ఉత్తరాంధ్ర పట్టభద్రుల మాజీ ఎమ్మెల్సీ ఎంవిఎస్ శర్మ అన్నారు.పలాస మండలంలో పలాస ప్రభుత్వ జూనియర్ కళాశాల,డిగ్రీ కళాశాలను పర్యటించి ప్రచారం చేపట్టారు.అధ్యాపకుల సమస్యలు, కాంట్రాక్టు లెక్చరర్ల సమస్యలు తదితర అంశాలపై ఆయన మాట్లాడారు.శాసనమండలి లో ఉద్యోగుల గొంతును వినిపించే సమర్థత గల వ్యక్తి విజయగౌరని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి సంపతి రావు కిషోర్ కుమార్, రాష్ట్ర కౌన్సిలర్ గుంట కోదండరావు, జిల్లా కార్యదర్శి కంచరాన రమేష్ తదితరులు ఉన్నారు.

## హనుమంతువాకలో ఘనంగా బాబా ఆలయ వార్షికోత్సవం

## - బాబాను దర్శించుకున్న ఎమ్మెల్యే వెలగపూడి



ఆరిలోవ, ఫిబ్రవరి 19, మేజర్ న్యూస్

జీవీఎంసీ,9 వ వార్డు హనుమంతువాక జంక్షన్ లో శ్రీ షిరిడి సాయి బాబు ఆలయ 28 వ వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు. కమిటీ ఆహ్వానం మేరకు తూర్పునియోజకవర్గం శాసనసభ్యులు వెలగపూడి రామకృష్ణ బాబు, 9 వ వార్డు ఇంచార్జి బుడుమూరి గోవింద్ ముఖ్య అతిధులు గా పాల్గొని బాబాను దర్శించుకుని, తీర్థప్రసాదాలు స్వీకరించి భక్తులకు అన్న ప్రసాదాన్ని వడ్డించారు ఈ కార్యక్రమం లో తూర్పునియోజకవర్గం ఐటీడీపి ఇంచార్జి బాదరు బాలరాజు, 9 వ వార్డు ప్రధాన కార్యదర్శి గెడ్డవలస వెంకట్రావు, విశాఖ పార్లమెంట్ ఆర్గనైజింగ్ కార్యదర్శి ఒమ్మి పోలరావు, 9 వ వార్డు మహిళా అధ్యక్షురాలు బుడుమూరి భూలక్ష్మి, ఆలయ కమిటీ సభ్యులు , భక్తులు పాల్గొన్నారు.

# చైతన్య చొరవతో కదలిన రెవెన్యూ యంత్రాంగం.

## - కంబకాయ చెరువు ఆక్రమణను అడ్డుకున్న వయనం.





నరసన్నపేట ఫిబ్రవరి 19 మేజర్ న్యూస్:

నరసన్నపేట మండలం కంబకాయ గ్రామంలో స్థానిక టిడిపి నాయకులు చెరువుకు భూభాగాన్ని ఆక్రమించుకుంటున్నారని వెంటనే చర్యలు చేపట్టాలని పోలాకి జడ్పిటిసి సభ్యులు, నియోజకవర్గ యువ నాయకులు ధర్మాన కృష్ణ చైతన్య నరసన్నపేట తహసిల్దార్ కి ఫోన్ ద్వారా ఫిర్యాదు చేశారు. వెంటనే స్పందించిన తాహసిల్దార్ రెవెన్యూ సిబ్బందిని ఆక్రమిత స్థలము దగ్గరకు పంపించి పనులను అడ్డుకున్నారు. గతంలో నీరు చెట్టు పనుల్లో భాగంగా ఆక్రమితి చెరువు పొలాలను తొలగింపు చేపట్టిన నాయకులు ప్రస్తుతం ఆక్రమించేందుకు ప్రయత్నిస్తున్నారని, స్థానిక వైసీపీ నాయకులు ఆరోపించారు. ప్రస్తుతానికి ఆగిన ఆక్రమణ పనులు మళ్లీ ప్రారంభిస్తారని, రెవెన్యూ అధికారులు శాశ్వత పరిష్కారం చూపించాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

# ద్విచక్ర వాహనదారులకు హెల్మెట్ ధారణ తప్పనిసరి చేయాలి

## -రహదారి భద్రతపై ప్రజలకు అవగాహన కల్పించాలి -జిల్లా కలెక్టరు విజయ క్రిష్ణన్

అనకాపల్లి ప్రతినిధి, ఫిబ్రవరి 19, మేజర్ న్యూస్:



జిల్లాలో ద్విచక్ర వాహనాలు నడిపే వారికి హెల్మెట్ ధారణ తప్పనిసరి చేయాలని జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్ అన్నారు. బుధవారం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో జాతీయ రహదారి భద్రతా సమన్వయ కమిటీ జిల్లా స్థాయి సమావేశం జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ట్రాఫిక్ సిగ్నల్స్ దగ్గర లైటింగు ఏర్పాటు చెయ్యాలని, స్పీడ్ బ్రేకర్లు దగ్గర కలర్ పెయింటింగ్ వెయ్యాలని సూచించారు. జిల్లాలో ఇప్పటివరకు రాష్ట్ర, జాతీయ రహదారులలో జరిగిన రోడ్డు ప్రమాధాలు, ప్రమాదం వలన చనిపోయిన వారి సమగ్ర వివరాలను మరియు మండలాల వారిగా తదుపరి జరిగే సమావేశానికి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. ప్రమాదాల వలన చనిపోయిన వారికి పరిహారం త్వరతగతిన అందేవిదంగా చర్యలు తీసుకోవాలన్నారు. రోడ్డు ప్రమాదాలు ఏ కారణం వలన జరుగుతున్నాయో ప్రమాద స్థలానికి వెళ్లి పరిలించాలన్నారు. హెల్మెట్ వినియోగం తప్పనిసరి చేయాలని, ధరించని వారికి అపరాధ రుసుము వసూలుచేయాలని సూచించారు. హెల్మెట్ ధరించకుండా వాహనాలు నడపడం, అతివేగం వలన జరిగే ప్రమాదాల గురించి అందరికీ అవగాహన కల్పించాలని, పోస్టర్లను అతికించాలని, సైన్ బోర్డులను ఏర్పాటు చేయాలన్నారు. కూడళ్లలోను, తరచు ప్రమదాలు జరిగే ప్రదేశాల వద్ద సి.సి. టి వి కెమెరాలను ఏర్పాటు చెయ్యాలని తెలిపారు. రహదారి ప్రమాదాలు జరిగిన వెంటనే ప్రజలు స్పందించి క్షతగాత్రులను తక్షణమే దగ్గరలోని ఆసుపత్రిలో చేర్పించాలని తెలిపారు. ప్రమాదాలలో గాయపడిన వారిని సకాలంలో ఆసుపత్రిలో చేర్చి వైద్యం అందేలా చూసే వారికీ అవార్డులను ప్రకటించాలని, ఇందుకు స్థానిక ఎంపీడీఓ, ఎస్హెచ్ఓల వద్ద రిజిస్ట్రేషన్ చేసుకునేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. ప్రమాదకర రహదారులు, మలుపుల వద్ద ముందుగా గుర్తించే ప్రమాద హెచ్చరికల బోర్డులను ఏర్పాటుచేయాలన్నారు. జిల్లాలో రహదారి ప్రమాదాలను పూర్తిగా నివారించాలని, ఇందుకు పటిష్టమైన భద్రతా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రమాదాల నివారణకు ప్రజల్లో చైతన్యం రావాలని, ఇందుకు అవసరమైన ర్యాలీలను, ప్రత్యేక అవగాహనా కార్యక్రమాలను చేపట్టి ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు జిల్లా రవాణా శాఖ అధికారి వి. మనోహర్ మాట్లాడుతూ జిల్లాలో ప్రమాదాల సంఖ్య గణనీయంగా తగ్గిందని, ప్రమాదాలను పూర్తిగా నివారించేందుకు జిల్లా యంత్రాంగంతో సమన్వయం చేసుకొని కృషి చేస్తామన్నారు. ఇప్పటికే హెల్మెట్ ధారణ చేయనివారిని, స్పీడ్ గా వాహనాలు నడిపే వారిని, రాంగ్ రూట్ లలో నడిపే వారిని, లైసెన్స్ లేకుండా వాహనాలు నడిపేవారిని గుర్తించి అపరాధ రుసుమును విధించడం జరుగుతుందని తెలిపారు. రహదారి భద్రతపై ప్రజలను చైతన్య పరచడం జరుగుతుందని, లారీ, ఆటో డ్రైవర్లు, ఆర్టిసి డ్రైవర్లకు అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. పోలీస్ యంత్రాంగం తో సమన్వయం చేసుకుంటూ అవగాహనా కార్యక్రమాలను చేపడుతున్నట్లు ఆయన తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా.పి రవి కుమార్, జిల్లా ట్రాఫిక్ రికార్డు బ్యూరో డి ఎస్పీ వి.మోహన్ రావు, రోడ్లు భవనాల శాఖ డి ఇ విద్యా సాగర్, జి వి ఎమ్ సి అధికారులు, జాతీయ, రాష్ట్ర రహదారుల అధికారులు, మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్లు, పోల్సి ఇన్స్పెక్టర్లు, ఇతర శాఖాధికారులు, కమిటి సభ్యులు, పోలీస్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఆలయం ముసుగులో కబ్జాలు

## - ప్రభుత్వ స్థలాల ను ఆక్రమిస్తే కఠిన చర్యలు తప్పవు - పశు సంవర్ధ శాఖ ల్యాండ్ ప్రొటెక్షన్ డి.డి డాక్టర్. నీలయ్య

ఆరిలోవ, ఫిబ్రవరి 19, మేజర్ న్యూస్



జీవీఎంసీ, 12 వ వార్డు తోట గరువు కు వెళ్లే దారిలో నూతనంగా నిర్మించిన బ్రిడ్జిని అనుకొని ఉన్న పశుసంవర్ధ శాఖకు చెందిన ప్రభుత్వ స్థలాన్ని కబ్జా చేసేందుకు కొందరు వ్యక్తులు ఆలయం పేరుతో శివలింగని ఏర్పాటుచేసి, కబ్జా చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు. ఆ స్థలంలో పెట్టిన ప్రభుత్వ బోర్డులను , అడ్డుగా కట్టిన కర్రలను తొలగించి ఆక్రమించడానికి ప్రయత్నిస్తుండగా పశుసంవర్ధక శాఖ,ల్యాండ్ ప్రొటెక్షన్ డి. డి డాక్టర్. నీలయ్య ఆదేశాల మేరకు సిబ్బంది బుధవారం ఆలయం పేరుతో ఏర్పాటుచేసిన బోర్డులను పూర్తిగా తీసివేశారు. అంతేకాక ఆ స్థలం చుట్టూ ప్రభుత్వ బోర్డులను ఏర్పాటు చేశారు. శివలింగం పేరుతో ఏర్పాటుచేసిన ఆక్రమణను త్వరలోనే తొలగిస్తామని పేర్కొన్నారు. ఆ స్థలాన్ని ఆక్రమించడానికి చూస్తే ఎంతటి వాడికైనా కఠిన చర్యలు

# పలు కార్యక్రమాలను పరిశీలించిన ఐ టి డి ఎ పీఓ ఆశుతోష్ శ్రీ వాస్తవ.



గుమ్మలక్ష్మీపురం, ఫిబ్రవరి 19,(మేజర్ న్యూస్).

పార్వతీపురం ఐటీడీఏ పరిధిలో జరుగుతున్న పలు కార్యక్రమాలను పార్వతీపురం ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారి అశుతోష్ శ్రీవాస్తవ బుధవారం ఆకస్మిక తనిఖీ చేశారు. కురుపాం, గుమ్మలక్ష్మీపురం మండలాల్లో బుధవారం పర్యటించారు. తొలుత కురుపాం ఎంపీడీఓ కార్యాలయాన్ని సందర్శించిన ఆయన మండలంలో నిర్మితమవుతున్న పీఎం జన్ మన్ గృహాలపై మండల స్థాయి సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. గృహ నిర్మాణాలలో నిర్లక్ష్యం చేయకుండా త్వరితగతిన ఇంటి నిర్మాణాలు పూర్తిచేయాలని జియ్యమ్మవలస, కురుపాం మండల ఇంజనీరింగ్ అసిస్టెంట్లను పీఓ ఆదేశించారు. అనంతరం మహిళా సంఘ సభ్యులకు పెసా చట్టంపై అవగాహన కల్పించారు. అనంతరం ఆయన గుమ్మలక్ష్మీపురం మండలం, గిరిజన సంక్షేమ ఆశ్రమోన్నత పాఠశాల,టిక్క బాయ్ ను సందర్శించి, విద్యార్థులతో ముచ్చటించి, సహపంక్తి భోజనం చేశారు. అక్కడి నుంచి గుమ్మలక్ష్మీపురం మండలం, ఎస్.కె. పాడు గ్రామం నందు గల హెచ్.ఎన్. టి.సిని సందర్శించి, గతంలో పూర్తయిన వాటర్ షెడ్ పనులను పరిశీలించి, వాటి వినియోగాన్ని అడిగి తెలుసుకున్నారు. నేషనల్ వాటర్ అవార్డు 2024నకు నామినేట్ కాబడిన గుమ్మలక్ష్మీపురం మండలం మంగళాపురం, పెదకర్జ గ్రామాల్లో చేపడుతున్న రాక్ ఫిల్ డ్యామ్, డగౌట్ పాండ్, పెరకొలేషన్ ట్యాంక్ పనులను పర్యవేక్షించి సంబంధిత గ్రామ వాటర్ షెడ్ కమిటీ చైర్మన్, సభ్యులతో మాట్లాడి పనుల తీరుతెన్నులపై ఆరా తీశారు. ఈయన వెంట వాటర్షెడ్ ఏపీడి ఆర్.సురేష్ నాయుడు, ప్రాజెక్ట్ ఆఫీసర్ ఆర్.పోలి నాయుడు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





## కుష్టు రోగులకు విద్యార్థుల వితరణ



చీపురుపల్లి ఫిబ్రవరి 19 మేజర్ న్యూస్:

విద్యార్థులు రోజువారి ఖర్చుల్లో దాచుకున్న మొత్తాన్ని సహృదయంతో ముందుకు వచ్చి కుష్ఠు వ్యాధిగ్రస్తులకు ఆపన్న హస్తం అందించారు. మండలంలోని మెట్టపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు చేయి చేయి కలిపి తల్లిదండ్రుల సహాయం, టీచర్స్ సహకారంతో విరళాలు సేకరించి లెప్రసి అంగవైకల్యం నివారణకు రూ.17,068 లెప్రా సొసైటీ సంస్థ కు సోమవారం ప్రధానోధ్యాయులు చేతులు మీదగా అందించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోధ్యాయులు తేజస్విని మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు సామాజిక స్పృహ బాధ్యతల పట్ల విద్యార్థి దశ నుండే నేర్చుకోవటం చాలా సంతోషంగా ఉందన్నారు. అనంతరం విరాళం రూ. 17,068 లెప్రా సొసైటీ ఫండ్రైసింగ్ ఎగ్జిక్యూటివ్ లెంక రమణ కు అందజేశారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గున్నారు.

## ప్రమాదాలు నివారించటమే ధ్యేయం

**- లైసెన్స్ లేకపోతే కఠిన చర్యలు తప్పవు - ఎస్పీ ఆదేశాల మేరకు పటిష్ట చర్యలు - ట్రాఫిక్ ఎస్.ఐ ఎస్. సోమశేఖర్**



శ్రీకాకుళం టౌన్, ఫిబ్రవరి 19, మేజర్ న్యూస్:

రోడ్డు ప్రమాదాలు నివారించటమే ధ్యేయంగా ట్రాఫిక్ నిబంధనలు పటిష్టం చేశామని, జిల్లా ఎస్పీ మహేశ్వర రెడ్డి ఆదేశాలమేరకు నిరంతరం రోడ్డు ప్రమాదాలపై అవగాహన కల్పిస్తున్నామని, లైసెన్సు లేకపోయినా, మద్యపానం సేవించి వాహనాలు నడిపేవారిపై కఠిన చర్యలు తప్పవన్నారు. అలాగే ట్రిపుల్ రైడింగ్, మైనర్లు వాహనాలు నడిపి పట్టుబడితే తగిన మూల్యం చెల్లించుకోవాలని, మైనర్లు పట్టుబడితే తల్లితండ్రులకు, మైనర్లకు కౌన్సిలింగ్ చేసి బాధ్యతాయుతంగా ఉండేలా అవగాహన కల్పిస్తామన్నారు. వాహన చోదకులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, నిదానమే ప్రధానమని సూక్తిని ప్రతీ ఒక్కరూ పాటిస్తే భారీ ప్రమాదాలను నివారించవచ్చున్నారు. ఈ రోజు విధి నిర్వహణలో భాగముగా స్థానిక ఏడు రోడ్ల కూడలి వద్ద డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహించామని, టూ వీలర్స్, ఆటో, ఫోర్ వీలర్స్ వాహనచోదకులకు కౌన్సెలింగ్ నిర్వహించామన్నారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఎస్.ఐ సోమేశ్వరరావు, ట్రాఫిక్ కానిస్టేబుల్ సింహాచలం, ఈశ్వర్ రావు తదితరులు పాల్గొన్నారు.

## జ్ఞాన జ్యోతి శిక్షణ కార్యక్రమాన్ని సందర్శించిన సమగ్ర శిక్ష అడిషనల్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ తేజశ్వరరావు.



సీతానగరం ఫిబ్రవరి 19 మేజర్ న్యూస్.

మండలంలో జోగంపేట కేజీబీవీ పాఠశాలలో అంగన్వాడీ టీచర్ మండల విద్యాశాఖ అధికారి జి సూర్యదేవుడు ఆధ్వర్యంలో జరుగుతున్న జ్ఞాన జ్యోతి రెండో రోజు శిక్షణ కార్యక్రమాన్ని. సమగ్ర శిక్ష అడిషనల్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ తేజశ్వరరావు సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శిక్షణ లో భాగంగా ప్రతీ ఒక్కరు సమయ పాలన పాటించాలని, కొత్త విషయాలు నేర్చుకొని, పిల్లలకు నేర్పించాలని వివరించారు. ఈ కార్యక్రమంలో ఏపీవో హరిప్రసాద్, ,కేజీబీవీ ప్రిన్సిపాల్ సంధ్య, అంగన్వాడి సూపర్వైజర్ పూర్ణిమ, సిబ్బంది కూర్మినాయుడు, రవి, గణపతి లు పాల్గొన్నారు

## నేడు పరశురాం పాత్రో పుస్తకావిష్కరణలి



శ్రీకాకుళం టౌన్, ఫిబ్రవరి 19, మేజర్ న్యూస్:

సర్ రావు బహదూర్ అన్నెపు పరశురాం పాత్రో జీవిత చరిత్ర పుస్తకావిష్కరణ ఫిబ్రవరి 20వ తేదీన శాంతి కన్వెన్షన్ హాల్లో జరుగుతుందని దాన్ని జయప్రదం చేయాలని పుస్తక కమిటీ చైర్మన్ బుడుమూరు శ్రీరామమూర్తి పేర్కొన్నారు. బుధవారం ఓ ప్రైవేటు సమావేశ మందిరం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా రచయిత గూన అప్పారావు మాట్లాడుతూ సంస్కరణలకు ఆద్యుడు, సంఘసంస్కర్త, ఉద్యమ నేత అన్నెపు పరశురాం పాత్రో జీవిత చరిత్ర పుస్తకావిష్కరణ కార్యక్రమాన్ని అందరూ జయప్రదం చేయాలన్నారు. ఈ సందర్భంగా బూర్జ వైస్.ఎంపీపీ బుడుమూరు సూర్యరావు మాట్లాడుతూ అనేక విశేషాలతో కూడిన పుస్తకాన్ని పరిశోధనాత్మకంగా అనేకంశాలను వెలికి తీసి మొట్టమొదటిసారిగా ఈ పుస్తకాన్ని భవిష్యత్ తరాలకు అందజేయడం కోసం కృషిచేస్తున్న రచయిత గూన అప్పారావుకు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా విజిలెన్స్ అండ్ మోనటరింగ్ కమిటీ మెంబర్ బి.వి.ఎస్.ఎన్.రాజు మాట్లాడుతూ పుస్తకావిష్కరణ కార్యక్రమం ఆమదాలవలస ఎమ్మెల్యే, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర పబ్లిక్ అండర్ టేకింగ్ కమిటీ (పి.యు.సి.) చైర్మన్ కూన రవికుమార్ చేతుల మీదుగా ఆవిష్కరణ నిర్వహిస్తున్నామన్నారు. అన్నెపు పరశురాం పాత్రో తన జీవితకాలంలో అనేక సంస్కరణలకు ఆధ్యుడని అట్లాంటి మహనీయుని చరిత్రను భవిష్యత్ తరాలకు అందజేయడం కోసం కృషి చేసే క్రమంలో అనేకమంది పెద్దలు పురుషోదకులు సహాయ సహకారాలు అందించిన వారందరికీ ఆయన కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ప్రముఖ సామాజిక కార్యకర్త, కళింగ కల్చరల్ క్లబ్ మెంబర్ సీపాన రామారావు మాట్లాడుతూ గురువారం జరిగే అన్నెపు పరశురాం పాత్రో పుస్తకావిష్కరణ మహోత్సవానికి పాల్గొని జయప్రదం చేయాలని ఆయన కోరారు.

## ఎమ్మెల్సీ ఎన్నికలలో సూక్ష్మ పరిశీలకుల పాత్ర కీలకం

**-జిల్లా రెవెన్యూ అధికారి వెంకటేశ్వరరావు**



శ్రీకాకుళం, ఫిబ్రవరి 19, మేజర్ న్యూస్:

ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలలో సూక్ష్మ పరిశీలకులు (మైక్రో అబ్జర్వర్ల) పాత్ర కీలకమని సహాయ ఎన్నికల అధికారి, జిల్లా రెవెన్యూ అధికారి వెంకటేశ్వరరావు తెలిపారు. సూక్ష్మ పరిశీలకులతో బుధవారం జిల్లా కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో మొదటి దశ శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల నియమావళిని ఖచ్చితంగా అనుసరించాలని సూచించారు.ఎన్నికల ప్రక్రియలో సూక్ష్మ పరిశీలకుల పాత్ర చాలా కీలకమని, వారు ఎన్నికల నియమాలను, నిబంధనలను క్షుణ్ణంగా అర్థం చేసుకోవాలని సూచించారు. ఎన్నికల సమయంలో ఎలాంటి పొరపాట్లు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, ఏవైనా అనుమానాలు ఉంటే అధికారులను సంప్రదించాలని సూచించారు. ఎన్నికల ప్రక్రియను నిశితంగా పరిశీలించాలన్నారు. శిక్షణలో కలెక్టరేట్ ఏవో సూర్యనారాయణ, సూపరింటెండెంట్ రాజేశ్వరరావు, పలువురు బ్యాంకు ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

## పల్లె పండుగ పనుల్లో వేగం పెంచండి

**-కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్**



శ్రీకాకుళం, ఫిబ్రవరి 19, మేజర్ న్యూస్:

పల్లె పండుగ కార్యక్రమంలో మంజూరైన పనులన్నింటినీ ఈ నెల చివరి వారం నాటికి పూర్తిచేసి బిల్లులు అప్లోడ్ చేయాలని కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ ఆదేశించారు. బుధవారం కలెక్టర్ కార్యాలయం నుంచి జిల్లాలోని ఎంపీడీవోలు, తహసిల్దార్లు, పంచాయతీరాజ్, డ్వామా అధికారులతో మండలాల వారిగా పల్లె పండుగ లో చేపట్టిన అభివృద్ధి పనుల పురోగతిపై కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా అధికారులతో కలసి సమీక్ష చేశారు. మండలాలవారీగా మంజూరైన, పూర్తయిన పనులు, బిల్లులు మంజూరు, పెండింగ్ పనుల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఇప్పటికే మంజూరైన రహదారులు, కల్వర్టులు, డ్రైనేజీ కాలువల నిర్మాణ పనులు నూరు శాతం పూర్తిచేసి బిల్లులు వెంటనే పంపించాలని స్పష్టం చేశారు. ఆర్థిక సంవత్సరం ముగియక ముందే, నిధులు వెనక్కు వెళ్లక ముందే చొరవ తీసుకుని పని చేయించాలని ఆదేశించారు. పంచాయతీ రాజ్ అధికారులకు నిర్దేశించిన వారం వారం పనులు లక్ష్యాలపై వివరాలు అడిగి పనుల ప్రగతిలో పూర్తిగా వెనుకబడిన కొత్తూరు, వజ్రపు కొత్తూరు, టెక్కలి మండలాల అధికారులపై కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. చేపడుతున్న పనుల సమాచారాన్ని రోజువారి నివేదిక ద్వారా సమర్పించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. పనుల నిర్వహణలో ఏమైనా సమస్యలుంటే సంబంధిత అధికారుల దృష్టికి వెంటనే తీసుకురావాలని సూచించారు.సొంత భవనాలు ఉన్న అంగన్వాడీ కేంద్రాలకు మరుగుదొడ్లు, తాగునీటి వసతుల కల్పన పనులు త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. నిధుల కేటాయింపుతో పాటు పనుల బాధ్యతను ఆర్ డబ్ల్యూఎస్ కు అప్పగించిందని, ఆ శాఖ అధికారులతో సమన్వయం చేసుకుని త్వరితగతిన పనులు పూర్తయ్యేలా చూడాలని ఐసిడిఎస్ పీడీ ని ఆదేశించారు. విధుల్లో అలసత్వం చూపుతున్నారని పాతపట్నం అర్డబ్ల్యూఎస్ ఏఈ పై ఆగ్రహం వ్యక్తం చేశారు. జిల్లాలో 60 శాతం పనులు మాత్రమే పూర్తవడం పట్ల ఎస్ఈ నుంచి వివరణ అడిగారు. రూ.50 లక్షలకు పైగా బిల్లులు ఎందుకు అప్లోడ్ చేయలేక పోతున్నారని ఆయనను ప్రశ్నించారు. కొత్తూరులో 18 అంగన్వాడీ కేంద్రాలకి విద్యుత్ కనెక్షన్లు ఇవ్వడంలో జాప్యం జరుగుతుండటం పట్ల కారణాలు అడిగి తెలుసుకున్నారు.ఈ సమావేశంలో ఇంకా మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో మెటీరియల్ కాంపోనెంట్ గురించి, ప్రధాన మంత్రి సూర్య ఘర్, గ్రామ వార్డు సచివాలయ వ్యవస్థ (జీ.ఎస్.డబ్ల్యూ.ఎస్.)-హాజరు, సర్వేల స్థితి, పారిశుద్ధ్యం, రెవెన్యూ సదస్సులు, రీసర్వే గ్రామ సభల విశ్లేషణ, ఐ.వీ.ఆర్.ఎస్. కాల్ల విశ్లేషణ, గృహ స్థలాల పునఃపరిశీలన, అభ్యంతరం లేని ఆక్రమణల క్రమబద్ధీకరణ వంటి అంశాలను సమీక్షించారు. ఎచ్చెర్ల మండలంలో సచివాలయ ఉద్యోగుల హాజరు 46 శాతం మాత్రమే ఉండటం పట్ల తీవ్రంగా పరిగణించాల్సి ఉంటుందని హెచ్చరించారు. ఇకపై ఏ మండలంలోనైనా సచివాలయ ఉద్యోగుల హాజరు 70 శాతం కంటే తక్కువ ఉంటే ఆయా ఎంపీడీవోల కు షోకాజ్ నోటీసు జారీ చేయాలని ఆదేశించారు. జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్, ప్రత్యేక ఉప కలెక్టర్ పద్మావతి, జడ్పీ సీఈఓ శ్రీధర్ రాజా, సీపీవో ప్రసన్నలక్ష్మి, డిపీవో భారతి సౌజన్య, వ్యవసాయ శాఖ అధికారి కోరాడ త్రినాధ స్వామి, డిఎంహెచ్ఓ టీవీ బాలకృష్ణ, ఐసిడిఎస్ పీడి బి.శాంతి శ్రీ తదితరులు హాజరయ్యారు.

## అతని నేత్రాలు సజీవం.

శ్రీకాకుళం, ఫిబ్రవరి 19, మేజర్ న్యూస్:



శ్యామ్ పాలెం గ్రామానికి చెందిన లొడ్డు పాపారావు 58 సంత్సరాలు మృతి చెందారు. వారి నేత్రాలను దానం చేయాలని నిర్ణయించుకున్నారు ( భార్య-రాధ దేవి ,కొడుకు- అయ్యప్ప దేవ్, %వీ.వా.దీ%. శాస్త్రి) డి .రమేష్ రెడ్ క్రాస్ చైర్మన్ జగన్మోహనరావు తెలియజేసారు. దాంతో మగటపల్లి కళ్యాణ్ నేత్ర సేకరణ కేంద్రం ఐ టెక్నీషియన్ పూతి .సుజాత , జి.పవన్ కుమార్ ల ద్వారా అతని కార్నియాలు సేకరించి విశాఖపట్నంలోని ఎల్.వి.ప్రసాద్ నేత్ర సేకరణ కేంద్రానికి అందజేశారు. వారి మృతికి సంతాపం తెలియజేస్తూ దాత కుటుంబ సభ్యులను రెడ్ క్రాస్ ఛైర్మన్ జ గ న్మో వా న రా వు , సె క్ర ట రీ %దీ%.మల్లేశ్వరరావు , ట్రెజరర్ దుర్గా శ్రీనివాస్ మరియు ఇతర సభ్యులు అభినందించారు. ప్రస్తుత కాలంలో నేత్రదానం పై అవగాహన,చైతన్యం ప్రజల్లో బాగా పెరుగుతుందని, ఈ విధంగా నేత్రదానం ద్వారా మరొకరికి ఈ ప్రపంచాన్ని చూసే అవకాశం కలుగుతుందని, అంధత్వ రహిత సమాజ స్థాపనకు యువత,ప్రజలు కృషి చేయాలని అన్నారు.నేత్ర దానం చేయాలనుకునే వాళ్ళు 78426 99321 నంబరుకు కాల్ చేయాలని కోరారు.

## రెస్కో ను పునరుద్ధరించాలి: ఎమ్మెల్యే



చీపురుపల్లి ఫిబ్రవరి 19 మేజర్ న్యూస్:

ఇప్పటివరకు ఏపీ ఈపి డీసీఎల్ లో కొనసాగుతున్న ఆర్ ఈ సీ ఎస్ ను పునరుద్ధరించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి చీపురుపల్లి శాసన సభ్యులు కిమిడి కళా వెంకట్రావు విజ్ఞప్తి చేశారు. అమరావతి సచివాలయంలో ఈ మేరకు బుధవారం ఆయన చంద్రబాబుతో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా చీపురుపల్లి నియోజకవర్గానికి సంబంధించి పలు సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి కళా వెంకట్రావు తీసుకువెళ్లారు. ప్రధానంగా చీపురుపల్లి ఆర్ఈసీఎస్ ను పునరుద్ధరించాలని సీఎం ని కోరినట్లు వివరించారు. ఏపీ ఈపి డీసీఎల్ లో కొనసాగుతున్న చీపురుపల్లి ఆర్ ఈ సీ ఎస్ ను యధావిధిగా కొనసాగించడం ద్వారా ప్రజలకు ఎంతో ప్రయోజనం కలుగుతుందని ఆయన సీఎం కి వివరించారు. ఎన్నికల హామీలలో భాగంగా ప్రజలకు ఇచ్చిన హామీని కూడా తద్వారా అమలు చేసినట్టు అవుతుందని ఈ సందర్భంగా కిమిడి కళా వెంకట్రావు చంద్రబాబుకి తెలిపినట్టు చెప్పారు. అదేవిధంగా తోటపల్లి ప్రాజెక్టుకు సంబంధించి నియోజకవర్గ పరిధిలో చేపట్టనున్న పలు అభివృద్ధి కార్యక్రమాలకు నిధులు మంజూరు చేయవలసిందిగా సీఎంను కోరినట్లు స్థానిక ఎమ్మెల్యే కార్యాలయ వర్గాలు తెలిపాయి.

## నిర్మాణ పనుల్లో వేగం పెంచాలి కలెక్టర్ ఆదేశం

శ్రీకాకుళం, ఫిబ్రవరి 19, మేజర్ న్యూస్:



సమీకృత కలెక్టరేట్ నిర్మాణ పనులను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ అన్నారు. నూతన కలెక్టరేట్ ఆవరణలో జరుగుతున్న పార్కింగ్, సెక్యూరిటీ, ప్రహరీ నిర్మాణం తదితర పనుల వివరాలను బుదవారం ఆయన అడిగి తెలుసుకున్నారు. కలెక్టరేట్‌లో అంతర్గతంగా నిర్మిస్తున్న రోడ్డు డివైడర్ పనులను దగ్గరుండి పరిశీలించిన కలెక్టర్, నాణ్యతలో రాజీ లేకుండా నిర్మాణాలు పూర్తి చేయాలని కాంట్రాక్టు ప్రతినిధులకు సూచించారు. సమీకృత కలెక్టరేట్ నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు.

## పాకలపాటి రఘువర్మకు మొదటి ప్రాధాన్యత ఓటు వేయండి ఎమ్మెల్యే విజయ్ చంద్ర

సీతానగరం ఫిబ్రవరి 19 మెజార్ న్యూస్:



.ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎంఎల్సీ అభ్యర్థిగా ఏపిటీఎఫ్ తరపున శాసనమండలి ఉమ్మడి అభ్యర్థిగా పోటీచేస్తున్న పాకలపాటి రఘు వర్మకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక ఓట్ల మెజారిటీతో గెలుపించాలని ఎమ్మెల్యే బోనెల విజయచంద్ర కోరారు. పార్వతీపురం మండలంలోని నర్సిపురం, సీతానగరం మండలాల్లో బుధవారం మధ్యాహ్నం అయన ఎంఎల్సీ అభ్యర్థి తరపున ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అయన ఏపిటీఎఫ్ నాయకులతో కలిసి రఘు వర్మకు మొదటి (1) ఓటు వేయాలని ఉపాధ్యాయ పట్టభద్రులను అభ్యర్థించారు. కార్యక్రమంలో ఏపిటీఎఫ్ నాయకులు, తెదేపా నాయకులు రౌతు వేణుగోపాల్ నాయుడు. కే అరవింద్ .గొట్టపు వెంకట నాయుడు.టి.వెంకటప్ప నాయుడు. ఎస్ .హరిబాబు. బి ..శీను , ఎస్ శీను పాల్గొన్నారు.

## శ్రీ జ్ఞాన జ్యోతి " లీడ్ పేరెంట్ మీట్"..

నరసన్నపేట ఫిబ్రవరి 19 మేజర్ న్యూస్:



శ్రీ జ్ఞాన జ్యోతి లీడ్ పేరెంట్ మీట్ ను స్థానిక ఒక ప్రైవేట్ కళ్యాణ మండపంలో బుధవారం నిర్వహించారు. లీడ్ మేనేజ్మెంట్ సభ్యులు మిశ్రా ,వర్మ , కన్నబాబు , వాసవి, ఈ కార్యక్రమంలో పాల్గొని విద్యార్థులకు ఉపాధ్యాయులకు లీడ్ బెస్ట్ అచీవ్మెంట్ మెమొంటోస్ అందజేశారు. లీడ్ సిలబస్ యొక్క ప్రత్యేకతను వివరిస్తూ విద్యార్థుల ఉన్నతకి సంస్థ అవలంబిస్తున్న విధానాలను వివరించారు. ఈ సమావేనికి 400 మంది తల్లిదండ్రులు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో శ్రీ జ్ఞాన జ్యోతి స్కూల్ మేనేజ్మెంట్ వెలమల భాస్కర రావు , బోర రామారావు,తర్ర సత్యనారాయణ, పాగోటి లక్ష్మీ, ఉపాధ్యాయ బృందం ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

## ట్రాఫిక్ సమస్య చక్క దిద్దుతాం: సి.ఐ, జె. శ్రీనివాసరావు.

**-సూర్య కథనానికి స్పందనకు వందనం.**

నరసన్నపేట ఫిబ్రవరి 19 మేజర్ న్యూస్:



నరసన్నపేట పట్టణంలోని ట్రాఫిక్ సమస్యపై దృష్టి సారించి చక్క దిగుతామని సర్కిల్ ఇన్స్పెక్టర్ జె.శ్రీనివాసరావు తెలియజేశారు. సూర్య కథనంపై స్పందించిన ఆయన ఉదయం సాయంత్రం సమయాలలో ముఖ్య కూడలి ప్రాంతాలలో సిబ్బందిని నియమిస్తామని, రోడ్లపై తనిఖీలు నిర్వహిస్తానని సిఐ అన్నారు. పాఠశాల విద్యార్థులను తరలించే వాహనాలు తప్పనిసరిగా ట్రాఫిక్ నియమాలు పాటించాలని, పరిమితికి మించి విద్యార్థులతో రవాణా చేస్తున్న వాహనాలను గుర్తించి సీజ్ చేస్తామని హెచ్చరించారు. రోడ్లను ఆక్రమించుకుని వ్యాపారాలు నిర్వహించే వారిపై కఠిన చర్యలు చేపడతామని, రోడ్లపై పార్కింగ్ చేసే వాహనాలకు అపరాధ రుసుం విధిస్తామని, కళాశాల రహదారిలో భారీ వాహనాల రాకపోకలు ఉదయం సాయంత్రం సమయాలలో నిరోధించేందుకు ఏర్పాటు చేస్తామని అన్నారు. కళాశాలలు విడిచి పెట్టే సమయంలో రోడ్లపై బస్సులు నిలిపే వారిని గుర్తించి హెచ్చరిస్తామని సిఐ అన్నారు. ప్రజలందరూ ట్రాఫిక్ నియమాలను పాటిస్తూ పోలీస్ వారికి సహకరించాలని, ద్విచక్ర వాహనాలు నడిపేవారు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని సూచించారు.

# ఫ్లిప్‌కార్ట్ టాబ్లెట్ ప్రీమియర్ లీగ్ ప్రారంభం

**విశాఖపట్నం, ఫిబ్రవరి 19, మేజర్ న్యూస్:**

ఇ-కామర్స్ మార్కెట్‌ప్లేస్‌లలో ఒకటైన ఫ్లిప్‌కార్ట్ ఈ సంవత్సరం ఫ్లిప్‌కార్ట్ టాబ్లెట్ ప్రీమియర్ లీగ్ 2025 (టిపిఎల్ 2025) యొక్క మొదటి ఎడిషన్‌ను ఫిబ్రవరి 20వ తేదీ మధ్యాహ్నం నుండి ప్రారంభించనుందని ఆ సంస్థ ప్రతినిధి చెప్పారు. టిపిఎల్ 2025, సరసత లభ్యత పట్ల ఫ్లిప్‌కార్ట్ యొక్క నిబద్ధతను కొనసాగిస్తుందని అదే సమయంలో ప్రయాణంలో వినోదం కోసం పెరుగుతున్న డిమాండ్‌ను తీరుస్తుందన్నారు. ఈ ఎడిషన్ అగ్రశ్రేణి టాబ్లెట్‌లపై పరిశ్రమ ప్రముఖ డీల్‌లను అందిస్తుందని, దీని వలన వినియోగదారులు తమ బడ్జెట్‌ను పెంచకుండా వారి పరికరాలను అప్‌గ్రేడ్ చేసుకోవచ్చు అన్నారు."స్క్రీన్ బడా, సీన్ బడా" అనే నేపథ్యంతో, వినోదం, విద్య, ఉత్పాదకత టాబ్లెట్ అమ్మకాలకు కీలకమైన డ్రైవర్లు అని టిపిఎల్ 2025 హైలైట్ చేస్తుందని, ఓటిటి స్పోర్ట్స్ స్ట్రీమింగ్ వినియోగాన్ని పెంచడంలో ముఖ్యమైన పాత్ర పోషిస్తాయన్నారు.2023 మరియు 2024లో ప్రధాన క్రికెట్ సీజన్లలో టాబ్లెట్ శోధనలు 16-18 శాతం పెరిగాయని ఫ్లిప్‌కార్ట్ డేటా చూపిస్తుందని, ఈ ట్రెండ్‌ను గుర్తించి, టిపిఎల్ 2025 రాబోయే క్రికెట్ ఈవెంట్‌లతో సమానంగా ఉండేలా వ్యూహాత్మకంగా షెడ్యూల్ చేయబడిందన్నారు.

వినియోగదారులకు మెరుగైన వీక్షణ అనుభవం కోసం ప్రీమియం టాబ్లెట్‌లకు ప్రాప్యత ఉండేలా చూసుకుంటుందన్నారు.ఫ్లిప్‌కార్ట్ యొక్క టాబ్లెట్ ప్రీమియర్ లీగ్ 2025లో సామ్‌సంగ్ , లెనోవో , యాపిల్ , రియల్ మీ , వన్ ప్లస్ , రెడ్ మీ , ఎంఐ , పోకో , మరియు ఇన్ఫినిక్స్ వంటి అత్యధికంగా అమ్ముడైన బ్రాండ్‌లు ఉంటాయని తెలిపారు. ఇవి కస్టమర్‌లకు విభిన్న ఎంపికలను అందిస్తాయని, టాబ్లెట్‌లపై విభిన్న తరహా రాయితీలు అందిస్తామని తెలిపారు.

## పారవేసిన చెత్తను యంత్ర సహాయంతో
# సేకరించి అభివృద్ధి పరిచారు

**సారవకోట, ఫిబ్రవరి 19, మేజర్ న్యూస్:**

సారవకోట మండల కేంద్రంలో ప్రజలు కొన్నిసార్లు చెత్త సేకరణ వారికి చెత్త ఇవ్వకుండా కొన్ని బహిరంగ ప్రదేశాలలో విసిరి పారవేయడం వలన అవి కుప్పలు కుప్పలుగా ఉండి దుర్వాసన లుదోమలు తయారవడంతో పంచాయతీ విస్తరణ అధికారి ప్రభాకర్ పంచాయితీకార్యదర్శి లక్ష్మి గ్రామాల్లో సందర్శించే ఆ చెత్త కొప్పులు కనిపించడంతో యంత్రాలతో సారవకోటలో ఉన్న చెత్త సంపద తయారీ కేంద్రానికి తరలించారు ఇకపై ఆ విధంగా



ఇష్టానుసారం గా ప్రజలు ఎక్కడపడితే అక్కడ చెత్త పార పారవేసిన వారిపై పంచాయతీరాజ్ చట్ట ప్రకారం చర్యలు తీసుకోవలసి వస్తుందని హెచ్చరిం చారు ఆ చోట్ల హెచ్చరిక బోర్డులు పాతి పెడతామన్నారు రోజువారి చెత్త సేకరణ కు వచ్చిన అంబాసిడర్లకు చెత్త అందించాలని వాటి కోసమే ప్లాస్టిక్ బుట్టలు ఇచ్చామని ఇవి సద్వినియోగం చేసుకోవాలని కోరారు ఈ విషయంలో ప్రజలు గమనించి సహకరించాలని కోరారు బహిరంగ స్థలంలో ఇలా చెత్తను విసిరిపార వేయడం వలన అనేక రోగాలకు ప్రజలు గురి అవుతారని అశ్రద్ధ చేయరాదని తెలియజేశారు తెలిసి కూడా ప్రజలు కోరి కష్టాలు తెచ్చుకోవద్దని కోరారు.

## కరజాడ ఉన్నత పాఠశాలలో
# ఘనంగా ఇంగ్లీష్ భాషా వేడుకలు



**మెలియాపుట్టి. ఫిబ్రవరి 19. మేజర్ న్యూస్ :**

విద్యార్థులు ఇంగ్లీషు భాష పట్ల ఆసక్తి ఉంటే సులువుగా నేర్చుకోవచ్చునని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎల్. వెంకట్రావు అన్నారు. బుధవారం లాంగ్వేజ్ ఫెస్టివల్ లో భాగంగా విద్యార్థులు తయారుచేసిన వివిధ రకాల ప్రాజెక్టులను ప్రదర్శన చేశారు. వ్యాసరచన వక్తృత్వ మంచి చేతి వ్రాత , మరియు స్పెల్ బి పై పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు .విద్యార్థులు తయారుచేసిన ఇంగ్లీష్ పదజాలము, గ్రామరు సంబంధించిన అంశాలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఇంగ్లీషు ఉపాధ్యాయులు ఎల్ వీ చలం,టి శ్రీనివాసరావు, కే శ్రీరాములు, టి .గోపాలకృష్ణ ,ఆదినారాయణ, రామారావు ,యతిరాజ్ ,గణేష్ ,కుమార్, బాలరాజు, అర్జున్, బుడ్డు తదితరులు పాల్గొన్నారు.

# సబ్సిడీ పై అందుబాటులో పశుగ్రాస విత్తనాలు

## - పశుగ్రాస విత్తనాల పంపిణీ





**లక్కవరపుకోట, ఫిబ్రవరి 19, మేజర్ న్యూస్:**

రాష్ట్ర ప్రభుత్వం 75% సబ్సిడీ మీద లక్కవరపుకోట మండలానికి 400కిట్లు -2000 (2 టన్నులు) కేజీల సిజి ఎచ్ 24 ఎం ఎఫ్ జొన్న రకం గడ్డి విత్తనాలు ప్రభుత్వం సరఫరా చేసింది అని అవి ఆయా గ్రామ ఆర్ బి కె కేంద్రాల వద్ద అందుబాటులో ఉన్నాయని ఎల్ కోట పశువైద్యురాలు డాక్టర్ కె గాయత్రి బుధవారం విలేకర్లకు తెలిపారు ఒక్కో ప్యాకెట్ లో 5 కేజీలు ఉండగా .దాని పూర్తి ఖరీదు 460/-.అని సబ్సిడీ 345/- (75%) పోనూ రైతు కట్టవలసిన సొమ్ము 115/-.మాత్రమే అని పశుగ్రాస విత్తనాలు మండలం లోని ప్రతీ రైతు సేవా కేంద్రం లోనూ అందుబాటులో ఉన్నాయి అన్నారు కావాల్సిన రైతులు ఆయా రైతు సేవా కేంద్రాలలో ని పశు సంవర్ధక శాఖ సహాయకులను సంప్రదించ వలసిందిగా తెలియజేశారు.




# నేడు పుస్తక ఆవిష్కరణ

**ఆమదాలవలస, ఫిబ్రవరి 19, మేజర్ న్యూస్**

గూన అప్పారావు రచించిన రావు బహుదూర్ సర్ అన్నెపు పరుశు రాం పాత్రో జీవిత చరిత్రను కళింగ కల్చరల్ క్లబ్ ఆధ్వర్యంలో ఆమదాలవలస ఎమ్మెల్యే కూన రవికుమార్ చేతుల మీదుగా గురువారం ఆవిష్కరించనున్నట్టు పుస్తక ఆవిష్కరణ నిర్వాహక కమిటీ కమిటీ సభ్యుడు బుడుమూరు శ్రీరామమూర్తి ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమం గురువారం ఉదయం 10 గంటలకు ఆమదాలవలస మండలం అక్కివరం పంచాయతీ పరిధి కొత్త రోడ్డు వద్ద గల శాంతి కన్వెన్షన్ లో ఆవిష్కరించ బడుతుందని ప్రకటనలో తెలిపారు.

# 'భారత్ గౌరవ్ ట్రైన్'లో చార్ధామ్ యాత్ర

## - ఈ టూర్ మే 8, 2025న ప్రారంభం, బుకింగ్స్ ఓపెన్

**విశాఖపట్నం, ఫిబ్రవరి 19, మేజర్ న్యూస్:**

చార్ధామ్ యాత్రకు వెళ్లాలనుకునే వారి కోసం మొదటి 'భారత్ గౌరవ్ ట్రైన్' అందుబాటులోకి తీసుకు వచ్చినట్లు ఉత్తరాఖండ్ ప్రభుత్వ యూనిట్ గఢ్వాల్ మండల్ వికాస్ నిగమ్ లిమిటెడ్ (జీఎంవీఎన్) ప్రజా సంబంధాల అధికారి వీరేందర్ సింగ్ రాణా తెలిపారు. ఈ ప్రత్యేక పర్యాటక రైలు హరిద్వార్, యమునోత్రి, గంగోత్రి, కేదారనాథ్, బద్రీనాథ్ ప్రాంతాలను కవర్ చేస్తుందన్నారు. 16 రోజుల పూర్తి స్థాయి ప్యాకేజీ టూర్ మే 8, 2025న ప్రారంభం కానుందన్నారు. ప్రస్తుతం బుకింగ్‌లు తెరుచున్నాయని తెలిపారు. 1ఏసీ, 2ఏసీ, 3ఏసీ, స్లీపర్ కోచ్‌లు అందుబాటులో ఉన్నాయన్నారు. గమ్యస్థానాలు, మార్గాల గురించి సమాచారం ఉంటుందన్నారు. ఎంటర్టైన్మెంట్ సిస్టమ్, సీసీటీవీ కెమెరాలు, టూర్ మేనేజర్, హౌస్ కీపింగ్ సిబ్బంది, భద్రతా సిబ్బంది ప్రతి కోచ్‌లో ఉంటారన్నారు. ఈ సందర్భంగా ప్రముఖ పర్యాటక రైలు సేవా సంస్థ టూర్ టైమ్స్



రీజనల్ మేనేజర్ రమేశ్ అయ్యంగార్ మాట్లాడుతూ ఈ పవిత్ర యాత్రను భారతీయ రైల్వేలు, టూర్ టైమ్స్ భాగస్వామ్యంతో అందుబాటులోకి తీసుకు వస్తున్నామని తెలిపారు. ఈ ప్రత్యేక ప్యాకేజీలో సైట్ సీయింగ్, హోటల్ వసతి (రాత్రి బస ఉన్న ప్రాంతాల్లో) అందించబడుతుందన్నారు. యాత్ర మొత్తం రైలు లోపల, బయట హోటళ్లలో దక్షిణ భారతీయ భోజనం అందించబడుతుందన్నారు. ప్రయాణికులు తమ లగేజీని కోచ్‌లోనే ఉంచుకొని యాత్రా ప్రాంతాలను సందర్శించవచ్చని తెలిపారు. ఇది యాత్రను మరింత సౌకర్యవంతంగా మారుస్తుందన్నారు. వృద్ధులకు ఇది ప్రత్యేక టూర్ గా ఉంటుందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు ఎల్టీసీ, ఎల్ఎఫ్సీ సౌకర్యం ఉపయోగించుకోవచ్చన్నారు. రైల్వే మంత్రిత్వ శాఖ 33 శాతం సబ్సిడీ ఇస్తుందన్నారు. థర్డ్ ఏసీకి రూ. 70,500, సెకెండ్ ఏసీకి రూ. 75,500, ఫస్ట్ ఏసీకి రూ. 82,500, స్లీపర్ రూ.58,500 చార్జ్ కలదన్నారు. బుకింగ్, మరింత సమాచారం కోసం వెబ్‌సైట్: www.tourtimes.in, 9160021414 / 9160091414 మొబైల్ నెంబర్లలో సంప్రదించవచ్చన్నారు.

# అరకులోయ ఆసుపత్రిలో రెండోసారి అరుదైన శస్త్ర చికిత్స

## డాక్టర్ రాముకు గిరిజనుల కృతజ్ఞతలు

**అరకులోయ, ఫిబ్రవరి 19, మేజర్ న్యూస్:**

అరకులోయ ఏరియా ఆసుపత్రిలో మంగళవారం రెండోసారి అరుదైన శస్త్ర చికిత్స నిర్వహించారు. గత సంవత్సరం జూన్ 20వ తేదీన తొలిసారి అరుదైన శస్త్ర చికిత్స నిర్వహించిన స్థానిక వైద్య విధాన పరిషత్ ఏరియా ఆసుపత్రి జనరల్ సర్జన్, సూపరింటెండెంట్ లగుడు.రాము మరో మారు చాలెంజ్ గా తీసుకొని శస్త్ర చికిత్స నిర్వహించి విజయం సాధించారు. అప్పటి ఆసుపత్రి వైద్య సిబ్బంది సావిత్రి,రాంబాబు,ఉష సహకారముతో మండల పరిధిలోని దిబ్బవలస గ్రామ వాస్తవ్యురాలైన గిరిజన మహిళ సోడాపల్లి.తిమో(45) కడుపులో ఉన్న కణితిని తొలగించి బాధిత మహిళకు పునర్జన్మ నిచ్చిన వైద్యాధికారి రాము అదే తరహాలోనే శస్త్ర చికిత్స నిర్వహించి డుంబ్రిగుడ మండలం,బల్దగెడ్డ గ్రామానికి చెందిన పాంగి.చిలకమ్మ (43)అను పేరు గల గిరిజన మహిళ కడుపులో పెరిగిన కణితిని ఈనెల 18వ తేదీ మంగళవారం తొలగించారు. గత మూడు సంవత్సరాలుగా పొత్తి కడుపులో నొప్పి,వాపుతో బాధపడుతూ నరకం చూస్తున్న గిరిజన మహిళ చిలకమ్మ డాక్టర్ ను ఆశ్రయించి కంటతడి పెట్టుకుని తన బాధను చెప్పుకొని కాపాడాలని అభ్యర్థించింది.దీంతో డాక్టర్ రాము బాధిత మహిళకు ధైర్యం చెప్పిన కొద్ది రోజుల్లో చిలకమ్మ కడుపులోని 9 కిలోల పెద్ద 35ఐ25 సెంటీమీటర్ల అండాశయ కణితిని తొలగించారు.కణితి తొలగించే ప్రక్రియలో వైద్యాధికారికి మత్తు వైద్యుడు అప్పారావు, వైద్య సిబ్బంది మంగ, రాంబాబు సహకరించారు.ప్రాణాంతక వ్యాధుల బారినపడి విషమ పరిస్థితులను ఎదుర్కొంటున్న గిరిజన మహిళలకు శస్త్ర చికిత్సలు చేసి వారి ప్రాణాలను కాపాడుతున్న డాక్టర్ లగుడు. రాముకు గిరిజనులు కృతజ్ఞతలు తెలుపుతున్నారు.దారిద్రరేఖకు



దిగువనున్న వ్యాధిగ్రస్తులు మైదాన ప్రాంతంలోని కేజీహెచ్ ను ఆశ్రయించకుండా, వారి ఆర్థిక పరిస్థితులు తెలుసుకున్న ఆసుపత్రి సూపరింటెండెంట్,జనరల్ సర్జన్ లగుడు.రాము స్థానికంగా అందుబాటులో ఉన్న వైద్య పరికరాలను వినియోగించుకొని నిరుపేద గిరిజనుల దీర్ఘకాలిక వ్యాధులను నయం చేస్తుండడం పట్ల డాక్టర్ ను గిరిజన ప్రజా పతినిధులు,ప్రజా సంఘాల నిర్వాహకులు. రాజకీయ పార్టీల నాయకులు,గిరిజనులు అభినందిస్తున్నారు.అరకులోయ ఏరియా ఆసుపత్రిలో లగుడు.రాము డాక్టర్ గా పనిచేయడం అదృష్టంగా భావిస్తున్నట్టు వారు చెప్పారు.

## కష్టపడి పని చేసేవారికే
# పార్టీ పదవులు

## గండివలస, నాగేంద్రలకు సన్మానం

**కొత్తూరు ఫిబ్రవరి 19(మేజర్ న్యూస్)**

పార్టీ పటిష్టత ,మరియు అభివృద్ధికి కృషి చేసిన వారికి పార్టీ గుర్తింపు తోనే పదవులు వస్తాయని, అడిగితే వచ్చేవికావని మండల వైసీపీ నేత , కోపరేటివ్ సొసైటీ మాజీచైర్మన్ చింతాడ సూర్యనారాయణ అన్నారు. మండలం లోని మెట్టూరు లో సూర్యనారాయణ ఆధ్వర్యంలో వైసీపీ అధిష్టానం, మండల పార్టీ అధ్యక్షులుగా నియమించిన గండివలస ఆనందరావు, యస్ సి సెల్ జిల్లా కార్యదర్శి గంధవరపు నాగేంద్రలను సన్మానం చేశారు. ఈ



సందర్భంగా ఆయనమాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం లో పారదర్శకంగా సంక్షేమ పథకాలు పార్టీలకు అతీతంగా ఎటువంటిప్రలోభాలకు తలొగ్గకుండా అందించడం జరిగిందనిఅన్నారు. కూటమి ప్రభుత్వం అధికారం లోనికి వచ్చితొమ్మిది నెలలు గడుస్తున్న ప్రజలకు ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలు అమలు చేయకుండా మోసం చేస్తుంద ని , ఖరీఫ్ వరి ధాన్యం సీజన్ లో రైతులు వద్ద నుండిపూర్తి స్థాయిలో ధాన్యం కొనుగోలు చేయలేక పోయిందని కేవలం అరవై శాతం మాత్రమే కొనుగోలుచేసి చేతులు దులుపు కొందని ఆయన ఆరోపించారుసమావేశం లో పాల్గొన్న వైసీపీ నేత బూర్లె శ్రీని వాస రావు మాట్లాడుతూ మండలంలో అందరం కలసి కట్టుగా పనిచేసి పార్టీ పటిష్టత కృషి చేయాలని అన్నారు. మరికొద్ది రోజుల్లో స్థానిక సంస్థల ఎన్నికలుజరుగ నున్నాయని, ఇప్పటి నుండే కూటమి ప్రభుత్వం వైఫల్యాలు ప్రజల ముందు కు తీసుకొని వెళ్లి అధికారం చేపట్టే దిశగా కృషి చేయాలన్నారు.కూటమి ప్రభుత్వం సంక్షేమ పథకాలు అమలు చేస్తామని హామీలు ఇచ్చినా, ఇంతవరకు అమలుచేయలేక పోయిందని, హామీలు అమలు చేసిన పార్టీవైసీపేనని అన్నారు. కార్యక్రమంలో జిల్లా యస్ సిసెల్ కార్యదర్శి నాగేంద్ర, మండల పార్టీ అధ్యక్షులుగండివలస ఆనందరావు, చింతాడ సూర్యనారాయణ, బూర్లె శ్రీనివాస్, యార్లంకి ధర్మారావు, బోర ఆఫీసు ,నిమ్మగడ్డ కృష్ణమూర్తి, తీర్లంగి కృష్ణమోహన్ , వడమశ్రీనివాసరావు, యంపిటిసి లక్ష్మీనారాయణ, క్రిష్టియన్‌మైనార్టీ సెల్ జిల్లా కన్వీనర్ సొంట్యాన తమ్మి నాయుడు, మంగి నరసింహ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ కాలనీలో అక్రమ నిర్మాణాలు పై
# కొరడా జులుపించిన తహశీల్దార్ ఎం శ్రీను

**బొబ్బిలి, ఫిబ్రవరి 19: మేజర్ న్యూస్:**

బొబ్బిలి ఇందిరమ్మ కాలనీలో అక్రమ కట్టడాలు పై ఎట్టకేలకు రెవెన్యూ అధికారులు కొరడా జులుపించారు. ఈ మేరకు పట్టణం ఇందిరమ్మ కాలనీ గాంధీ విగ్రహానికి రోడ్డు లో తహశీల్దార్ కార్యాలయంలో వివాదాలు లో ఇండ్లు పట్టాలు స్థలం లో అనుమతులు లేకుండా రెండు ఫ్లోర్లు నిర్మాణము జరుగుతున్నయని తహశీల్దార్ ఎం శ్రీను కు సమాచారం



రావడంతో సిబ్బంది రెవెన్యూ ఇన్స్పెక్టర్ రామ్ కుమార్, సర్వేయర్ సతీష్ కుమార్ లు చేరుకొని అక్రమ నిర్మాణాలు నిలుపుదల చేయాలని సంబంధించిన విఆర్ఓ లలితను ఆదేశించారు.అలాగే అక్రమ నిర్మాణాలు జేసిబి తో కూల్చివేయాలని, అక్రమ నిర్మాణాలు పక్కన ఉన్న పునాదులను కూడా తొలగించాలని తహశీల్దార్ ఎం శ్రీను రెవెన్యూ ఇన్స్పెక్టర్ రామ్ కుమార్ ను ఆదేశించారు. అక్రమ నిర్మాణాలు జరుగుతుంటే ఏం చేస్తున్నారని గ్రామ రెవెన్యూ అధికారి లలితపై ఆగ్రహం వ్యక్తం చేశారు. తక్షణమే అక్రమ నిర్మాణాలు తొలగించాలని ఆదేశించారు.

# రంగస్థల కళాకారులు ప్రోత్సహించాలి

## - కళాకారుల సంఘం అధ్యక్షుడు తమ్మినేని విద్యాసాగర్

**ఆమదాలవలస, ఫిబ్రవరి 19, మేజర్ న్యూస్**

జిల్లాలో రంగస్థల కళాకారులను ప్రభుత్వం ప్రోత్సహించాలని నియోజవర్గం కళాకారుల సంఘం అధ్యక్షులు తమ్మినేని విద్యాసాగర్ అన్నారు. బుధవారం తన నివాసంలో కళాకారుల తో మాట్లాడుతూ ఇటీవల జరిగిన తెలుగు రాష్ట్రాల జాతీయ నాటక పోటీలను ఘనంగా నిర్వహించడంపై సంతోషం వ్యక్తం చేశారు. ఈనాటిక పోటీలకు ప్రోత్సహించిన కళాకారులను, నాయకులను అభినందించారు. కళాకారులను ప్రభుత్వం ప్రోత్సహించి తగిన ప్రోత్సకాలు ఇవ్వాలని అన్నారు. రంగస్థల కళాకారులను ప్రభుత్వం ఆదుకోవాలని అన్నారు. ఇలాంటి రంగస్థలం కార్యక్రమాలను ప్రతి



ఏడాది జరపడానికి అందరి సహకారంతో ముందుకు వెళ్లాలని అన్నారు. అనంతరం పలువురు కళాకారులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో రంగ స్థలం కళాకారుడు సనపల అన్నాజీ రావు, పాత్రిని పాపారావు, బాగాది వెంకట్రావు, పేడాడ ప్రతాప్ కుమార్, కూన రాముల నాయుడు, టీ తాతయ్యలు, అనేకమంది రంగస్థల కళాకారులు పాల్గొన్నారు.

# భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేయాలి

**శృంగవరపుకోట, ఫిబ్రవరి 19, మేజర్ న్యూస్:**

మహాశివరాత్రి సందర్భముగా పుణ్యగిరి శ్రీ ఉమా కోటి లింగేశ్వర స్వామి దర్శనానికి అదేవిధంగా ధర్మవరం పంచాయతీ సన్యాసయ్య పాలెం గ్రామంలో గల సన్యాసేశ్వర స్వామి దేవాలయానికి వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా ఏర్పాట్లు చేయాలని తాసిల్దార్ అరుణకుమారి వివిధ శాఖల అధికారులను ఆదేశించారు. మహాశివరాత్రి సందర్భముగా చేయవలసిన ఏర్పాట్లపై బుధవారం పట్టణములోని తాసిల్దార్ కార్యాలయంలో నిర్వహించిన సమీక్ష సమావేశంలో తాసిల్దార్ మాట్లాడుతూ.



ఈనెల 27వ తేదీన ఎమ్మెల్సీ ఎన్నికలు ఉన్నందున పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణంలో వాహనాల పార్కింగ్కు వీలు కాదని అందుకు పోలీసులు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసి వాహన రద్దీని అరికట్టాలని, అదేవిధంగా పంచాయతీ వారు లైటింగ్, వాటర్, రోడ్లు తడపడం, మొబైల్ టాయిలెట్స్, నిరంతర విద్యుత్ వైద్యం వంటివి పర్యవేక్షించాలని ఆదేశించారు.మహాశివరాత్రికి వచ్చే భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా చేయవలసిన ఏర్పాట్లపై అధికారులు సమన్వయంతో పనిచేసి యాత్రికుల మన్ననలు పొందాలని అన్నారు ఈ కార్యక్రమంలో వివిధ శాఖల మండల అధికారులు పోలీసు, ఎక్సైజ్, పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా స్థాయి క్రీడా పోటీలు ప్రారంభం



**అరకులోయ, ఫిబ్రవరి 19, మేజర్ న్యూస్:**
అరకులోయ క్రీడ పాఠశాల మైదానంలో జిల్లా స్థాయి క్రీడా పోటీలు బుధవారం ప్రారంభమయ్యాయి.ఈ పోటీలను స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ కె.భరత్ కుమార్ నాయక్, స్థానిక క్రీడ పాఠశాల ప్రిన్సిపాల్ పిఎస్ఎన్.మూర్తి, అనంతగిరి ఏకలవ్య పాఠశాల ప్రిన్సిపాల్ ఎం. సన్యాసినాయుడు ప్రారంభించారు.కేంద్ర యువజన మంత్రిత్వ శాఖ,విశాఖపట్నం నెహ్రూ యువ కేంద్రం ఆధ్వర్యంలో గిరిజన విద్యార్థినీ, విద్యార్థుల మధ్య క్రీడా పోటీలు జరుగుతున్నాయి. కబడ్డీ,వాలీబాల్,లాంగ్ జంప్,హై జంప్,100,200 మీటర్లలో పరుగు పందేలు నిర్వహించారు.జిల్లా స్థాయి క్రీడా పోటీల్లో గెలిచిన విద్యార్థినీ, విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేస్తారు. ఈ కార్యక్రమంలో ఫిజికల్ డైరెక్టర్స్ ఎస్. అప్పారావు,కె.ప్రసాద్,కె.శివకుమార్,స్పోర్ట్స్ మీట్ కోచ్లు కె.గణపతి, కె.రాంబాబు, వై.శ్రీను,డీకె.స్వామి, మిరాకిల్ ఎడ్యుకేషన్ అండ్ హెల్త్ చారిటబుల్ ట్రస్ట్ ఎన్.సోము నాయుడు,ఎంఎ.రాజు,విశాఖపట్నం నెహ్రూ యువ కేంద్రం డిప్యూటీ డైరెక్టర్ జి. మహేశ్వరరావు,స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ పిఓలు పి.నాగబాబు,వై.విజయలక్ష్మి, ఎం.అనితకుమారి,కళాశాల స్పోర్ట్స్ ఇంచార్జి బి. సుభాన్, అధ్యాపకులు లచ్చన్న,వి.కామేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

### మహాత్మా జ్యోతి బా పూలె పాఠశాలను జూనియర్ కాలేజీగా

## అప్ గ్రేడ్ చేయాలనీ ఎమ్మెల్యేకి కోళ్ళకి వినతి

**లక్కవరపుకోట, ఫిబ్రవరి 19, మేజర్ న్యూస్:**
మండలంలోని జమ్మదేవి పేట గ్రామ కేంద్రముగా నడప బడుతున్న మహాత్మా జ్యోతి బా పూలె బి సి బాలికల పాఠశాలను జూనియర్ కాలేజీగా అప్ గ్రేడ్ చేయాలని కోరుతూ పాఠశాల అభివృద్ధి కమిటీ (పేరెంట్స్ కమిటీ ) సభ్యులు ఎస్ కోట నియోజక వర్గ ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారిని కలిసి వినతి పత్రం ద్వారా కోరారు ఇక్కడ 300 మందిబి బి సి విద్యార్థినీలు విద్యను అభ్యసిస్తూ వున్నారని ఈ పాటశాల దగ్గరలో కర్మాగారాలలో పని చేసే వారి పిల్లలు కూడా విద్యను అభ్యసిస్తున్నారని వీరు వున్నత చదువులకు దూరంగా వెళ్ళలేక ఫీజులు కట్టే స్తోమత లేక పదవ తగతి అనంతరం చదువును ఆపేస్తున్నారని ఈ పాఠశాలలో ఇంటర్ చదువుకునే అవకాశం ఉంటే ఎక్కువ మంది బి సి ఆడ పిల్లలు చదువుకునే వీలు ఉంటుందని ఎమ్మెల్యే కి వివరించి చెప్పారు ఎమ్మెల్యే స్పందిస్తూ అధికారులతో ప్రభుత్వ పెద్దలతో మాట్లాడి ఇంటర్ తరగతులు ఇక్కడ నిర్వహించే లా కృషి చేస్తాను అన్నారు ఈ కార్యక్రమంలో ఏ ఆదిత్య బి సూర్యనారాయన జి శ్రీరామ్మూర్తి బి ఉమామహేసరి అంబటి ఈశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



### చందులూరు కోడి పందెం పై

## పోలీసులు దాడి : ఒకరు అరెస్ట్



**లక్కవరపుకోట, ఫిబ్రవరి 19, మేజర్ న్యూస్:**
మండలములోని చందులూరు గ్రామ శివారు మామిడి తోటలో పందెం జరుగుతుంది అనే సమాచారం తో ఎల్ కోట ఎస్ ఐ నవీన్ పడాల్ సిబ్బంది తో వెళ్లి దాడి చేయగా ఇద్దరు ఒక వ్యక్తి రెండు కోడి పుంజులతో పట్టుబడి నట్లు ఎస్ ఐ తెలిపారు ఇతని పై కేసు నమోదు చేసినట్లు తెలిపారు కోడి పందాలు పేకాట ఇతర అసాంగిక కార్య క్రమాలకి పాల్పడితే కేసులు నమోదు చేసి జైలుకు పంపిస్తామని ఎస్ ఐ హెచ్చరించారు.

### ఎమ్మెల్సీ గా రఘువర్మని గెలిపించాలని ప్రచారం




**మెలియాపుట్టి. ఫిబ్రవరి 19. మేజర్ న్యూస్ :**
ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా రఘువర్మ ని గెలిపించాలని ఏపీటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్. వి. యు. అనిల్ కుమార్ కోరారు. బుధవారం మెలియాపుట్టి మండలం లో పెద్ద లక్ష్మీపురం,చాపర హైస్కూలులో ఉపాధ్యాయులను కలిసి రఘువర్మనీ గెలిపించాలని అభ్యర్థించారు.రఘువర్మ ని గెలిపిస్తేనే ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కారం అవుతాయి అన్నారు.ఈ కార్యక్రమంలో సంఘ నాయకులు ఢిల్లేశ్వరావు,కామేశ్వరావు,పూర్ణ,గోపాల్, ధర్మ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## జగన్ పాలకొండ పర్యటనకు తరలిరండి

**కొత్తూరు ఫిబ్రవరి 19(మేజర్ న్యూస్)**
పార్వతీపురంమన్యం జిల్లా పాలకొండ, వైసీపీ అగ్రనేత వైయస్‌జగన్మోహనరెడ్డి గురువారం వస్తున్న సందర్భంగామండలం నుండి పెద్ద ఎత్తున నాయకులు, కార్య కర్తలు తరలి రావాలని మండల పార్టీ అధ్యక్షులుగండివలస ఆనందరావు, కోపరేటివ్ సొసైటీ మాజీఅధ్యక్షులు చింతాడ సూర్యనారాయణ సంయుక్తంగా పిలుపునిచ్చారు. మండలంలోని మెట్టూరు లోబుధవారం ఏర్పాటు చేసిన కార్యకర్తలు సమావేశంలో అన్నారు. వైసీపీ ఉత్తరాంధ్ర సీనియర్ నేత రాజ్యసభ మాజీ సభ్యులు, పాతపట్నం మాజీ ఎమ్మెల్యే రెడ్డి శాంతి తండ్రి పాలవలస రాజశేఖరంఇటీవల మృతి చెందిన సందర్భంగా ఆయన కుటుంబీకుల్ని కలిసేందుకు వస్తున్నట్లు పార్టీ వర్గాలు వెల్లడించాయి.



### సమయపాలన పాటించకపోతే

# చర్యలు తప్పవు

**డిప్యూటీ సీఈఓ సత్యనారాయణ**

**ఇకపై ప్రతి ఒక్కరూ హెడ్ క్వార్టర్ లో నివాసం ఉండాలి**

**మంత్రి ఆదేశాలుతో కదిలిన యంత్రాంగం**

**ఎంపీడీవో సిబ్బంది పనితీరుపై డిప్యూటీ సీఈవో విచారణ**

**సంతబొమ్మాళి, ఫిబ్రవరి 19, మేజర్ న్యూస్ :**
సంతబొమ్మాళి మండల పరిషత్ కార్యాలయం (ఎంపీడీఓ)సిబ్బంది పనితీరు పై డిప్యూటీ సీఈఓ సత్యన్నారాయణ బుధవారం విచారణ జరిపారు.
ఈ కార్యాలయంలో పనిచేస్తున్న ఎంపీడీఓతో సహా మిగతా సిబ్బంది, స్థానికంగా నివాసం ఉండక, సమయపాలన పాటించడం లేదని పలు దినపత్రికలు మంగళవారం వెలుగులోకి తెచ్చిన విషయం తెలిసిందే. దీనిపై మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు స్పందించి జిల్లా అధికారులకు విచారణ చేయండని ఆదేశించారు. ఈ మేరకు సీఈఓ శ్రీధర్ రాజా ఆదేశాలు మేరకు డెప్యూటీ సీఈఓ సత్యన్నారాయణ ఉదయం ఎంపీడీఓ కార్యాలయానికి



చేరుకొని విచారణ జరిపారు. ముందుగా కార్యాలయం రికార్డులు పరిశీలించగా ఫిబ్రవరి నెలలో అటెండెన్సీ రిజిస్టర్ లో ఒక్క సంతకం చేయని ఎంపీడీఓ జయంత్ ప్రసాద్ విచారణ అధికారి వచ్చే సరికి బుధవారం వరకు సంతకాలు చేసి ఉండడం విశేషం. సిబ్బంది ఎవరెవరు ఎక్కడ నుంచి వస్తున్నారని ఎంపీడీఓ జయంత్ ప్రసాద్, ఈఓపిఆర్డీ పద్మజ, ఏ ఓ కుమార్



పట్నాయక్, సీనియర్ అసిస్టెంట్ నర్సింగరావు వివరాలు అడిగి స్టేట్మెంట్స్ రికార్డు చేశారు. స్థానికంగా ఉండక పోతే హౌస్ రెంట్ ఎలివేన్స్ ఎలా క్లైమ్ చేస్తున్నారని వారిని ప్రశ్నించారు. ఇకపై ప్రతి ఒక్కరూ హెడ్ క్వార్టర్ లో నివాసం ఉండాలని, సమయపాలన పాటిస్తూ సక్రమంగా విధులు నిర్వహించాలని లేకపోతే చర్యలు తప్పవని ఎంపీడీఓ తో సహా అందరిని హెచ్చరించారు. దీంతో మండల కేంద్రంలో నివాసం ఉంటామని ఎంపీడీఓ అంగీకరించారు. పంచాయతీ కార్యదర్శులు ఎస్సార్ నమోదు లో అలసత్వం వహించిన సీనియర్ అసిస్టెంట్ ను ఆయన తీవ్రంగా మందలించారు. సమయపాలన, రికార్డుల నిర్వహణ, అటెండెన్స్ రిజిస్టర్ లో సంతకాలు తదితర లోపాలు పై ఉన్నతాధికారులకు నివేదిక అందిస్తానని దీనిపై తదుపరి చర్యలు తీసుకుంటారన్నారని ఆయన అన్నారు. ఇకపై ఇలాంటివి పునవృతమైతే చర్యలు తప్పవని హెచ్చరించారు.

## నీటి ఎద్దడి నివారణకు ప్రత్యేక చర్యలు

### - ఎంపిడిఓ రవికుమార్



**బొబ్బిలి, ఫిబ్రవరి 19: మేజర్ న్యూస్:**
గ్రామాల్లో నీటి ఎద్దడి నివారణకు ప్రత్యేక చర్యలు చేపట్టడం జరుగుతుందని ఎంపిడిఓ పి. రవికుమార్ తెలిపారు.ఈ మేరకు బొబ్బిలి మండల ప్రజా పరిషత్ కార్యాలయం నుండి బుధవారం సమ్మర్ క్రాష్ ప్రోగ్రామ్ నిమిత్తం అన్ని బోర్ మెటీరియల్ తో ఆటో ప్రారంభించడమైనది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న వేసవి దృష్ట్యా తాగునీటి ఎద్దడి లేకుండా అన్ని గ్రామ పంచాయతీల్లో బోర్లు రిపేర్లు చేయవలసిందిగా బోర్ మెకానిక్ లకు ఈ సందర్భంగా తెలియ పరచడమైనది. ఈ కార్యక్రమంలో స్థానిక ఆర్డబ్ల్యూఎస్ డీఈ డిల్లేశ్వరరావు, ఏఈ ఎం. శ్రావణ్, ఏవో అప్పారావు, శ్రీనివాసరావు, సుధాకర్ మండల పరిషత్ సిబ్బంది మండల కోఆర్డినేటర్ పాల్గొన్నారు.

## భూసమస్య పరిష్కారం కోసం ఆర్డీఓకు పిర్యాదు

**కొత్తూరు ఫిబ్రవరి 19(మేజర్ న్యూస్ )**
భూ సమస్యపరిష్కారం కోరుతూ టెక్కలి ఆర్డీఓ కృష్ణమూర్తి కి స్థానిక తహసీల్దార్ కార్యాలయం లో బుధవారం మండల తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి గెడ్డ వలస కమలాకరరావు పిర్యాదు చేశారు.లబ్బ రెవిన్యూ పరిధి లో నేను కొనుగోలు చేసి రిజిస్ట్రేషన్‌డాక్యుమెంట్ ఉండి, గత పదమూడు సంవత్సరాలునుండి వన్ బి, ఆడంగులు వస్తున్నా , అందులో రెండు ఎకరాల 12 సెంట్లు భూమికి , అధికారుల నిర్లక్ష్యం తప్పిదాలు వల్ల వన్ బి, ఆడంగులు రావడంలేదు సరికదా ప్రభుత్వ భూమిగా చూపిస్తుందని కమలాకర రావు ఆర్డీఓ పిర్యాదు చేశారురీసర్వే జరుగుతున్న సమయంలో భూమి కొనుగోలుచేశానని అన్నారు.కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత,రెవిన్యూ సదస్సులో దరకాస్తు చేసినాసమస్య పరిష్కారం కాలేదని, అధికారులు చుట్టుతిరుగుతున్న పట్టించు కోవడం లేదని ఆర్డీఓ కుపిర్యాదు చేశారు. రిజిస్ట్రేషన్ కు ముందు వచ్చినవన్ బి, ఆడంగుల్ కాపీలు జతచేసి కార్యాలయంచుట్టు తిరుగుతున్న పట్టించుకోవడం లేదన్నారు.



మండలంలో రైతులు పరిస్థితి దయనీయంగా ఉందన్నారు. దీనిపై ఆర్డీఓ స్పందిస్తూ మండల సర్వేయర్ రసీదు ఉందా అని కమలాకర రావు ప్రశ్నించగా, మీరు గతంలో ఎవరికైనా ఇచ్చారా అనికమలాకర రావు ఆర్డీఓ కు అన్నారు.జిరాయత్తుభూమి అయివుండి మొటేషన్ పెట్టుకొంటే వన్ బిఅడంగల్ చేయడం లేదని ఆర్డీఓ కు కమలాకర రావుతెలియవజేశారు. రైతులు సమస్యలు తహసీల్దార్కార్యాలయం లో పరిష్కారం కావడం లేదని , రైతులుతమ పనుల కోసం తహసీల్దార్ కార్యాలయం కు వస్తే ఎవ్వరు పట్టించు కోవడం లేదని ఆర్డీఓకు కమలా కరరావు పిర్యాదు చేశారు.

### పలు సమస్యల ఎమ్మెల్యే కోళ్ళకి వినతి పత్రం అందించిన

## జనజాగృతి ఉత్తరాంధ్ర కన్వీనర్

**లక్కవరపుకోట, ఫిబ్రవరి 19, మేజర్ న్యూస్:**
జనజాగృతి సంస్థ ఉత్తరాంధ్ర కన్వీనర్ సీరాపు శ్రీనివాసరావు పలు సమస్యలను ఎస్ కోట నియోజక వర్గ ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి కి పలు సంస్యలతో కూడిన వినతి పత్రం అందజేశారు గ్రంధాలయ పన్నులు వసూలు చేస్తున్న పంచాయతీ శాఖ వారు ఆ పన్నులు గ్రంధాలయ శాఖకి శాకాలం లో ఇస్తే గ్రంధాలయాలు అభివృధి చెందుతాయని మానసిక వ్యాధీ చికిత్స ఎస్ కోట ప్రభుత్వ హాస్పిటల్ లో నిలిపివేశారని ఆ సేవలు పునరుద్ధరించడం తో పాటు మానసిక వ్యాధులపై ప్రజల్లో అవగాహన కల్పించే కార్యక్రమాలు చేపట్టేలా అధికారులను ఆదేశించాలని వృద్దులకు ఆధార్ కార్డు లో వయసు తక్కువ గా పడటం వలన పెన్సన్ కి అర్హత కోల్పోతున్నారు కనుక వీరి వయసు నిరారించే పత్రాలు ఆయా గ్రామాలలో ఇచ్చేలా చర్యలు తీసుకోవాలని సత్య శోధన పుస్తకములో సమాజ హితం పెంచే 20 కథలు ఉన్నాయని వాటిని ప్రభుత్వము వీధి నాటకాలుగా వేసేలా కృషి చేయాలని మూఢనమ్మకాలు నివారించే దిశగా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యేకి వినతి పత్రం ద్వారా విజ్ఞప్తి చేసారు.



## పోరాట ఫలితంగా

## ఉపాధి,పరిహారం చెల్లింపుకు హామీ

**అరకులోయ,ఫిబ్రవరి 19,మేజర్ న్యూస్:**
విధి నిర్వహణ సమయంలో హఠాత్తుగా మరణించిన పర్యాటకశాఖ గిరిజన కార్మికుడు లొలిత్ కుటుంబాన్ని ఆదుకోవాలని సిపిఎం, సిఐటియు,ఆదివాసీ గిరిజన సంఘం చేసిన పోరాట ఫలితంగా బాధిత కుటుంబాన్ని ఆదుకునేందుకు ప్రభుత్వం దిగి వచ్చిందని సిఐటియు అల్లూరి సీతారామరాజు జిల్లా ప్రధాన కార్యదర్శి వి.ఉమామహేశ్వరరావు,ఆదివాసీ గిరిజన సంఘం మండల నాయకుడు కిండంగి. రామారావు తెలిపారు.స్థానిక గిరిజన సంఘం కార్యాలయ భవనంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు విడివిడిగా మాట్లాడారు.పర్యాటకశాఖ యూనిట్లో కార్మికుడిగా పని చేస్తున్న లొలిత్ విధులు నిర్వర్తిస్తూనే యూనిట్ ప్రాంగణంలో మృత్యువాత పడడంతో మృతుడి భార్య బిడ్డలను ఆదుకోవాలని డిమాండ్ చేస్తూ ఆందోళన చేపట్టామన్నారు.ఈ నేపథ్యంలో ప్రభుత్వ ఆదేశాల మేరకు పర్యాటకశాఖ,రెవెన్యూశాఖ ఉన్నతాధికారులు రంగంలోకి దిగి సిఐటియు,సిపిఎం, ఆదివాసీ గిరిజన సంఘం నాయకులతో సుదీర్ఘంగా చర్చించి బాధితులకు ఉపాధి కల్పించడంతోపాటు నష్టపరిహారం చెల్లించేందుకు అంగీకరించారని వారు చెప్పారు.మృతుడి కుటుంబ సభ్యుల్లో ఒకరికి కారణ్య నియామకం చేపట్టి 5 లక్షల 25 వేల రూపాయలు నష్టపరిహారం కింద చెల్లిస్తామని హామీ ఇచ్చినట్టు వారు తెలిపారు.చర్చల్లో జరిగిన ఒప్పందం ప్రకారం ఉపాధి కల్పించి పరిహారం చెల్లిస్తామని పర్యాటక,రెవిన్యూశాఖల ఉన్నతాధికారులు హామీ పత్రాన్ని లిఖితపూర్వకంగా ఇచ్చినట్టు ఉమామహేశ్వర రావు,రామారావు చెప్పారు.ఈ కార్యక్రమంలో మాడగడ పంచాయతీ మాజీ సర్పంచ్ అర్జున్, ఐకెపి ఉద్యోగి కేశవ్, సిపిఎం సిఐటియు ఆదివాసీ గిరిజన సంఘం నాయకులు,పర్యాటకశాఖ కార్మికుల సంక్షేమ యూనియన్ ప్రతినిధులు పాల్గొన్నారు.



# ఉచిత వైద్య శిబిరానికి అనూహ్య స్పందన

**250 మంది గిరిజన రోగులుకు వైద్య సేవలు,**

**సామాజిక కార్యక్రమాలుతో ప్రజలతో సత్సంబంధాలు మెరుగు**

**సాలూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ జి. రామకృష్ణ**

**పాచిపెంట, ఫిబ్రవరి 19, మేజర్ న్యూస్:**
సుదూర ప్రాంతాలలో ఎత్తయిన కొండలు పై జీవనం గడుపుతున్న గిరిజన ప్రజలకు పోలీసులు అందించిన ఉచిత వైద్య సేవలు విజయవంతంగా ముగుసాయి.బుధవారం పాచిపెంట ఎస్ ఐ వెంకట సురేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి ప్రజల వద్ద నడి అనూహ్య స్పందన లభించింది. దూర ప్రాంతాల నుంచి గిరిజన రోగులు హాజరై రకరకాల వ్యాధులకు



వైద్యం చేయించుకున్నారు. శ్రీకాకుళం పట్టణానికి చెందిన జెమ్స్ హాస్పిటల్ యాజమాన్యం సౌజన్యంతో పలు వ్యాదులకు సంబందించిన పలువురు డాక్టర్లు హాజరై వైద్య సేవలు అందించారు.250 మంది కి సేవలు అందించారు.ఇటువంటి మెగా వైద్య శిబిరాలతో పోలీసులు





ప్రజలకు చేరువై సత్సంబంధాలు మెరుగుపరుచుకోవడానికి వీలుగా ఉంటుందని, వారిలో మార్పు రావడానికి అవకాశం ఉంటుందని సాలూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ పి రామకృష్ణ ఆశాభావం వ్యక్తం చేశారు. సుదూర ప్రాంతాల నుంచి మెగా వైద్య శిబిరానికి 250 మంది వైద్య సేవ నిమిత్తం హాజరు కావడం గొప్ప విశేషమని పేర్కొన్నారు. గిరిజనులు స్పందన రావడం ఇటువంటివి సామాజిక కార్యక్రమాలకు హాజరై విజయవంతం చేయడం చాలా మంచి విషయమని ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు. పాచిపెంట ఎస్సై వెంకట సురేష సేవలు ప్రశంసనీయమని కొనియాడారు. దూర ప్రాంతాల నుంచి గిరిజన రోగులను వైద్య శిబిరానికి తీసుకురావడం మరల వారిని తిరిగి క్షేమంగా ఇంటికి చేర్చడంతో గిరిజన ప్రజలు సంతృప్తి వ్యక్తం చేశారని పేర్కొన్నారు. పలు రకాల రకాల రోగాలు కు వైద్యం చేయించుకున్న వారిలో కొంతమంది దీర్ఘకాలిక రోగులను శ్రీకాకుళం ఆసుపత్రికి తరలించి మెరుగైన వైద్య సేవలు అందిస్తామని జిమ్స్ హాస్పిటల్ యాజమాన్యం పేర్కొన్నారు. వైద్య శిబిరానికి హాజరైన రోగులకు ఉచితంగా మందులు పంపిణీ చేశారు. పోలీసులు అందించిన సేవలకు రోగులు ఆనందం వ్యక్తం చేశారు.

**వాలీబాల్ కిట్లు పంపిణీ :-** యువతకు ప్రోత్సాహం నింపడానికి పాచిపెంట పోలీసులు వారికి వాలీబాల్ కిట్లు ఈ సందర్భంగా పంపిణీ చేశారు. మండలంలో గరేళ్లవలస, సరాయివలస,చీపురు వలస, వేటగాని వలస, తదితర గ్రామాల యువతకు సీఐ రామకృష్ణ చేతులు మీదుగా వాలీబాల్ కిట్లు అందజేసి త్వరలో సాలూరు రూరల్ ప్రాంతం లో జరగనున్న మెగా వాలీబాల్ టోర్నమెంట్ కు అందరూ శారీరకంగా సిద్ధం కావాలని ఆటలులో మంచి నైపుణ్యాన్ని పెంపొందించి ఆటలలో ప్రతిభ కనబరిచి కప్పు తేవాలని ఆయన ఈ సందర్భంగా యువతకు పిలుపునిచ్చారు. యువతకు ప్రోత్సాహం ఇచ్చి వారి కి వెన్నుదన్నుగా ఉన్న ఎస్సై వెంకట సురేష్ కు పలువురు గిరిజన యువకులు కృతజ్ఞతలు తెలిపారు.

# అరకులోయ ఆసుపత్రిలో రెండోసారి అరుదైన శస్త్ర చికిత్స

## డాక్టర్ రాముకు గిరిజనుల కృతజ్ఞతలు



**అరకులోయ, ఫిబ్రవరి 18, మేజర్ న్యూస్:**
అరకులోయ ఏరియా ఆసుపత్రిలో మంగళవారం రెండోసారి అరుదైన శస్త్ర చికిత్స నిర్వహించారు. గత సంవత్సరం జూన్ 20వ తేదీన తొలిసారి అరుదైన శస్త్ర చికిత్స నిర్వహించిన స్థానిక వైద్య విధాన పరిషత్ ఏరియా ఆసుపత్రి జనరల్ సర్జన్, సూపరింటెండెంట్ లగుడు.రాము మరో మారు చాలెంజ్ గా తీసుకొని శస్త్ర చికిత్స నిర్వహించి విజయం సాధించారు. అప్పటి ఆసుపత్రి వైద్య సిబ్బంది సావిత్రి,రాంబాబు,ఉష సహకారముతో మండల పరిధిలోని దిబ్బవలస గ్రామ వాస్తవ్యురాలైన గిరిజన మహిళ సోడాపల్లి.తిమో(45) కడుపులో ఉన్న కణితిని తొలగించి బాధిత మహిళకు పునర్జన్మ నిచ్చిన వైద్యాధికారి రాము అదే తరహాలోనే శస్త్ర చికిత్స నిర్వహించి డుంబ్రిగుడ మండలం,బల్లగెడ్డ గ్రామానికి చెందిన పాంగి.చిలకమ్మ (43)అను పేరు గల గిరిజన మహిళ కడుపులో పెరిగిన కణితిని ఈనెల 18వ తేదీ మంగళవారం తొలగించారు. గత మూడు సంవత్సరాలుగా పొత్తి కడుపులో నొప్పి,వాపుతో బాధపడుతూ నరకం చూస్తున్న గిరిజన మహిళ చిలకమ్మ డాక్టర్ ను ఆశ్రయించి కంటతడి పెట్టుకుని తన బాధను చెప్పుకొని కాపాడాలని అభ్యర్థించింది.దీంతో డాక్టర్ రాము బాధిత మహిళకు ధైర్యం చెప్పిన కొద్ది రోజుల్లో చిలకమ్మ కడుపులోని 9 కిలోల పెద్ద 35ది25 సెంటీమీటర్ల అండాశయ కణితిని తొలగించారు.కణితి తొలగించే ప్రక్రియలో వైద్యాధికారికి మత్తు వైద్యుడు అప్పారావు, వైద్య సిబ్బంది మంగ, రాంబాబు సహకరించారు.ప్రాణాంతక వ్యాధుల బారినపడి విషమ పరిస్థితులను ఎదుర్కొంటున్న గిరిజన మహిళలకు శస్త్ర చికిత్సలు చేసి వారి ప్రాణాలను కాపాడుతున్న డాక్టర్ లగుడు. రాముకు గిరిజనులు కృతజ్ఞతలు తెలుపుతున్నారు.దారిద్రరేఖకు దిగువనున్న వ్యాధిగ్రస్తులు మైదాన ప్రాంతంలోని కేజీహెచ్ ను ఆశ్రయించకుండా, వారి ఆర్థిక పరిస్థితులు తెలుసుకున్న ఆసుపత్రి సూపరింటెండెంట్,జనరల్ సర్జన్ లగుడు.రాము స్థానికంగా అందుబాటులో ఉన్న వైద్య పరికరాలను వినియోగించుకొని నిరుపేద గిరిజనుల దీర్ఘకాలిక వ్యాధులను నయం చేస్తుండడం పట్ల డాక్టర్ ను గిరిజన ప్రజా పతినిధులు,ప్రజా సంఘాల నిర్వాహకులు. రాజకీయ పార్టీల నాయకులు,గిరిజనులు అభినందిస్తున్నారు.అరకులోయ ఏరియా ఆసుపత్రిలో లగుడు.రాము డాక్టర్ గా పనిచేయడం అదృష్టంగా భావిస్తున్నట్లు వారు చెప్పారు.

## చందులూరు లో పందెం రాయుల్ల అరెస్ట్



**లక్కవరపుకోట, ఫిబ్రవరి 18, మేజర్ న్యూస్:**
మండలములోని చందులూరు గ్రామ శివారు మామిడి తోటలో పందెం జరుగుతుంది అనే సమాచారం తో ఎల్ కోట ఎస్ ఐ నవీన్ పడాల్ సిబ్బంది తో వెళ్లి దాడి చేయగా ఇద్దరు ఒక వ్యక్తి రెండు కోడి పుంజులతో పట్టుబడి నట్లు ఎస్ ఐ తెలిపారు ఇతని పై కేసు నమోదు చేసినట్లు తెలిపారు కోడి పందాలు పేకాట ఇతర అసాంగిక కార్య క్రమాలకి పాల్పడితే కేసులు నమోదు చేసి జైలుకు పంపిస్తామని ఎస్ ఐ హెచ్చరించారు.

## గ్రామాల్లో సమగ్ర విచారణ



**కోటబొమ్మాళి, ఫిబ్రవరి 18 మేజర్ న్యూస్:**
మండలం కిష్టుపురం గ్రామంలో మంగళవారం హౌస్ ఓల్డ్ జియో ట్యాగింగ్ ను మండల పరిషత్ అభివృద్ధి అధికారి కె.ఫణీంద్రకుమార్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో సచివాలయ సిబ్బంది వారికి కేటాయించిన గ్రామాల్లో హౌస్ ఓల్డ్ సర్వే నిర్వహించి, జీయో ట్యాగింగ్ కూడా చేయటం జరిగిందని, అయితే మృతుల సంఖ్య బారీ స్థాయిలో రావడం వల్ల కమిషనర్ ఆదేశాలు మేరకు మరోసారి గ్రామాల్లో పూర్తి స్తాయిలో విచారణ చేపడుతున్నామని తెలిపారు.

## టాక్టర్ బోల్తా



**కోటబొమ్మాళి, ఫిబ్రవరి 18 మేజర్ న్యూస్:**
మండలం జాతీయ రహదారిలోగల తర్లిబొడ్డపాడు గ్రామ సమీపంలో మంగళవారం జరిగిన రోడ్డు ప్రమాధంలో బోలోరా వ్యాన్ ఢీకొని టాక్టర్ బోల్తాపడిరది. టెక్కలి నుంచి కోటబొమ్మాళి వైపు వెలుతున్న ఖాళీ టాక్టర్‌ను అదే రోడ్డులో వెనుక నుంచి వేగంగా వచ్చిన బోలోరా వ్యాన్ బలంగా ఢ కొనడంతో టాక్టర్ అదుపుతప్పి జాతీయ రహదారి అడ్డంగా బోల్తాపడిరది. అయితే సంఘటనలో ఎవ్వరికి ప్రమాధం జరగకపోవడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. దీంతో కొద్ది సమయం ట్రాపిక్ అంతరాయం కలగడంతో ఎన్‌హెచ్ 16 పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని ప్రొక్లెన్ సహాయంతో టాక్టర్‌ను పక్కకు తీసి ట్రాపిక్ క్లియర్ చేశారు. ఈ మేరకు స్థానిక ఎస్ఐ వి. సత్యన్నారాయణ కేసు నమోదు చేసి ధర్యాప్తు చేస్తున్నారు.

## బల్క్ ఇండస్ట్రీ వినియోగదారులకు నేడు తాగునీటికీ అంతరాయం

**విశాఖపట్నం, ఫిబ్రవరి 18, మేజర్‌న్యూస్**
కృష్ణాపురం హెడ్ వాటర్ పంపు హౌస్ నుండి వచ్చు ప్రధాన తాటిపూడి పైపులైను గోపాలపట్నం వద్ద మరమ్మత్తులు చేపడుతున్న కారణంగా మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ పరిధిలోని గోపాలపట్నం నుండి కంచరపాలెం మధ్య ఉన్న బల్క్ ఇండస్ట్రీ వినియోగదారులకు గురువారం తాగునీటికి అంతరాయం ఏర్పడుతుందని జివిఎంసి మంచినీటి సరఫరా విభాగం కార్యనిర్వాహక ఇంజనీరు బి.మురళీకృష్ణ పత్రికా ప్రకటన ద్వారా మంగళవారం తెలియజేశారు. కృష్ణాపురం హెడ్ వాటర్ పంప్ హౌస్ నుండి వచ్చు తాటిపూడి ప్రధాన పైపులైను గోపాలపట్నం బిఎస్ఎన్ఎల్ కార్యాలయం వద్ద మరమ్మతులకు గురైనందున ఫిబ్రవరి 19 బుధవారం ఉదయం 10 గంటల నుండి ఫిబ్రవరి 20 గురువారం ఉదయం 10 గంటల వరకు మంచినీటి సరఫరా గోపాలపట్నం నుండి కంచరపాలెం వరకు మధ్య ఉన్న బల్క్ ఇండస్ట్రీ వినియోగదారులకు మంచినీటి సరఫరా పూర్తిగా నిలిపివేయడం జరుగుతుందని కార్యనిర్వాహక ఇంజనీరు తెలియజేశారు. కావున తాగునీటి సరఫరాకు కలుగు అంతరాయానికి చింతిస్తూ జివిఎంసి మంచినీటి సరఫరా విభాగం వారికి సహకరించవలసినదిగా జీవీఎంసీ కమిషనర్ తరఫున కోరడమైనదని జీవీఎంసీ మంచినీటి సరఫరా విభాగం కార్యనిర్వాహక ఇంజనీరు తెలియజేశారు.

### విదేశీ ఉద్యోగ అవకాశాలు పేరుతో

# కోటి రూపాయలు టోకరా

### - పోలీసులు ఆశ్రయించడంతో వెలుగులోకి వచ్చిన ఉదంతం




**కోటబొమ్మాళి, ఫిబ్రవరి 18 మేజర్ న్యూస్:-**
విదేశాల్లో ఉద్యోగాలంటూ మోసం చేసి కోటి రూపాయల వరకు వసూలు చేసిన సంఘటన ఆలస్యంగా వెలుగు లోకి వచ్చింది. వివరాల్లోకి వెళితే సంతబొమ్మాళి మండలం నరసాపురం పంచాయతీ బడే నరసాపురం గ్రామానికి చెందిన మోడీ భాస్కర్ రెడ్డి కోటబొమ్మాళిలో శ్రీ మారుతి వెల్డింగ్ శిక్షణ కేంద్రాన్ని నిర్వహించారు. ఇటలీలో ఉద్యోగాలంటూ శిక్షణ కేంద్రంలో శిక్షణ తీసుకుంటున్న పలువురు యువకులకు ఇంటర్వ్యూలు నిర్వహించి వారి వద్ద నుంచి సుమారు కోటి రూపాయల వరకు వసూలు చేశారని బాధితులు తెలిపారు. గడువు దాటిన ఉద్యోగాలు రాకపోవడంతో మోసపోయామని గ్రహించిన యువకులు మంగళవారం కోటబొమ్మాళిలో శిక్షణ కేంద్రం వద్దకు చేరుకొని ఆందోళన చేపట్టి బడే నరసాపురంలో ఉన్న తన ఇంటికి వెళ్లి బాధితులు భాస్కర్ రెడ్డితో వాగ్వాదం దిగారు. మావద్ద తీసుకున్న డబ్బులు వెంటనే ఇవ్వాలని పట్టుబట్టి ఆందోళన చేపట్టారు. మీరు ఇచ్చిన డబ్బులను ఏజెంట్ కు ఇచ్చి నేను మోసపోయానని భాస్కర్ రెడ్డి సమాధానం ఇచ్చారు. శాంతించని యువకులు నిన్ను నమ్మి లక్షలు ఇచ్చామని ఉద్యోగం ఇప్పించలేదు కాబట్టి మా డబ్బులు తిరిగి ఇవ్వాలని గట్టిగా నిలదీశారు. వారి నుండి తప్పించుకొని బైక్ పైన కోటబొమ్మాళి పోలీస్ స్టేషన్‌కు భాస్కర్ రెడ్డి రావడంతో అక్కడ కూడా బాధిత యువకులు ఆందోళన చేసి కేసు నమోదు చేసి న్యాయం చేయాలని పోలీసులకు కోరారు. దీంతో స్థానిక ఎస్ఐ వి. సత్యన్నారాయణ కేసు నమోదు చేసి విచారణ జరిపి న్యాయం చేస్తానని బాదితులకు హామీ ఇచ్చారు.

## పూర్వ ప్రాథమిక విద్యపై అంగన్వాడీలకు శిక్షణ తరగతులు



**పాచిపెంట, ఫిబ్రవరి 18, మేజర్ న్యూస్:**
అంగన్వాడి కేంద్రాలలో పూర్వవిద్యను అభ్యసించేందుకు పూర్వ ప్రాథమిక విద్యపై మూడు రోజులు పాటు శిక్షణ తరగతులు అంగనవాడి కార్యకర్తలకు నిర్వహించడం జరుగుతుందని సిడిపిఓ బొత్స అనంతలక్ష్మి తెలిపారు. ఈ శిక్షణ తరగతులలో భాగంగా పాచిపెంట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వద్ద మొదట రోజు శిక్షణ తరగతులు ప్రారంభించడం జరిగిందని తెలిపారు. ఈ శిక్షణ తరగతులు 18 19 20 తేదీలలో శిక్షణ తరగతులు ఉంటాయని పేర్కొన్నారు. ఈ సందర్భంగా సిడిపిఓ బొత్స అనంతలక్ష్మి మాట్లాడుతూ జ్ఞాన జ్యోతి శిక్షణ కార్యక్రమంలో భాగంగా స్కూలు ఎడ్యుకేషన్ మరియు మహిళా శిశు సంక్షేమ శాఖ సహకారంతో ఫౌండేషన్ ఫర్ లిటరసీ అండ్ న్యూమరసి విత్ సపోర్టింగ్ ఆంధ్ర లెర్నింగ్ ట్రాన్స్ఫర్మేషన్ పేరుతో మొదటి రోజు అవగాహన కల్పించడం జరిగిందని తెలిపారు. అంగన్వాడి కేంద్రంలో విద్యను అభ్యసించే ప్రీస్కూల్ పిల్లలకు పూర్వ ప్రాథమిక విద్య పైన అవగాహన కల్పిస్తూ ఉన్నతమైన విద్యను అభ్యసించేందుకే ఈ శిక్షణ తరగతుల దోహదపడతాయని సూచించారు. ఈ శిక్షణ తరగతులకు ప్రతి ఒక్క అంగన్వాడి కార్యకర్త హాజరు అవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎం ఈ వోలు పి జోగారావు, సతీష్ మరియు ఉపాధ్యాయులు, సూపర్వైజర్లు పాల్గొన్నారు.

## పలు పత్ర ద్రావణంపై రైతులకు అవగాహన




**బాడంగి, ఫిబ్రవరి 18, మేజర్ న్యూస్:**
మండలంలోని వీర సాగరం యూనిట్ గూడుపు వలస గ్రామం లో ప్రకృతి వ్యవసాయ సిబ్బంది ఎల్ టు వై సత్యనారాయణ ఆధ్వర్యంలో మంగళవారం సామూహికముగా రైతులతో పలుపత్ర ద్రావణం తయారు చేయించి రైతులకు అవగాహన కల్పించారు ఈ సందర్భంగా ఆయన రైతులతో మాట్లాడుతూ 200 లీటర్ల నీటిలో పది రకాల ఆకులు రెండు కేజీలు చొప్పున వేసి ఆరు రోజులు మురగబెట్టాలి నవ్య దిశలో కలపాలి మురిగిన పలు పత్ర ద్రావణమును ఎకరా పొలంలో 100 లీటర్ నీటిలో ఆరు లీటర్లు ద్రావణం కలపాలి . పంట పొలంలో నువ్వులలో కిచెన్ గార్డెన్ లో మొక్కజొన్నలో వరి పొలంలో పిచికారి చేసుకోవాలి దీని వల్ల పంట ఎదుగుదల ఎండలు కూడా తట్టుకునే శక్తి కలుగుతుంది అని తెలిపారు ఈ కార్యక్రమంలో ఆయన తో పాటు ఐ సి ఆర్ పి బి ఉమాదేవి రైతులు పాల్గొన్నారు.

## దామాషా ప్రకారం కార్పొరేషన్లకు నిధులు

### ముఖ్యమంత్రి ఆదేశాలతో అన్ని వర్గాలకు న్యాయం
### కొప్పుల వెలమ కార్పొరేషన్ డైరెక్టర్ కొల్లి అప్పలనాయుడు
### ముందుగానే ఈ విషయాన్ని అధికారుల దృష్టికి తీసుకెళ్లానని వెల్లడి



**బాడంగి, ఫిబ్రవరి 18, మేజర్ న్యూస్:**
రాష్ట్రంలో ప్రతి కార్పొరేషన్‌కు దామాషా ప్రకారం నిధులు కేటాయించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశించడంపై కొప్పుల వెలమ కార్పొరేషన్ డైరెక్టర్ కొల్లి అప్పలనాయుడు ఆనందం వ్యక్తం చేశారు. ఇటీవల విజయవాడలో జరిగిన సమావేశంలో కార్పొరేషన్లకు దామాషా ప్రకారం నిధుల కేటాయించడంతోపాటు స్పష్టమైన విధివిధానాలు రూపొందించాలని ఆయన వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ మంత్రి ఎస్ సవిత గారు దృష్టికి తీసుకొచ్చినట్లు ఆయన మంగళవారం ఫోన్ ద్వారా సూర్యప్రతినిధికి తెలిపారు. ఈ విషయాన్ని ఆమె సీఎం చంద్రబాబునాయుడు దృష్టికి తీసుకెళ్తామని చెప్పారని ఆయన పేర్కొన్నారు. ఈ మేరకు బీసీ సంక్షేమశాఖపై సచివాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించిన ముఖ్యమంత్రి చంద్రబాబు కార్పొరేషన్లకు దామాషా ప్రకారం నిధులు కేటాయించాలని ఆదేశించారని తెలిపారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు బీసీలకు స్థానిక సంస్థల్లో 34 శాతం రిజర్వేషన్ల పునరుద్ధరణకు మంత్రివర్గ సమావేశంలో ఆమోదం తెలడంపై ఆయన హర్షం వ్యక్తం చేశారు. రానున్న బడ్జెట్‌లో కేటాయించే నిధులతో రాష్ట్రంలో బీసీ భవనాలు పూర్తి చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారని.. ఇది బీసీలకు ఎంతో సంతోషించదగ్గ విషయమన్నారు. సబ్ కమిటీ నివేదిక రాగానే బీసీ రక్షణ చట్టాన్ని అమల్లోకి తెస్తామన్నారని.. ఈ చట్టం బీసీలకు రక్షణగా నిలుస్తుందన్నారు బీసీలకు కూటమి ప్రభుత్వము అన్ని విషయాల్లో నా అత్యంత ప్రాధాన్యతా ఇస్తున్నందుకు కూటమి ప్రభుత్వము నాకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కు ఆయన ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు ఆయన తెలిపారు.

## మెరుగైన ఫలితాలు సాధించాలి

### - జిల్లా విద్యాశాఖ అధికారి తిరుమల చ్కెతన్య - కొత్తపల్లి పాఠశాల ఆకస్మిక సందర్శన



**కోటబొమ్మాళి, ఫిబ్రవరి 18 మేజర్ న్యూస్:**
ప్రభుత్వ పాఠశాలలో అర్హత, అనుభవం కలిగిన ఉపాధ్యాయులు, విశాలమైన తరగతి గదులు, ప్రశాంతమైన వాతావరణంతో కూడిన విద్యను అందించటం జరుగుతుంది కనుక మెరుగైన ఫలితాలు సాధించాలని జిల్లా విద్యాశాఖాధికారి ఎన్. తిరుమల చ్కెతన్య అన్నారు. ఆయన మంగళవారం మండలంలోగల కొత్తపల్లి జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాలను ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులతో పాటు కింద కూర్చోని వారితో ముచ్చటించి దిక్కులను, అయస్కాంతం గురించి వివరించారు. పిల్లల ప్రగతిపై సంతృప్తి వ్యక్తం చేశారు. పాఠశాల ఉపాధ్యాయులు పిల్లల పట్ల, పాఠశాల పట్ల చూపిస్తున్న సహకార గుణాన్ని కొనియాడారు. గతంలో జిల్లా కళా ఉత్సవంలో డ్యాన్స్, చిత్రలేఖనంలో గెలుపొందిన పి.దివ్య, ఊర్వశిలకు ప్రశంసా పత్రాలు, బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డీఈవో విల్సన్, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు గోవిందరావు, ఉపాధ్యాయులు షణ్ముఖరావు తదితరులు పాల్గొన్నారు.

## విదేశాల్లో ఉద్యోగాల పేరిట మోసం



**సంతబొమ్మాళి, ఫిబ్రవరి 18,మేజర్ న్యూస్ :**
విదేశాల్లో ఉద్యోగాలు ఇప్పిస్తామని నమ్మిస్తూ తమ వద్ద నుంచి లక్షల రూపాయల్లో వసూలు చేసి సంతబొమ్మాళి మండలం నరసాపురం గ్రామానికి చెందిన ఎం. భాస్కర రెడ్డి మోసం చేశారంటూ పలువురు కోటబొమ్మాళి పోలీస్ స్టేషన్ ను మంగళవారం ఆశ్రయించారు. ఇటలీలో ఉద్యోగాలు ఇప్పిస్తామని ఆయన నమ్మ బలికితే లక్షల రూపాయల్లో ఆయనకు ముట్ట జెప్పామని, నెలలు గడుస్తున్న ఉద్యోగం లేదు సరే కదా తామిచ్చిన డబ్బులైని తిరిగి ఇవ్వలేదని వాపోయారు. కాళ్లు అరిగేలా ఆయన ఇంటిచుట్టూ తిరిగినా ఫలితం లేకపోయిందని ఆవేదన చెందారు. తమ డబ్బులు తమకు ఇప్పించాలని పోలీసులు వద్ద ఆందోళన వ్యక్తం చేశారు. 21 మంది నిరుద్యోగుల నుంచి రెండు లక్షలు చొప్పున, అలాగే మరో నలభై మంది నుంచి రూ: 40 వేల చొప్పున భాస్కర్ రెడ్డికి ముట్టజెప్పామని వారు తెలిపారు. తమకు న్యాయం చేయాలని పోలీసులను కోరారు. అయితే రాతపూర్వకంగా ఫిర్యాదు అందకపోవడంతో పోలీసులు కేసు నమోదు చేయలేదని తెలిపారు.



## అంగన్వాడీ టీచర్లకు వారం రోజుల పాటు శిక్షణ కార్యక్రమం

### ఐసిడిఎస్ పిఓ విజయలక్ష్మి

**బొబ్బిలి, ఫిబ్రవరి 17: మేజర్ న్యూస్:**
బొబ్బిలి మండలంలో గల 208 మంది అంగన్వాడీ టీచర్స్ కి వారం రోజులు శిక్షణా తరగతులు (జ్ఞాన జ్యోతి) నిర్వహించడం జరుగుతుందని ఐసిడిఎస్ పిఓ విజయలక్ష్మి తెలిపారు.ఈ మేరకు ఆమె మాట్లాడుతూ గొల్లపల్లి గవర్నమెంట్ గర్ల్స్ హైస్కూల్లో జరుగుతున్న ఈ కార్యక్రమానికి ఎంఈఓ 1 సిహెచ్ లక్ష్మణరావు, పొట్టి శ్రీరాములు హైస్కూల్ లో జరుగుతున్న కార్యక్రమమునకు ఎంఇఓ 2 బి వాసు గారు సీడీపీఓ జె విజయలక్ష్మి పర్యవేక్షణ అధికారులుగా వ్యవహరిస్తున్నారు. ఈ కోర్స్ కి శిక్షణ ఇస్తున్న రిసోర్స్ పర్సన్స్ గా చిట్టిబాబు మాస్టార్, ఐసిడిఎస్ సూపర్వైజర్లు బిఆర్ పి లు సి హెచ్ అరుణకుమారి, బి. నిర్మల ప్రభావతి, రాజు, శుభలక్ష్మి వ్యవహరిస్తున్నారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు రూరల్, అర్బన్ వాళ్ళు పాల్గొంటున్నారు.



## కాంపౌండ్ వాల్స్ నిర్మాణం పనులు
# త్వరితగతిన పూర్తి చేయాలి

**ఎంపీడీవో జి పైడితల్లి,ఉపాధి ఏపీవో గౌరీనాథ్ లు వెల్లడి**
**పలు గ్రామాల్లో కాంపౌండ్ వాల్స్ నిర్మాణం పనులు**
**నిర్దేశించిన సమయంలోగా కాంపౌండ్ వాల్స్ పూర్తి చేయాలి :ఎంపీడీవో పైడితల్లి వెల్లడి**



**గరుగుబిల్లి, ఫిబ్రవరి 18, మేజర్ న్యూస్:**
మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధుల తో మండల పరిధిలోని ఆయా గ్రామాల్లో నిర్మాణం చేపడుతున్న కాంపౌండ్ వాల్స్ పనులను నిర్దేశిం చిన సమయంలోగా పూర్తి చేయాల్సి ఉందని మండల పరిషత్ అభివృద్ధి అధికారిని జి పైడితల్లి వెల్లడించారు. మండల పరిధిలోని తులసిరామి నాయుడువలస, గరుగుబిల్లి గ్రామాల్లో నిర్మాణం చేపడుతున్న కాంపౌండ్ వాల్స్ పనులను మండల ఉపాధి హామీ పథకం ఏపీఓ మండల గౌరీనాథ్ తో కలిసి మంగళవారం పరిశీలించారు. ఈసందర్భంగా ఎంపీడీవో పైడితల్లి మాట్లాడుతూ ఉన్నతాధికారులు నిర్దేశించిన సమయంలోగా కాంపౌండ్ వాల్స్ నిర్మాణం పనులు పూర్తి చేయాల్సి ఉందని సూచించారు. నాగూరు గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆరు లక్షల 60 వేల రూపాయలుతో కాంపౌండ్ వాల్ నిర్మాణం చేపట్టడం జరుగుతుంద న్నారు. అదేవిధంగా రావివలస జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో 30 లక్షల రూపాయలు ,బురదవెంకటా పురం గ్రామంలోని అంగన్వాడి కేంద్రంకు తొమ్మిది లక్షల 30 వేల రూపాయలు ,చిలకాము పంచా యతీ పరిధిలోని కారివలస మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలకు 10 లక్షల 50 వేలు, దత్తివలస గ్రామంలోని పాఠశాలకు ఆరు లక్షల అరవై వేల రూపాయలు, మండల కేంద్రం లోని బీసీ బాలురు వసతి గృహము చుట్టూ ఆరు లక్షల ముప్పై వేల రూపాయలుతో కాంపౌండ్ వాల్స్ నిర్మాణం చేపట్టడం జరుగు తుందన్నారు. పెదగుడబ గ్రామం లోని పాఠశాలకు 11 లక్షల 40 వేల రూపాయలు, ఇదే గ్రామంలోని అంగన్వాడీ కేంద్రంకు ఎనిమిది లక్షల 70 వేల రూపాయలు, రావివలస గ్రామంలోని పాఠశాలకు 24 లక్షల రూపాయలు, ఇదే గ్రామంలోని మండల పరిషత్ ప్రాథ మికోన్నత పాఠశాలకు 12 లక్షల రూపాయలు తో కాంపౌండ్ వాల్ నిర్మాణం చేపట్టనున్నామని ఎంపీడీవో పైడితల్లి వెల్లడించారు. కాంపౌండ్ వాల్స్ నిర్మాణం పనులను ఈనెల 26వ తేదీలోగా పూర్తి చేయాల్సి ఉందని పేర్కొన్నారు. ఈపరిశీల నలో మండల ఉపాధి హామీ పథకం ఏపీఓ మండల గౌరీనాథ్ పాల్గొన్నా రు.

## విజయ గౌరీ అభ్యర్థిత్వాన్ని బలపరచండి




**నరసన్నపేట ఫిబ్రవరి 18 మేజర్ న్యూస్ :**
పిడిఎఫ్ ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న విజయగౌరి అభ్యర్థిత్వాన్ని బలపరిచి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేస్తూ పోలాకి మండలం కోడూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రచారం నిర్వహించిన ఎమ్మెల్సీ అభ్యర్థి విజయగౌరి. ఉపాధ్యాయ వర్గాల సమస్యల పరిష్కారంలో తన గొంతు వినిపించేందుకు మద్దతు ఇవ్వాలని ఈ సందర్భంగా విజయ గౌరి అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శులు ఎస్ ఎస్ నాయుడు,కిషోర్ కుమార్, శ్రీకాకుళం జిల్లా ప్రధాన కార్యదర్శి బి శ్రీరామమూర్తి,తిరుపతి జిల్లా గౌరవాధ్యక్షులుదండు రామచంద్రయ్య జిల్లా సహాధ్యక్షులు కె దాలయ్య, సినీయర్ నాయకులు పి . ధర్మ రావు, టెక్కలి జీఎస్ టి . వైకుంఠ రావు,సంతబొమ్మాలి జి ఎస్, డి. గణపతి రావు, సిపిఎస్ కన్వీనర్ బాడాన రాజు, స్థానిక నాయకులు పోలాకి మండల అధ్యక్షులు ఎస్. రాజేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి పి .ఉమా భాస్కర్, సహాధ్యక్షులు ఎం.సునీల్ గౌతమ్, కోశాధికారి ఎం . శ్యామల రావు పాల్గొన్నారు.

## ద్విచక్ర వాహనదారులకు
# హెల్మెట్ తప్పనిసరి
**డి.ఎస్పీ శ్రీనువాసరావు**






**నక్కపల్లి: ఫిబ్రవరి 18 మేజర్ న్యూస్ :**
ద్విచక్ర వాహనాలు నడిపేవారు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని మంగళవారం నక్కపల్లి లో భారీ ర్యాలీ నిర్వహించారు. ద్విచక్ర వాహనం నడిపేటప్పుడు వాహన చోదకులు ప్రతీ ఒక్కరు హెల్మెట్ ధరించాలని హెల్మెట్ వినియోగం పైన అవగాహన కలిపిస్తూ పట్టణం లో ర్యాలీ నిర్వహించారు ఈ ర్యాలీ కార్యక్రమాన్ని డీఎస్పీ శ్రీనివాసరావు జెండా ఊపి ప్రారంభించారు, అనంతరం నక్కపల్లి నుండి అడ్డురోడ్డు, వెదుళ్ల పాలెం జంక్షన్ వరకు హెల్మెట్ ధరించి ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా డి.ఎస్పీ మాట్లాడుతూ ప్రాణం కన్న ఏది విలువ అయింది లేదని వాహనాలు నడిపే వారు తగు జాగ్రత్తలు తీసుకోని డ్రైవింగ్ లో నిబంధనలు పాటించాలని జాతీయ రహదారి పై వాహనాలు సంఖ్య రోజు రోజుకి పెరుగుపోతుంది అని ముఖ్యంగా యువత స్పీడ్ కంట్రోల్ లేకపోతే ప్రాణాలు మీదకు తెచ్చుకోవడం మంచిది కాదన్నారు. మిమ్మల్ని కన్న తల్లిదండ్రులు కు మీరే రక్షణగా నిలవాలి అని తలకు హెల్మెట్ ధరించి వాహనాలు నడపాలని మీరు బాధ్యతగా అందరికి తెలియజేయాలనీ కోరారు. ,సిఐ,కుమార స్వామి, నక్కపల్లి ఎస్.ఐ సన్నిబాబు , యస్.రాయవరం ఎస్.ఐ విభీషణరావు, మండల కూటమి నాయకులు, టీడీపి మండల పార్టీ అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేశ్, జిల్లా టీడీపీ పార్టీ ఉపాధ్యక్షులు కురందాసు నూకరాజు, జనసేన మండల అధ్యక్షులు వెలగా సుధాకర్, టీడీపి బీసీ నాయకులు దార్ల కృష్ణ,పాము గణేష్,పలువురు నాయకులు, యువకులు ఈ ర్యాలీ కార్యక్రమం లో పాల్గొన్నారు.

## అక్రమంగా గ్రావెల్ తరలిస్తున్న లారీ పట్టివేత



**అనకాపల్లి, ఫిబ్రవరి 18, మేజర్ న్యూస్:**
అక్రమంగా గ్రావెల్ తరలిస్తున్న లారీను అదుపులోకి తీసుకున్నామని రూరల్ ఎస్ఐ రవి కుమార్ తెలిపారు. మండలంలోని వేట జంగాలపాలెం గ్రామంలో మంగళవారం ఉదయం అనుమతులు లేకుండా గ్రావెల్ తరలిస్తున్న లారీను పట్టుకుని కేసు నమోదు చేసి అనకాపల్లి మైన్స్ అధికారులకు ఎండార్స్ చేశామన్నారు. సరియైన అనుమతులు లేకుండా అక్రమంగా గ్రావెల్, మెటల్ తరలిస్తే ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని ఈ సందర్భంగా హెచ్చరించారు.

## బల్క్ ఇండస్ట్రీ వినియోగదారులకు
# నేడు తాగునీటికీ అంతరాయం

**విశాఖపట్నం, ఫిబ్రవరి 18, మేజర్‌న్యూస్**
కృష్ణాపురం హెడ్ వాటర్ పంపు హౌస్ నుండి వచ్చు ప్రధాన తాటిపూడి పైపులైను గోపాలపట్నం వద్ద మరమ్మత్తులు చేపడుతున్న కారణంగా మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ పరిధిలోని గోపాలపట్నం నుండి కంచరపాలెం మధ్య ఉన్న బల్క్ ఇండస్ట్రీ వినియోగదారులకు గురువారం తాగునీటికి అంతరాయం ఏర్పడుతుందని జివిఎంసి మంచినీటి సరఫరా విభాగం కార్యనిర్వాహక ఇంజనీరు బి.మురళీకృష్ణ పత్రికా ప్రకటన ద్వారా మంగళవారం తెలియజేశారు. కృష్ణాపురం హెడ్ వాటర్ పంప్ హౌస్ నుండి వచ్చు తాటిపూడి ప్రధాన పైపులైను గోపాలపట్నం బిఎస్ఎన్ఎల్ కార్యాలయం వద్ద మరమ్మతులకు గురైనందున ఫిబ్రవరి 19 బుధవారం ఉదయం 10 గంటల నుండి ఫిబ్రవరి 20 గురువారం ఉదయం 10 గంటల వరకు మంచినీటి సరఫరా గోపాలపట్నం నుండి కంచరపాలెం వరకు మధ్య ఉన్న బల్క్ ఇండస్ట్రీ వినియోగదారులకు మంచినీటి సరఫరా పూర్తిగా నిలిపివేయడం జరుగుతుందని కార్యనిర్వాహక ఇంజనీరు తెలియజేశారు. కావున తాగునీటి సరఫరాకు కలుగు అంతరాయానికి చింతిస్తూ జివిఎంసి మంచినీటి సరఫరా విభాగం వారికి సహకరించవలసినదిగా జీవీఎంసీ కమిషనర్ తరపున కోరడమైనదని జీవీఎంసీ మంచినీటి సరఫరా విభాగం కార్యనిర్వాహక ఇంజనీరు తెలియజేశారు.

## పశువుల సంరక్షణ శిబిరాలకు
# గిన్నిస్ వరల్డ్ రికార్డ్



**విజయనగరం, ఫిబ్రవరి 18, మేజర్‌న్యూస్**
అతిపెద్ద పశువుల సంక్షేమ పాఠం (బహుళ వేదికలు)" కోసం భారతదేశంలోని 6 వేదికలలో 517 మంది అభ్యర్థులు పాల్గొనగా ఎస్ ఎం ఎఫ్ జి ఇండియా క్రెడిట్ గిన్నిస్ వరల్డ్ రికార్డ్‌ను సాధించడం ద్వారా చరిత్ర సృష్టించిందని మీడియా ప్రతినిధి తెలిపారు . కంపెనీ 7వ ఎడిషన్ పశు వికాస్ డే (పీవీడీ )లో భాగంగా దేశవ్యాప్తంగా నిర్వహించిన అతిపెద్ద ఒకరోజు పశువుల సంరక్షణ శిబిరాలు ద్వారా ఈ మైలురాయిని సాధించారని ఈ శిబిరాలు 16 రాష్ట్రాలలోని 500 ప్రదేశాలలో ఏకకాలంలో నిర్వహించబడ్డాయని దీనిద్వారా దాదాపు 1,90,000 మంది లబ్ధిదారులు (1,50,000 పశువులు మరియు 40,000 పశువుల యజమానులు) ప్రయోజనం పొందారన్నారు. భారతదేశంలో, గ్రామీణ ప్రాంత జనాభాలో దాదాపు 65-70శాతం మంది తమ జీవనోపాధి కోసం వ్యవసాయం లేదా వ్యవసాయ సంబంధిత కార్యకలాపాలపై ఆధారపడు తున్నారని అందువల్ల, వారి జీవనోపాధి ఉత్పత్తి కార్యకలాపాలు ఆర్థిక శ్రేయస్సులో పశువులు కీలక పాత్ర పోషిస్తాయని . ఈ విడదీయరాని బంధాన్ని గుర్తించి, ఎస్ ఎం ఎఫ్ జి ఇండియా క్రెడిట్ 7వ ఎడిషన్ పశు వికాస్ దినోత్సవాన్ని "మేరా పశు మేరా పరివార్" అనే నేపథ్యంతో జరుపుకుందని , ఇది ఈ గ్రామీణ కుటుంబాల జీవితాల్లో పశువుల ప్రాముఖ్యతను పునరుద్ఘాటించిందన్నారు. ఎస్ ఎం ఎఫ్ జి ఇండియా క్రెడిట్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ మరియు మేనేజింగ్ డైరెక్టర్ శంతను మిత్రా మాట్లాడుతూ, ఎస్ ఎం ఎఫ్ జి ఇండియా క్రెడిట్ వద్ద, అర్థవంతమైన ప్రభావాన్ని సృష్టించే సామాజిక కార్యక్రమాలను ప్రోత్సహించడం పట్ల మేము స్థిరంగా మా నిబద్ధత వెల్లడిస్తున్నామని అంకితభావంతో బహుళ వేదికలలో అతిపెద్ద పశువుల సంక్షేమ పాఠం కోసం గిన్నిస్ ప్రపంచ రికార్డును సాధించడంలో తమ అత్యుత్తమ నిబద్ధత, కృషిని ప్రదర్శించిన మా ప్రతి ఉద్యోగికి నా హృదయ పూర్వక అభినందనలు తెలియజేస్తున్నన్నారు.

## ఆర్కే బీచ్ పార్క్ గోడను ఢీ కొట్టిన ఇసుక లారీ
### పాదచారులకు స్వల్ప గాయాలు

**విశాఖపట్నం, ఫిబ్రవరి 18, మేజర్‌న్యూస్**
నగరంలోని మంగళవారం తెల్లవారుజామున 6:45 నోవోటేల్ ఆర్కే బీచ్ ఏటవాలుగా రోడ్డు 25 టన్నుల ఇసుకతో కూడుకున్న లారీ అతివేగంగా వచ్చి పిల్లలు ఆడుకునే పార్క్ గోడను ఢీ కొట్టి లారీ ఇసుకలో కూరుకుపోయింది. లారీ డ్రైవర్, క్లీనర్కు, పాదాచారుకు స్వల్ప గాయాలయ్యాయి. గతంలో ఇది నాలుగో ఆక్సిడెంట్ గా స్థానికులు చెప్పుకొని వచ్చారు. ఎన్నిసార్లు ఎన్ని ఫిర్యాదులు వచ్చినా ప్రభుత్వము నిమ్మకు నీరెత్తినట్టు ఉంది. ముఖ్యంగా తెల్లవారుజామున వాకర్స్ భయాందోళన గురి అయ్యారు. తక్షణమే ప్రభుత్వము నోవాటెల్ డౌన్ బీచ్‌కి వెళ్లే రోడ్డు తగినంత స్పీడ్ బ్రేకర్లు వేసి, పటిష్టమైన ఇనుప కూడలి నిర్మించాల్సిందిగా స్థానికులు విన్నవించుకుంటున్నారు. ఈ విషయంలో ప్రజల భద్రత పట్ల గవర్నమెంట్ ఏ విధంగా స్పందిస్తుందో వేచి చూడాల్సిందే.



# ద్రవ జీవ అమృతంతో అధిక పంట దిగుబడి



**బాడంగి, ఫిబ్రవరి 18, మేజర్ న్యూస్:**
రైతులంతా ప్రకృతి వ్యవసాయంలో భాగంగా ద్రవ జీవమృతం ను పంట పొలంలో వినియోగించడం ద్వారా తక్కువ పెట్టుబడితో ఆరోగ్య కరమైన అధిక పంట దిగుబడిని సాధించవచ్చునని ఎంఏఓకే శిరీష అన్నారు మంగళ వారం ఆమె ఆధ్వర్యంలో మండలం లోని గొల్లా ది గ్రామంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహిం చారు ఈ సందర్భంగా ఆమె రైతులతో మాట్లాడుతూ ద్రవ జీవామృతం వల్ల భూమిలో ఉండే సూక్ష్మ జీవులు వృద్ధి చెందుతాయి అని ఆమె క్వాలిటీ ద్రవ జీవామృతం తయారీ చేయు విధానం ను ప్రకృతి వ్యవసాయ సిబ్బంది ఎల్ వన్ వై ఈశ్వరరావు ఎల్ వన్ రమణ తదితరుల ద్వారా తయారు చేయించి రైతులకు అవగాహన కల్పించారు 5 కేజీల ఆవు పేడ, దేశీయ ఐదు లీటర్ల ఆవు మూత్రం, రెండు కేజీలు శనగపిండి, గుప్పుడు పుట్ట మట్టి అన్ని వేసి క్వాలిటీ ద్రవ జీవామృతమును తయారు చేసారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు వ్యవసాయ సహాయకులు సతీష్ మెంటర్ ఇంటెన్స్ చైతన్య రైతులు తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీలకు జ్ఞాన జ్యోతి శిక్షణ కార్యక్రమం



**మక్కువ, ఫిబ్రవరి 18, మేజర్ న్యూస్ :-**
రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు మొదట విడతగా జ్ఞాన జ్యోతి కార్యక్రమం పై మంగళవారం నాడు శిక్షణ నిర్వహించారు. మండల కేంద్రంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నేటి నుండి మూడు రోజులపాటు నిర్వహించనున్న ఈ శిక్షణ కార్యక్రమం విద్యాశాఖ మరియు స్త్రీ శిశు అభివృద్ధి సంస్థ సంయుక్తంగా నిర్వహించనున్నారు . పిల్లల మానసిక, శారీరిక అభివృద్ధి మెరుగుపరుచుటమే గాక , అంగన్వాడీ లను మరింత బలోపేతం చేసే ఉద్దేశం తో రథమ్ సంస్థ సహకారంతో రాష్ట్ర ప్రభుత్వం జ్ఞాన జ్యోతి శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తుందని కార్యక్రమానికి హాజరైన జిల్లా విద్యాశాఖ అధికారి ఎన్ తిరుపతిరావు తెలిపారు. ఈ కార్యక్రమానికి మండల విద్యాశాఖ అధికారి పెంట సత్యనారాయణ, శ్యాంసుందర్ , సీడీపీఓ అనంతలక్ష్మి , రీసోర్స్ పర్సన్స్ సూపర్ వైజర్స్ పి రాజశ్రీ, , ఎన్ లీలావతి తో పాటు, పాఠశాల ఉపాధ్యాయులు బి వెంకటరమణ , బి ఉమామహేశ్వరరావు, జగన్మోహనరావులు హాజరయ్యారు. అలాగే మరియు మండలంలో గల అంగన్వాడీ కార్యకర్తలు కూడా హాజరయ్యారు.

## రాజయ్య పేటలో ఆధార్ క్యాంప్ పరిశీలన
**ఎండివో సీతారామరాజు**



**నక్కపల్లి: ఫిబ్రవరి 18 మేజర్ న్యూస్ :**
నక్కపల్లి: మండలం లో రాజయ్యపేట గ్రామం లో మంగళవారం సచివాలయం నందు ఏర్పాటు చేసిన ఆధార్ క్యాంపు నిర్వహణ ఎం డివో దెందుకూరు సీతారామరాజు పరిశీలన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 0-6 సంవత్సరాల పిల్లలు కు ఈ సచివాలయం లో ఆధార్ సేవలు పొందవచ్చు అని అలాగే పాఠశాలలో చదువుతున్న పిల్లలు కు ఆధార్ లేనివారిని గుర్తించి రెండు రోజులు పాటు కొనసాగే ఈ ఆధార్ కేంద్రం లో నమోదు చేసుకోవాలని దీనికి వారి తల్లిదండ్రులు కు అవగాహన కల్పించి ఈ ఆధార్ సెంటర్ కు హాజరు పరచవలసినదిగా కార్యదర్శి ని, సచివాలయం సిబ్బంది ని , అంగన్వాడీ టీచర్స్ ను, పాఠశాల ఉపాధ్యాయ సిబ్బంది బాధ్యత గా తీసుకోవాలి అని కోరారు.

## బహుళ పంటల విధానంపై
# రైతుల్లో చైతన్యం తీసుకురావాలి

**ఖరీఫ్ సీజన్ యాక్షన్ ప్లాన్‌పై అధికారులతో చర్చించిన కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్**
**ప్రకృతి సేద్యాన్ని అనుసరించే రైతులకు ప్రత్యేక గ్రూప్ ఏర్పాటు చేసి సహకారం అందించాలి**

**విశాఖపట్నం, ఫిబ్రవరి 18, మేజర్‌న్యూస్**
లాభదాయక సాగు విధానాలపై రైతులకు పూర్తి స్థాయిలో అవగాహన కల్పించాలని, తద్వారా ఆర్థిక ప్రయోజనాలు పొందేలా చర్యలు తీసుకోవాలని వ్యవసాయ అనుబంధ శాఖల అధికారులను జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ ఆదేశించారు. ఖరీఫ్ సీజన్ యాక్షన్ ప్లాన్ పై కలెక్టరేట్ మీటింగు హాలులో మంగళవారం జరిగిన సమావేశంలో ఆయన పలు అంశాలపై వ్యవసాయ, ఉద్యాన, ప్రకృతి వ్యవసాయం, డీఆర్డీఏ, సాగునీటి పారుదల శాఖల అధికారులకు దిశానిర్దేశం చేశారు. రానున్న ఖరీఫ్ సీజన్ ను దృష్టిలో పెట్టుకొని రైతు వారీగా యాక్షన్ ప్లాన్ తయారు చేయాలని, స్థానిక అవకాశాలను, పరిస్థితులను పరిగణనలోకి తీసుకోవాలని కలెక్టర్ పేర్కొన్నారు. ప్రకృతి సేద్యానికి, మిల్లెట్లు, బహుళ పంటల సాగుకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని, ఆ దిశగా రైతుల్లో చైతన్యం తీసుకురావాలని సూచించారు. గ్రామాల్లో ప్రతి ఇంటి వద్దా కంపోస్ట్ పిట్ ఏర్పాటు, కిచెన్ గార్డెన్ల పెంపకం చేసేలా ప్రజల్లో అవగాహన కల్పించాలన్నారు. ఖరీఫ్ సీజన్ లో ప్రకృతి సేద్యం ద్వారా సాగు విస్తీర్ణం పెరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రకృతి వ్యవసాయం చేస్తున్న రైతులకు ప్రత్యేక గ్రూప్ లను ఏర్పాటు చేయాలని, వారికి అన్ని విధాలుగా సహకారం అందించాలని సూచించారు. రైతు ఉత్పత్తిదారుల సంస్థలు, సమూహాల ఏర్పాటు వల్ల కలిగే ప్రయోజనాలను రైతులకు తెలియజేయాలన్నారు. రైతు సేవా కేంద్రాలు, ఇతర మార్గాల ద్వారా రైతులకు అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందించాలని, అండగా నిలవాలని అధికారులను ఆదేశించారు. జిల్లా వ్యవసాయ అధికారి అప్పలస్వామి, ప్రకృతి వ్యవసాయ ప్రాజెక్టు అధికారి మోహన్ రావు, డీఆర్డీఏ పీడీ లక్ష్మీపతి, సాగునీటి పారుదల శాఖ అధికారులు, ఇతర అధికారులు, రైతు ఉత్పత్తిదారుల సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

